ప్రపంచంలో కుల, మత, లింగ, ప్రాంత భేదం లేకుండా అందరికీ సామాన్యమైనది ఆకలి. మూడక్షరాల పదమే కాదు. మూడు పూటలా ప్రతి ఒక్కరూ పొందే అనుభూతి. ఆకలితీరడానికి తీరకపోవడానికి కారణాలు ఏమైనాకావచ్చు. వాటికి ఆకలి, ఆహార అభద్రత, ఆహారసంక్షోభం లాంటి రకాలైన సాంకేతిక పేర్లు కలిగి ఉండొచ్చు. ఆకలితో ఉన్నవారికి ఇవేవీ అవసరం లేదు. ఆకలితో ఆహారాన్ని పొందలేకపోవడం ఆహార హక్కును తీవ్రంగా ఉల్లంగించడమే. ఏప్రిల్ చివరి వారంలో గ్లోబల్ రిపోర్ట్ ఆన్‌ఫుడ్ క్రైసిస్ 2024 నివేదిక 2023లో 59 దేశాలలో 1.3 బిలియన్ల జనాభాను విశ్లేషించింది.దీని తయారీలో యునైటెడ్ నేషన్స్ ఏజెన్సీలు, యూరోపియన్ యూనియన్, యునైడెడ్ సేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్ మొదలైన 16ఏజెన్సీలు పాల్గొంటాయి. ప్రపంచ వ్యాప్తంగా 2023లో యుద్ధం,వాతావరణ గందరగోళం, జీవన వ్యయం,సంక్షోభం వంటి వాటివలన దాదాపు 300మిలియన్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. కారణంగా ప్రపంచంలో చాలా మంది పిల్లలు ఆకలితో చనిపోయే స్థితి వచ్చింది. కరవు అంచున ఉన్న ప్రజల సంఖ్య 7,00,000కి పెరిగింది. ఇది 2022 సంఖ్య కంటే దాదాపు రెట్టింపు. అధికస్థాయి ఆహార అభద్రతను ఎదుర్కొంటున్న జనాభా వాటా2022కంటే స్వల్పంగా తక్కువ ఉంది. అయితే కోవిడ్ -19కి ముందు కంటే ఇంకా ఎక్కువే. 2022 కంటే ప్రభావితమైన వారిసంఖ్య 24 మిలియన్లకు పెరిగింది. ఇది వరుసగా ఐదవ సంవత్సరం పెరుగుదలను సూచించింది.2023లో 281.6 మిలియన్ల ప్రజలు లేదా విశ్లేషించబడిన 59ఆహార సంక్షోభ దేశాల జనాభాలో 21.5 శాతం మంది అధికస్థాయిలో తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొన్నారు. మొత్తం 59దేశాలలో 18 దేశాలలో ఉన్న 71.9 మిలియన్ ప్రజలు వాతావరణ తీవ్రతల వలన 21 దేశాలలో ఉన్న 75.2 మిలియన్ ప్రజలు ఆర్థిక షాకుల వలన 20 దేశాలలో ఉన్న 134.5 మిలియన్ ప్రజలు సంక్షోభం లేదా అభద్రత వలన అధిక తీవ్ర ఆహార భద్రతను ఎదుర్కొంటున్నారు. డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, నైజీరియా, సూడాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియా, యెమెన్, సిరియన్ అరబ్ రిపబ్లిక్, బంగ్లాదేశ్ పాకిస్తాన్, మయ్మార్లు 2023లో ప్రపంచలోనే అతి పెద్ద ఆహార సంక్షోభం ఉన్న దేశాలుగా నిలిచాయి. సూడాన్ ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొం



టోంది. దాదాపు మూడో వంతు జనాభాకు అత్యవసర ఆహారం సహాయం అవసరం.2023 చివరి నాటికి గాజా స్ట్రిప్ జనాభాలో దాదాపు 80శాతం మంది అంతర్గతంగా స్థాన భ్రంశం చెందారు. సుడాన్, గాజా రెండింటిలో సంఘర్షణ పరిస్థితుల కారణంగా 59 దేశాలలో బలవంతంగా స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య 90మిలియన్లకు చేరుకుంది. ఇది నేరుగా 135 మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసింది. 2023లో గాజా స్ట్రిప్ అత్యంత తీవ్రమైన ఆహార సంక్షోభం ఉన్న ప్రాంతంగా మారింది. ఇజ్రాయెల్ బాంబు దాడులవలన ప్రజలు కడుపు నింపుకోవడానికి అవసరమైన ఆహారాన్ని కొనుగోలు చేయడానికి వారి ప్రాథమిక ఆస్తులను అమ్ముకుంటున్నారు. కొందరు ఆకలితో చనిపోయారు. సూడాన్ ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్గత స్థానభ్రంశం సంక్షోభంగా మారింది. సూడాన్‌లో ఏడాది పొడవునా అంతర్యుద్ధం భారీ అంతర్గత స్థానభ్రంశం ఆహార అభద్రతకు దారి తీసింది. జులై 2024 నాటికి గాజాలో 1.1 మిలియన్ల మంది దక్షిణ సూడాన్‌లో 79,000 మంది కరవు ఎదుర్కొంటున్నారని అంచనా వేయబడింది.32 దేశాలలో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 36 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 2023లో ముఖ్యంగా స్థానభ్రంశం చెందిన జనాభాలో తీవ్ర పోషకాహార లోపం మరింత తీవ్రమైంది. తీవ్రమైన ఆహార అభద్రతకు సంఘర్షణ, అభద్రత, ఆర్థిక షాక్ అనే మూడు ప్రాథమిక కారణాలను నివేదిక గుర్తించింది. సంఘర్షణ, అభ్రద్రత 20ల దేశాలోల,135 మిలియన్ల ప్రజలను, ఆర్థిక షాక్‌లు 21దేశాలలో 75 మిలియన్ల ప్రజలను ప్రభావితం చేశాయి. ఈ కారకాలు ఒకదానికొకటి సంబంధం ఉంటాయి. సుదీర్ఘమైన ఆహారభ్రద్రత, పోషకాహారలోపాన్ని భరించే జనాభా ఆహార సంక్షోభానికి గురవుతుంది. ఆహార వ్యవస్థ దుర్బలత్వం,గ్రామీణ అట్టడుగు పేలవమైన పాలన, అసమానతలను తీవ్రతరం చేస్తాయి. ఇది భారీ జనాభా స్థానభ్రంశంకు దారి తీస్తుంది. దీనికి పరిష్కారంగా సంక్షోభ సంసిద్ధత, క్లిష్టమైన ప్రాణాలను రక్షించే సహాయం, ఆహార సంక్షోభాలకు వ్యతిరేకంగా గ్లోబల్ నెట్‌వర్క్,శాంతి,నివారణ అభివృద్ధి చర్యలను ఏకీకృతం చేసే విధానాలు అవసరం.ఆహారవ్యవస్థలను మార్చడానికి గ్రామీణాభివృద్ధిని పెంచడానికి దీర్ఘకాలిక జాతీయ అంతర్జా తీయ పెట్టుబడులు ఆవశ్యకం.కరవు నివారణకు ఏకైకమార్గం అతి తక్కువ సమయంలో సరిపడా ఆహారపదార్థా లను సత్వరం సరఫరాచేయాలి.మానవత్వం మెరుగ్గాచేయలగలదు. చేయాలి కూడా.నిబద్ధతతో సమిష్టి చర్యతో కలిసి చేయగలం. ఆకలితో ఒక్కఇల్లు కూడా లేనిప్రపంచాన్ని సృష్టించాలి. ●

# ప్రశ్నార్థకమవుతున్న నోటా బటన్

మేకల రవికుమార్

ప్రజాస్వామ్యంలో ఎన్నుకున్న ప్రభుత్వం సక్రమంగా పనిచేయనప్పుడు రీకాల్‌కు అవకాశం లేదు. ప్రభుత్వంపై అసంతృప్తి తెలుపుదాం అనుకునే ఓటర్‌కు దొరికేఏకైక అవకాశం తదుపరి ఎన్నికలే. అయితే ఆ ఎన్నికల్లో దొరికే ప్రత్యామ్నాయ పార్టీలు/ అభ్యర్థులు ఆశాజనకంగా లేనప్పుడు ఓట్ వేయకుండా ఉండటం మినహా ఓటర్‌కు తన అసంతృప్తిని తెలిపే అవకాశం ఉండేది కాదు. ఈ లోటును భర్తీ చేయడానికి అభ్యర్థులపై అసంతృప్తిని తెలిపే నోటా పై వారెవరు కాదు అనే ప్రత్యామ్నాయం తీసుకువచ్చారు. నిజానికి అభ్యర్థులను నిరాకరించే హక్కు. నోటాను ప్రవేశపెట్టిన 14వ దేశం భారతదేశం. భారతదేశంలో నోటాను ప్రవేశపెట్టడానికి ముందే కండక్ట్ ఆఫ్ ఎలెక్షన్ రూల్స్ సెక్షన్ 49(ఓ) ప్రకారం ఇచ్చారు. అయితే పోలింగ్ అధికారిని సంప్రదించి ఈ హక్కును వినియోగించుకోవాల్సి ఉండేది. ఈ క్రమంలో ఓటింగ్‌లో గోప్యత హక్కును కోల్పోయే వారు. ఒక తతంగంతో కూడిన వారు కావడం వల్ల ఈ విధానం పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదు. (ఈ విధానంలో ఓట్ వేయదల్చుకునే విషయాన్ని పోలింగ్ అధికారి వద్ద రికార్డ్ చేయిస్తారు) 2013లో ఈ విధానం రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీం కోర్టు ప్రకటించడంతో ఎలక్షన్ కమిషన్ దీనిని తొలగించింది. 2013లో (పియుసిఎల్)పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టిస్)వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేసులో (పియుసిఎల్) దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పునిస్తూ (ఇఎల్‌ఎమ్) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లో నోటా బటన్‌ను అదనంగా ఏర్పాటు చేయవలసిందిగా ఎలెక్షన్ కమిషన్‌ను ఆదేశించింది. ఈ నోటా అవకాశం కల్పించడం వలన అభ్యర్థులలో ఎవరూ ఓటర్‌కు నచ్చని పక్షంలో వారిని తిరస్కరించే హక్కు వారికి కల్పించినట్లు ఎన్నికలలో తొలిసారి ఈ ఏవిఎంలలో నోటా బటన్‌ను ఏర్పాటు ఏసి నోటాకు అవకాశం ఇచ్చారు. అనంతరం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దేశవ్యాప్తంగా ఈ అవకాశాన్ని కల్పించారు. క్రమంగా ఓటర్లలో ఆసక్తి పెరగడంతో 2017లో గుజరాత్, 2018లో కర్ణాటక రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో జరిగిన ఎన్నికలలో మెజారిటీ మార్జిన్(మొదటి రెండు) స్థానాలలో నిలిచిన అభ్యర్థుల మధ్య గల ఓట్ల తేడా కంటే అధికంగా నోటాకు ఓట్లు పోలయ్యాయి. 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నోటాకు 1.1%ఓట్లు నమోదు అయ్యాయి. దాదాపు అరవైలక్షల మంది నోటాను వినియోగించుకున్నారు. ఇది దాదాపు 21 పార్టీల పొలైన ఓట్ల కంటే ఎక్కువ.2019లోజరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 1.04% నోటా ఓట్లు దాదాపు అరవైఐదు లక్షల ఓట్లు నోటాకు పోల్ అయ్యాయి. బీహార్, అస్సాం వంటి రాష్ట్రాలలో అత్యధికంగా 2.08% నోటా ఓట్లువేశారు. అయితే ఈనోటా ఓట్లు భారతదేశంలో కేవలం పోటీచేస్తున్న అభ్యర్థిపై ఓటర్‌కు గల అసంతృప్తిని తెలియజేసే మార్గంగా మాత్రమే ఉపయోగపడుతున్నాయి. అవి పోటీ చేస్తున్న రాజకీయా పార్టీలకు/ నాయకులకు హెచ్చరిక సంకేతాలును మాత్రమే పంపగలుగుతున్నాయి. కానీ వారిని ఎన్నిక కాకుండా నివారించలేకపోతున్నాయి. ఎలక్షన్ నియమావళి ప్రకారం అందరు అభ్యర్థుల కన్నా నోటాకు లభించిన ఓట్లు ఎక్కువ ఉన్నప్పటికీ ఆ ఎన్నికలను రద్దు చేయరు. ఆ తరువాతి స్థానంలో అత్యధిక ఓట్లు సాధించిన వ్యక్తి గెలిచినట్టు ప్రకటిస్తారు అని పేర్కొంది. ఈ నిబంధన వలన నోటా ప్రశ్నార్థమైంది. ప్రత్యేక ప్రయోజనం లేనందున నేతలు ఎన్నికల్లో విజయం సాధించడం మరింత సులువు అవుతుందనే వాదన ఉంది. అందువలన కొన్ని చట్టపర మార్పుల ద్వారా నోటాను మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దడానికి నిపుణులు కొన్ని సూచనలు ఇస్తున్నారు.1.అభ్యర్థులందరి కన్నా అధికంగా నోటాకి ఓట్లు పోలైనప్పుడు (లేదా) మెజారిటీ మార్జిన్ కన్నా అత్యధిక స్థాయిలో నోటా ఓట్లు ఉన్నప్పుడు రీ ఎలక్షన్ నిర్వహించాలి. ఆ అభ్యర్థులను ప్రజలు తిరస్కరించారు. కావున రీఎలక్షన్‌తోపాటు వారు భవిష్యత్‌లో కొంత కాలం పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా బహిష్కరించాలి.దీనివలన రాజకీయ పార్టీలు నేరచరితులకు,అవినీతి పరులకు, అసమర్థులకు టిక్కెట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడుతాయి. నోటా పై ప్రజలలో అవగాహన మరింత పెంచాలి. తద్వారా వారు అందుబాటులో ఉన్న అభ్యర్థులలో ఎవరినో ఒకరిని ఎన్నుకోవాల్సిన నిర్బంధ పరిస్థితికి గురికాకుండా ఉంటారు. నోటా ఓట్లు మెజారిటీ మార్జిన్ కన్నా ఎక్కువ ఉన్నప్పుడు తదుపరి అభ్యర్థుల కోసం ప్రస్తుతం మనం అనుసరిస్తున్న ఫస్ట్ పాస్ట్‌దిపోస్ట్ సిస్టమ్‌కి బదులుగా నిష్పత్తిక ప్రాతినిధ్య ఓట్ ద్వారా ఓట్ల బదాలయింపు ఆధారంగా మెజారిటీ ఓట్లు సాధించిన అభ్యర్థిని ఎంపిక చేయడం మరింత సమంజసంగా ఉంటుంది. చాలా దేశాలలో నోటాశక్తివంతంగా ఉండగా భారత్‌లోమాత్రం కేవలం ప్రజా నిరసన వేడుకగానే ఉంది.అయితే 2018లో మహారాష్ట్ర ఎన్నికల కమిషన్‌నిర్వహించిన అధ్యయనంలో గడిచిన రెండేళ్లలో స్థానిక ఎన్నికల్లో చాలాస్థానాలలో గెలిచిన అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు పొలయ్యాయని తెలిసింది.పూణే జిల్లాలోని భోరి గ్రామపంచాయితీలో 85.57%ఓట్లు నోటాకి పోలయ్యాయి. ఈ సంఘటలన వల్ల మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటాకి సంబందించిన చట్టాన్ని పునః సమీక్షించాలని భావించింది. తదుపరి స్థానికఎన్నికల్లో అధికఓట్లు వస్తే రీ ఎలక్షన్‌లో కూడా నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే నోటా తర్వాతి స్థానంలో ఉన్న వ్యక్తిని గెలిచినట్టు ప్రకటిస్తారని పేర్కొంది. తిరస్కరణకు గురైన అభ్యర్థులు రీఎలెక్షన్‌లో పోటీ చేయరాదనే నిబంధన విధించలేదు. అదే విధంగా 2018హర్యానా ఎలక్షన్ కమిషన్ కూడా నోటాను ఒకవూహాత్మక అభ్యర్థిగా పరిగణిస్తూ నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చిన పక్షంలో రీ ఎలక్షన్ నిర్వహిస్తామని పేర్కొంది.అయితే ఈ మార్పును దేశవ్యాప్తంగా తీసుకురావడంతో పాటు స్థానిక ఎన్నికల్లోనే కాకుండా అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికలలో తీసుకురావల్సిన అవసరం ఉంది. అయితే ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ అధ్యయనం ప్రకారం 2013, 2016 మధ్యపోలైన ఓట్లలో అధికశాతం ట్రైబల్‌ప్రాంతాలలోపోలైనవే ఉన్నాయి.షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోసం రిజర్వ్ చేసిన స్థానాలలో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.దీనికి కారణం వేర్పాటువాద భావజాలం.నిమ్న కులాలకు అధికారం కల్పించేలా స్థానాలు రిజర్వ్ చేయడం జీర్ణించుకోలేని కొందరు ఇతరకులాల వారు నోటాను ఆశ్రయించడం జరిగింది. అంతే కాక ఎలక్షన్లు భారతదేశంలో అత్యంత ఖర్చుతో కూడుకున్న అంశమని నోటా కారణంగా రీ ఎలక్షన్ నిర్వహించడం దేశంపై ఆర్థికంగా చాలా భారం మోపుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ రెండు ఉదంతాలు నోటాకు మరో ఉదంతాన్ని చూపుతున్నాయి. ●

# త్రిముఖ పోటీలో జోరుమీదున్న కాంగ్రెస్

కొలను వెంకటేశ్వర రెడ్డి

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది. ఈ నెల 13న పోలింగ్ నిర్వహించి, జూన్ 4న ఫలితాలు వెల్లడించడానికి అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ఎన్నికల ప్రచారం ఇప్పటికే ఊపందుకుంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు మండే ఎండలను లెక్క చేయకుండా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. కులాలు, మతాలు, వర్గాల ప్రాతిపదికన అన్ని పార్టీలు స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను నిలబెట్టడంలో ఆచీతూచీ వ్యవహరించాయి. ఎవరికి వారుగా గెలుపుపై గంపెడాశతో ప్రజల్లోకి వెళుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిలు నువ్వా- నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీల అమలు ప్రభావంతో ప్రజలమద్దతు కూడగట్టుకోవాలని చూస్తుండగా, బిజెపి ప్రధాని మోడీ ప్రభావం, అయోధ్య రామమందిరంపై ఆశ పెట్టుకొని ప్రచారం సాగిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన బిఆర్ఎస్ తిరిగి తన ప్రాతినిధ్యాన్ని పదిల పర్చుకోవడం కోసం పాకులాడుతోంది. పార్టీ అధినేత కెసిఆర్, ఆయన తనయుడు కెటిఆర్, అల్లుడు హరీశ్‌రావు ప్రభుత్వ వైఫల్యాలంటూ ప్రచారం సాగిస్తున్నారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల సందడి ప్రారంభమైన తర్వాత ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరుగుతోంది. శాసనసభ ఎన్నికల్లో 39.4 శాతం ఓట్లతో 64 స్థానాలు కైవసం చేసుకొని అధికారం చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ గత నాలుగు నెలల్లో తన ప్రభవాన్ని పెంచింది. ప్రజా విశ్వాసం చూరగొంటుంది. పాలకుల పనితీరుతో గ్రామీణ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటుంది. రాష్ట్రంలోని అధికశాతం ముస్లిం సామాజిక వర్గం కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తోంది. మహిళల్లో 42 శాతం, పురుషుల్లో 37శాతం మంది కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు సానుకూల ఫలితాలు వీస్తున్నాయి. అత్యధికులైన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ గూటికి వస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో 42 శాతం మంది, పట్టణాల్లో 37శాతం మంది కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నారు. బిజెపి అయోధ్య రామ మందిరం, ప్రధాని మోడీ ప్రభావంపై ఆశ పెట్టుకుంది. 2018 శాసనసభ ఎన్నికల్లో బిజెపి ఏడు శాతం ఓట్లు మాత్రమే సాధించింది. అనంతర పరిణామాల్లో పార్టీ పుంజుకుంది. 2023 డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 14 శాతం ఓటర్లను ఆకట్టుకొని 8స్థానాలను కైవసం చేసుకుంది.మరో 19స్థానాల్లో రెండవ స్థానంలో నిలబడింది. దీంతో ఈ పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకోవాలనే పట్టుదలతో కార్యరంగంలోకి దూకింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల పరిధిలో అభ్యర్థుల గెలుపుకోసం జాతీయ నాయకత్వాన్ని రంగంలోకి దింపింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 31 శాతం ఓట్లతో 39



స్థానాలకే పరిమితమైన బిఆర్ఎస్ ఒక రకంగా చెప్పాలంటే చతికిలపడిపోయింది. ఒక దశలో అభ్యర్థుల ఎంపిక పార్టీకి సవాల్‌గా మారింది. పలువురు సీనియర్లు పార్టీని వీడటం, జిల్లాల స్థాయిలో నాయకత్వం బలహీనపడటం, గెలిచిన ఎమ్మెల్యేలు కూడా పార్లమెంటు ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధపడకపోవడం, రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి వ్యతిరేక పవనాలు వీచడం లాంటి పరిణామాలు బిఆర్ఎస్‌ను ఇబ్బందికి గురి చేసింది. చివరగా అధికారంలో ఉన్నంత కాలం గడప దాటని పార్టీ అధినేత అంతా తానై ప్రచారం సాగిస్తాననే హామీ ఇవ్వడంతో అభ్యర్థులు పోటీకి నిలబడ్డారు.గత ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం బిఆర్ఎస్‌వైపు ప్రతికూల పవనాలు వీచడానికి ప్రధాన కారణాలయ్యాయి. బిజెపి పక్షాన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్‌షా తెలంగాణ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పక్షాన ప్రచారంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పక్షాన పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు బస్‌యాత్ర ప్రారంభించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, బిఆర్ఎస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం సాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులతోపాటు ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులో ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభలకు జనం తండోపతండాలుగా కదలి వస్తున్నారు. ఆయన ప్రసంగాలు యువతలో జోష్‌ను నింపుతున్నాయి. విపక్షాలపై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టడంలో రేవంత్ దిట్ట అనే పేరు వాడవాడలా వినబడుతోంది.కాంగ్రెస్ పట్ల మహిళలు, ముఖ్యంగా యువకులు పెద్దఎత్తున ఆకర్షితులవుతున్నారు. ముస్లిం సామాజిక వర్గం ఏకపక్షంగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతోంది. ఎన్నికల సమరం ముగిసే నాటికి కాంగ్రెస్ బలం మరింత పుంజుకుంటుందని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న సర్వేలు వెల్లడిస్తున్నాయి. కాంగ్రెస్ తర్వాతి స్థానంలో బిజెపి ఉండబోతుందని పేర్కొంటున్నాయి. బిఆర్ఎస్ ఒకటి,రెండు స్థానాలు గెలవడం కూడా కష్టమనే భావన వ్యక్తమవుతోంది. కాంగ్రెస్, బిజెపిలు తమ బలం పెంచుకొనే విధంగా పావులు కదపడం, బిఆర్ఎస్ శ్రేణులు చతికిలపడిపోవడం లాంటి పరిణామాలు సుస్పష్టంగా కనిపిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఉచిత బస్ ప్రయాణం, 200ల యూనిట్ల వరకుఉచిత కరెంటు, 500ల రూపాయలకే గ్యాస్‌సిలిండర్ పథకాల అమలుపట్ల గ్రామీణ మహిళలు జేజేలు పలుకుతున్నారు.ఉద్యోగాల భర్తీ, నియామకాల ప్రక్రియ కొనసాగింపుపై యువతలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూల ప్రభావం కనబడుతోంది. రేవంత్‌రెడ్డి పాలన బాగుందని 34శాతం మంది,పరవాలేదని 33శాతం మంది గ్రామీణులు తమ అభిప్రాయంగా తెలియచేస్తున్నారు. చేసిన వాగ్దానాలు నెరవేర్చగలరనే నమ్మకాన్ని 38శాతం మంది వ్యక్తం చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో పోల్చుకోలేమని, ఈ ప్రభుత్వం పట్టుదలతో, ప్రజాసమస్యలపట్ల స్పందిస్తుందని గ్రామీణులు విశ్వసిస్తున్నారు. ఈ ప్రభావం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో సుస్పష్టంగా కనిపిస్తోంది. ●

# మూడో దశ ఎన్నికలకు ప్రచారం సమాప్తం

## రేపటి పోలింగ్‌కు సర్వం సిద్ధం



**న్యూఢిల్లీ, మే 5:** సార్వత్రిక ఎన్నికల్లోమూడో దశ ఎన్నికలకుగాను ప్రచారంనేటితో పరిసమాప్తం అయింది. రాజకీయ నాయకులు తమతమ ర్యాలీలనుంచి వెనక్కి వస్తున్నారు. పదిరాష్ట్రాల్లోని 94 నియోజకవర్గాల్లో మంగళవారం పోలింగ్‌జరుగుతుంది. దాద్రా నాగర్ హవేలీ, డయ్యూడామన్‌లలో కూడా ఇదేరోజు పోలింగ్ జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లో హైలెవెల్ రాజకీయ యుద్ధం కొనసాగుతోంది. రోడ్‌షోలు, ఇంటింటిప్రచారాలతో పోటాపోటీ ప్రచారం చేసుకున్న అభ్యర్థులు తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు.మొత్తం 1351 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానిమోడీసైతం చివరిరోజు యుపిలోనే గడిపారు. రాజకీయ ర్యాలీల్లో పాల్గొన్న మోడీ ఇట్టావా, ధౌరాహ్రా నియోజకవర్గాల్లో పర్యటించారు. సాయంత్రం అయోధ్యలో నిర్వహించే ర్యాలీతో ప్రధాని పర్యటన ముగుస్తుంది. సుగ్రీవ్‌కోట ప్రాంతం నుంచి లతాచైక్ వరకూ సాగుతుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోపాటు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి కూడా బదౌన్ రోడ్‌షోలో పాల్గొన్నారు. కౌశాంబిలో కాంగ్రెస్‌యుపి ఇన్‌ఛార్జి అవినాష్ పాండే ర్యాలీ నిర్వహించారు. మంగళవారం పోలింగ్‌ఝరిగే నియోజకవర్గాలు సంభల్, హత్రాస్, ఆగ్రా, ఫతేపూర్‌సిక్రీ, ఫిరోజాబాద్; మైయిన్‌పురి, ఈట్టావ్, బదౌన్, ఓవ్‌న్లా,బరేలి నియోజకవర్గాలున్నాయి. మధ్యప్రదేశ్‌లోకూడా ఎన్నికల ప్రచారం సాయంత్రం ఆరుగంటలతోముగిసింది. తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాలు మూడో విడత ఎన్నికలకు వస్తున్నాయి. ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఏడు గంటలవరకూ ఈనెల ఏడో తేదీ పోలింగ్ జరుగుతుంది. ఛత్తీస్‌ఘర్‌లో ప్రచారం ఐదు గంటలతో ముగి సింది. ఏడు పార్లమెంటరీ నియోజకవర్గాలు మూడోదశ పోలింగ్‌లోకి వచ్చాయి. పార్టీ లఅభ్యర్థులు ఓటర్లను ఇంటింటికీ కలుస్తున్నారు. మూడో దశలో గుజరాత్‌లోని గాంధీనగర్‌నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మధ్యప్రదేశ్ గుణ నుంచి జ్యోతిరాదిత్య సింధియా, బిజెపి రెబెల్‌నేత కెఎస్ ఈశ్వరప్ప షిమోగానుంచి, మెయిన్‌పురినుంచి అఖిలేష్ సతీమణి డింపుల్ యాదవ్, విదిశానుంచి ఎంపి మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్,బారామతినుంచి సుప్రియా సూలేలు పోటీలో ఉన్నారు. మూడోదశలో బిజెపి, కాంగ్రెస్, సమాజ్‌వాది, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులమధ్యనే పోటీ ప్రధానంగా సాగనుంది.

# 'పోల్' పదనిసలు



అయోధ్యలో ప్రధాని రోడ్‌షో సందర్భంగా ఆయన కటౌట్లు, సిఎం ఆదిత్యనాథ్ కటౌట్లతో రోడ్లన్నీ నిండిపోయిన దృశ్యం

## నియోజకవర్గ ఓటర్లకు డిగ్గీరాజా లేఖ



**న్యూఢిల్లీ, మే 5:** దిగ్విజయ్‌సింగ్ తాజాగా సోషల్ మీడియా ఎక్స్ హ్యాండిల్‌లో రాజ్‌గఢ్ ప్రజలకు భావోద్వేగ లేఖ రాశారు. దానిలో ఆయన నేను నా తండ్రి మరణించాక ఇంజనీరింగ్ పట్టా పుచ్చుకుని రాజ్‌గఢ్ వచ్చాను. నాడుఇక్కడి ప్రముఖుడు కస్తూర్ చంద్‌జీ కఠారీని కలుసుకున్నాను. అప్పుడు ఆయన నాతో ప్రతి వ్యక్తి జీవితంలో 12 లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. కుటుం బాన్ని పోషించేంతటి సంపాదన ప్రతి వ్యక్తికి అవసరమని అలాగే పొదుపు చేయాలని, నగలు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. సొంత ఇంటిని నిర్మించుకోవాలని, ఇవన్నీ సమకూరితే అదృష్టవంతుడివని, అప్పుడు పేరు సంపాదించుకోవాలని వివరిం చారు. నా 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాగే ప్రయత్నించాను. అందులో నేను ఎంతవరకుసక్సెస్ అయ్యానో నేనే అంచనా వేయలేను. సామాన్యులు మాత్రమే అలా చేయగలరు. ఇవి నా జీవితంలో చివరి ఎన్నికలు. వీటిలో నేను ఎంతవరకు విజయం సాధిస్తానో మీరే నిర్ణయించాలి అని పేర్కొ న్నారు. మే 7వ తేదీన రాజ్‌గఢ్ లోక్‌సభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. దిగ్వి జయ్‌సింగ్ 10 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నారు. 1980, 90వ దశకంలో రాజ్‌గఢ్ నుండి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు మూడు దశాబ్దాల తర్వాత తన సొంత ప్రాంతం నుంచి ఎన్నికల బరిలో దిగారు. ఈ ఎన్నికలు దిగ్విజయ్ సింగ్‌ప్రతిష్టకే కాదు, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ భవిష్యత్తుకు కూడా కీలకం కానున్నాయి.

# తండ్రికొడుకులిద్దరూ లైంగిక వేధింపుల్లో 'కింగ్'లే..



**బెంగళూరు, మే 5:** కర్ణాటకలో కలకలంరేపుతున్న ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపులకేసులో సిట్ దర్యాప్తుదిశగా కీలక అడుగులువేసింది. ప్రధాన నిందితుడు హసన్ సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ కోసం ఇప్పటికే లుక్‌ఔట్ నోటీసులు జారీ అయ్యాయి. ఆయన తండ్రి జెడిఎస్ ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణను అరెస్టు చేసారు. అరెస్టుకు ఒక మహిళ కిడ్నాప్‌కేసును ప్రాథమిక కారణంగా చూపించారు. రేవణ్ణ దరఖాస్తు చేసుకున్న మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను బెంగళూరులోని ప్రజాప్రతినిధుల న్యాయస్థానం నిరాకరించింది. ఈ తీర్పురాగానే బెంగళూరు మాజీ ప్రధాని దేవెగౌడ నివాసంలో ఉన్న రేవణ్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు రేవణ్ణ ఇప్పటికే మహిళలపై అత్యాచారం కేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. బాధితులు ఐదారు వందలమందివరకూ ఉంటారని అనుమానిస్తున్నారు. రేవణ్ణ సతీమణి భవాని రేవణ్ణకూ సిట్ అధికారులు నోటీసులు జారీచేసారు. హసన జిల్లా హోళెనరసీపురలో భావానిలేని సమయంలో మహిళలపై అత్యాచారానికి పాల్పడినట్లు నమోదయిన కేసులో ఈ నోటీసులు జారీచేసారు. అంతకుముందు లైంగిక దౌర్జన్యాలకు గురైన బాధిత మహిళలను పోలీసులు హాసనలోని రేవణ్ణ నివాసానికి తీసుకొచ్చి విచారించారు. రేవణ్ణ నివాసంలో సహాయకురాలిగా ఉంటున్న ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపడుతున్నారు. ఈకేసులో ఏ1గా రేవణ్ణ ఎ2గా ఆయన కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణ ఉన్నారు. ప్రజ్వల్‌రేవణ్ణ కేసులో విచారణ వేగవంతం చేయాలని సీఎం సిద్ధరామయ్య సిట్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే బ్లూకార్నర్ నోటీసులుజారీచేసి తక్షణమే ఆతనిని బంధించాలని ఆదేశించారు. ప్రజ్వల్‌రేవణ్ణకు సంబంధించినకేసుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం సిద్ధరామయ్యకు లేఖరాసారు. బాధితుల మనుగడకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈపరిణామాలతో దేవెగౌడ మనస్థాపంతో అస్వస్థతకు గురయ్యారు. కాగా ప్రధాన నిందితుడు ప్రజ్వల్ జర్మనీ నుంచి దుబాయ్‌కి అక్కడి నుంచి హంగేరీలోని బుడాపెస్ట్‌కి వెళ్లినట్లు సిట్ గుర్తించింది. రేవన్న , ప్రజ్వల్‌ల నివాసాలలో సిట్ అధికారులు సోదాలు నిర్వహించి, పలు ఆధారాలను సేకరించారు.

## ఓట్ల కోసం కాంగ్రెస్ నిప్పుతో చెలగాటం: రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, మే 5:** ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ హిందూ, ముస్లింల మధ్య చీలిక తీసుకొచ్చి నిప్పుతో చెలగాట మాడుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీలో పస లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నేతలు హిందూ, ముస్లిం మధ్య చిచ్చుపెడుతున్నాని దుయ్యబట్టారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని ఆరోపించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుయుక్తులు పన్నుతోందని, రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు. ముస్లింలను కాంగ్రెస్ కేవలం ఓటుబ్యాంక్‌గా పరిగణిస్తోందని దుయ్యబట్టారు. కేవలం ప్రభుత్వాలను ఏర్పాటుచేసేందుకు కాదు దేశాన్ని నిర్మించేందుకు రాజకీయాలను సాధ నంగా చేసుకోవాలన్నారు. రాహుల్‌గాంధీలో ఏ మాత్రం ఫైర్ లేకున్నా, కాంగ్రెస్ మానరతం నిప్పుతో చెలగాటమాడుతోందన్నారు. ప్రజల్లో భయోత్పాతం సృష్టించేందుకు కాంగ్రెస్ హిందూ, ముస్లింకార్డును ప్రయోగి స్తోందని ఆరోపించారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్‌నేతలు కోరుకుం టున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే వారసత్వ పన్ను విధించాలని కాంగ్రెస్ యోచిస్తోందని ఆరోపించారు. అదే జరిగితే దేశంలో ఆర్థిక మాంద్యం తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్జెంటీనా, వెనిజులా దీన్ని అమలుచేసి తీవ్ర పరిణా మాలు ఎదుర్కొన్న విషయం మరువరాదని అన్నారు. ఇదే జరిగితే భారత్ పట్ల పెట్టుబ డిదారుల విశ్వాసం సన్నగిల్లు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370 సీట్లను సాధిస్తుందని ఎన్డీయే 400 స్థానాలకుపైగా విజయం సాధిస్తుందని రాజ్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు.

# నిద్రపోయిన స్టేషన్‌మాస్టర్.. నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్ రైలు!

**లక్నో, మే 5:** విధుల్లో ఉన్న స్టేషన్‌మాస్టర్ నిద్ర లోకి జారుకోవడంతో సిగ్నల్ లేక ఓ ఎక్స్‌ప్రెస్ రైలు దాదాపు అరగంటపాటు నిలిచిపోయింది. ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా సమీపంలోని ఉడి మోర్ జంక్షన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారుల వివరాల ప్రకారం పట్నా-కోటా మధ్య రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 3న ఉడిమోర్ జంక్షన్ చేరుకుంది. అయితే.. అప్పటికే అక్కడున్న స్టేషన్‌మాస్టర్ నిద్రలోకి జారుకున్నాడు. మరోవైపు గ్రీన్‌సిగ్నల్ లేకపో వడంతో రైలును లోకోపైలట్ అక్కడే నిలిపే శాడు. స్టేషన్‌మాస్టర్‌ను మేల్కొలిపేందుకు అనేక సార్లు హారన్ కొట్టినట్లు సమాచారం. అప్పటికే రైలు అక్కడ దాదాపు అరగంటపాటు నిలిచి పోవడంతో ప్రయాణికులు అసహనానికి గుర య్యారు. విధుల్లో నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించిన ఆగ్రా డివిజన్ రైల్వే అధికారులు.. స్టేషన్ మాస్టర్ నుంచి వివరణ కోరారు. అనం తరం తగు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆగ్రా రైల్వే డివిజన్ పిఆర్‌ఒ ప్రశస్తి శ్రీవాస్తవ ఓ వార్తా సంస్థకు తెలిపారు. స్టేషన్‌మాస్టర్ తన తప్పును అంగీకరించాడని, తప్పిదానికి క్షమా పణ చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తన తోపాటు డ్యూటీలో ఉన్న పాయింట్‌మెన్ ట్రాక్ తనిఖీకి వెళ్లడంతో.. తాను స్టేషన్‌లో ఒంటరిగా ఉన్నట్లు తెలిపాడని వెల్లడించాయి.

## కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఓడిస్తా: కిశోరిలాల్‌శర్మ



**అమేథి, మే 5 :** యుపిలోని అమేథినుంచి బరిలోకి దిగిన కిశోరిలాల్‌శర్మ నియోజకవర్గం లో తాను కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని ఓడి స్తానని అన్నారు. అమేథినుంచి పోటీచేయడ మనేది అధిష్టానం నిర్ణయం. నేను స్మృతి ఇరానిని ఓడించడం ఖాయం అని ఇదినేను చేస్తున్న కీలకప్రకటన అని కిశోరిలాల్ చెప్పారు. 1983లో యూత్‌కాంగ్రెస్ ద్వారా తాను ఇక్కడకు వచ్చినట్లు చెప్పిన కిశోరి స్వచ్ఛమైన రాజకీయ నాయకుడినని అన్నారు. లూథియకుకు చెందిన శర్మ 1983లో రాజీవ‌గాంధీతోకలిసి పనిచేయడంతో రాజకీయాల్లోకి వచ్చారు. 1991లతో రాజీవ్‌గాంధీ తర్వాత అతను కెప్టెన్ సతీష్‌శర్మతో కలిసి అమేథిలో పనిచేసారు. తర్వాత సోనియా గాంధీ 1999లో అమేథినుంచి తొలిసారి ఎన్నికల్లో పోటీచేసినపుడు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. కొంతకాలం తర్వాత ఆయన రాయ్‌బరేలి, అమేథి రెండింటికీ ఇన్‌ఛార్జిగా పనిచేసారు.

గాంధీయేతర కుటుంబసభ్యుడిగా అమేథి నుంచి రెండోసారి పోటీకి వచ్చారు. గతంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు కెప్టెన్ సతీష్ శర్మను ఆస్థానానికి నియమించింది. 1970, 1990లలో కొన్నేళ్లు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భ వించినప్పటినుంచి 2019లో రాహుల్ గాంధీ ఓడిపోయేవరకూ అమేథి కాంగ్రెస్‌కు కంచుకో టగా నిలిచింది. ఈ సారి జరిగే ఎన్ని కల్లో ఎవరు గెలుస్తారనేది జూన్ నాలుగవ తేదీ తేలిపోతుంది.

# పెరోల్‌పై వచ్చి జెడియు అభ్యర్థికి మద్దతుగా భారీ ర్యాలీ



**పాట్నా, మే 5:** జైలుశిక్షపడిన ఎమ్మెల్యే బీహార్‌లో నితీష్‌కుమార్ పార్టీ అభ్యర్థికోసం పెరోల్‌పై వచ్చి మరీ మెగా రోడ్‌షో నిర్వ హించాడు. 15రోజుల పెరోల్‌పై వచ్చిన ఆ మాజీ ఎమ్మెల్యే ఏకా ఏకీ ర్యాలీలో పాల్గొని జెడియు నేతకు బలం ఇచ్చాడు. అనంత్ కుమార్‌సింగ్‌ను బీహార్‌లో అందరూ ఛోటే సర్కార్‌అని పిలుస్తారు. మోకామా నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పాట్నాలోని బియోర్‌సెంట్రల్ జైలునుంచి ఆదివారం ఉద యమే విడుదలయ్యారు. ఆయనకు స్వాగతం చెప్పేందుకు భారీ ఏర్పాట్లుచేసారు. పూలవర్షం కురిపిస్తూ డప్పువాయిద్యాలతో మారుమోగించారు. పెద్దసంఖ్యలోకార్లుకూడా ఆయనకు కాన్వాయ్‌గా వచ్చాయి. సబ్నీమా గ్రామం నుంచి ప్రారంభించిన రోడ్‌షో బార్హ్ అసెంబ్లీ నియోజకవర్గంవరకూ సాగింది. ముంగేర్ జెడియు అభ్యర్థి లలన్‌సింగ్‌కు మద్ద తుగా ఆయనర్యాలీ నిర్వహించారు. మో కామా, బార్హ్ అసెంబ్లీనియోజకవర్గాలు ముం గేర్ లోక్‌సభ స్థానంలోనే ఉన్నాయి. ర్యాలీలోఛోటే సర్కార్ తన కారుదిగిన వెంటనే భారీ స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఆయనకు మద్దతుగా నినాదాలుచేసారు. లలన్‌సింగ్‌కు సైతం ఈ ర్యాలీలో పెద్దపెట్టున నినాదాలు చేసారు. జైలుశిక్ష పడిన ఈ నాయకుడికి జేజేలు పలికేందుకు భారీ ఎత్తున తరలివచ్చిన జనం గంటలకొద్దీ వేచి ఉన్నారు. 2020లో ఆర్జేడి టికెట్‌పై ఎమ్మెల్యేనయగా గెలిచారు. ఆయుధాల కేసులో ఆయనకు శిక్షపడింది. పదేళ్ల జైలుశిక్షను అనుభవిస్తున్నారు.

## బ్రెజిల్‌ను ముంచెత్తిన వరదలు 70 మంది మృతి, 70వేలమంది నిరాశ్రయులు

**బాసిలియా, మే 5:** భారీ వర్షాలు బ్రెజిల్‌ను ముం చెత్తాయి.భారీకుంభ వృష్టి కాస్తా వరదల రూపంలో బ్రెజిల్‌ను ముంచెత్తుతున్నాయి. దేశ దక్షిణప్రాంతంలోని రియోగ్రాండ్ డి సుల్‌రాష్ట్రం అతలాకుతలం అయింది. సుమారు60 మంది మృతిచెందారు. మరో 70 మందివరకూ గల్లం తయ్యారు.సుమారు 70వేలమంది నిరాశ్రయుల య్యారు. వారందరినీ పునారావాస కేంద్రాలకు తరలించారు.గత 80ఏళ్లలో ఈస్థాయిలో వర దలు ముంచెత్తడం ఇదే తొలిసారి అని అక్కడి వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ ఏడాది బ్రెజిల్‌ను కుదిపేసిన నాలుగో విపత్తు ఇది. జులై సెప్టెంబరు, నవంబరులోనూ వరద లవల్ల 75 మంది మృత్యువు పాలయ్యాయరు. తాజాగా కొన్ని ప్రాంతాల్లో నమోదయిన వర్షపాతం 150 ఏళ్లనాటిరికార్డు స్థాయిని దాటిందని బ్రెజిల్ జియోలాజికల్ సర్వీస్ వెల్లడించింది. చాలాప్రాం తాల్లో తాగునీటి విద్యుత్ సమాచార వ్యవస్థలు స్తంభించిపోయాయి. ఫలితంగా ఆయా ప్రాంతా ల్లో పరిస్థితిని అంచనావేయడం కష్టంగా మా రింది. ప్రభుత్వం పెద్దఎత్తున సహాయక చర్యలు చేపట్టింది. సైన్యాన్ని రంగంలోకి దించింది.

CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 14th May 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 01-05-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 401 | SRIKAKULAM | KURAKULA RAMA | 7809960 | 1 | 484053.96 | 101 |
| 402 | SRIKAKULAM | KURITI APPLANAIDU | 4521723 | 1 | 90466.69 | 20.4 |
| 403 | SRIKAKULAM | Maheswara Santhosh | 4565842 | 2 | 66155.9 | 14.15 |
| 404 | SRIKAKULAM | MOYILI DHANALAXMI | 7541853 | 3 | 915227.89 | 191.7 |
| 405 | SRIKAKULAM | MUDDADA YUGANDHAR | 4521799 | 1 | 55317.26 | 11.45 |
| 406 | SRIKAKULAM | NANDURI VEERA BHADRARAO | 4505982 | 2 | 255309.49 | 51.5 |
| 407 | SRIKAKULAM | NANDURI VIJAYA VENKATA RATNA CHANDRA | 4620460 | 2 | 246243.48 | 49.7 |
| 408 | SRIKAKULAM | NASURUDDIN BAIG | 4565703 | 4 | 758548.79 | 158.9 |
| 409 | SRIKAKULAM | NETINTI RAJESWARI | 7809292 | 1 | 10731.56 | 2.5 |
| 410 | SRIKAKULAM | PALLI SRINIVASA RAO | 7552896 | 1 | 17912.28 | 4.4 |
| 411 | SRIKAKULAM | PANKU KEERTI PRASANNA | 4573869 | 5 | 881384.86 | 181.5 |
| 412 | SRIKAKULAM | PAPPU RAMYA | 7381728 | 3 | 472069.76 | 103 |
| 413 | SRIKAKULAM | PATNALA CHANDRASHEKHAR | 4679917 | 1 | 323768.7 | 64.7 |
| 414 | SRIKAKULAM | PENTA VENKATARAO | 7778699 | 5 | 755534.93 | 154.24 |
| 415 | SRIKAKULAM | PENTA SANTOSH KUMAR | 7790728 | 1 | 98918.59 | 21 |
| 416 | SRIKAKULAM | PUJARI NAGESWARARAO | 4465052 | 1 | 216853.74 | 44.3 |
| 417 | SRIKAKULAM | RAJU MUDDADA | 4547701 | 2 | 745636.49 | 152.2 |
| 418 | SRIKAKULAM | RAVADA KEERTHIKA | 7382196 | 1 | 569953.54 | 115.8 |
| 419 | SRIKAKULAM | RAVADA SUNEETHA | 4529688 | 1 | 198738.84 | 41.5 |
| 420 | SRIKAKULAM | Sabbavarapu Gangaraju | 4578093 | 3 | 185672.23 | 39.7 |
| 421 | SRIKAKULAM | SAILA SADIKA | 7768222 | 2 | 319581.67 | 65.6 |
| 422 | SRIKAKULAM | SANA HEMANTH KUMAR | 4607637 | 3 | 575886.35 | 119.3 |
| 423 | SRIKAKULAM | Savara Jhansi Rani | 4612721 | 1 | 91518.78 | 20.54 |
| 424 | SRIKAKULAM | Savara Rajesh | 4595807 | 3 | 174362.31 | 37.4 |
| 425 | SRIKAKULAM | SAVARA SINGARAJU | 4449940 | 1 | 75237.43 | 18.8 |
| 426 | SRIKAKULAM | SIMMA GANESH | 7633601 | 1 | 96605.98 | 19.8 |
| 427 | SRIKAKULAM | TANGI BHASKARA RAO | 4390660 | 1 | 92441.39 | 19.2 |
| 428 | SRIKAKULAM | Tarakesh Jaggusetti | 4611012 | 1 | 28892.84 | 5.8 |
| 429 | SRIKAKULAM | TATHAPUDI RAJESH | 7648400 | 2 | 501868.36 | 106.05 |
| 430 | SRIKAKULAM | THOTTADIPUDI LOKESWARARAO | 4592717 | 1 | 14070.92 | 2.92 |
| 431 | SRIKAKULAM | Tiddimi Appanna | 4674720 | 3 | 162128.67 | 33.44 |
| 432 | SRIKAKULAM | TUDI MANGAMMA | 7623712 | 1 | 483904.41 | 97.6 |
| 433 | SRIKAKULAM | TUNIA MANOJ KUMAR | 4534953 | 1 | 41677.43 | 9.2 |
| 434 | SOMPETA | Aardholu Chandar Rao | 4606258 | 1 | 32678.15 | 7.6 |
| 435 | SOMPETA | BALLA JANAKI RAO | 4569960 | 2 | 134572.73 | 31.5 |
| 436 | SOMPETA | BEEVANA SHRIJA | 7788880 | 2 | 558840.24 | 115.2 |
| 437 | SOMPETA | Behara Murali Krishna | 4629784 | 3 | 101255.9 | 23.8 |
| 438 | SOMPETA | Behara Narahari | 4581091 | 1 | 108011.87 | 26.5 |
| 439 | SOMPETA | BENDALAM CHANDRAVADANA | 4590032 | 5 | 269501.84 | 59.9 |
| 440 | SOMPETA | BOLLA PRASAD RAO | 4566163 | 1 | 28944.72 | 6 |
| 441 | SOMPETA | CHALLA RAJU | 4507239 | 4 | 480511.81 | 107.6 |
| 442 | SOMPETA | CHAND BEEBI | 7672546 | 1 | 419242.15 | 86 |
| 443 | SOMPETA | Devaraju Puriya | 4546216 | 1 | 44044.05 | 9.5 |
| 444 | SOMPETA | DOKI RAJESH | 4509890 | 2 | 86272.73 | 20.6 |
| 445 | SOMPETA | DUDDI LALITHA | 7527034 | 5 | 478040.53 | 116.9 |
| 446 | SOMPETA | DUNNA CHITTI BABU | 4574592 | 2 | 86198.37 | 20.6 |
| 447 | SOMPETA | GUDIYA VENKAT | 4597363 | 3 | 153660.11 | 32.2 |
| 448 | SOMPETA | GUMMIDI JOGA RAO | 4525791 | 3 | 368693.99 | 76 |
| 449 | SOMPETA | K HEMA SUNDARA RAO | 4612176 | 1 | 189317.37 | 47.4 |
| 450 | SOMPETA | KARAGANA DHARMA RAO | 4584847 | 5 | 1080359.27 | 241.5 |
| 451 | SOMPETA | KORIKANA NARESH KUMAR | 7793434 | 3 | 110051.19 | 24.7 |
| 452 | SOMPETA | MADDILA ANANDA RAO | 7669610 | 4 | 754822.22 | 160.8 |
| 453 | SOMPETA | MADUGULA RADHAMMA | 4513991 | 1 | 179856.17 | 37 |
| 454 | SOMPETA | MALLAPAREDDI RAMADEVI | 4669180 | 2 | 291321.02 | 62.8 |
| 455 | SOMPETA | Nandi Rajesh | 4636007 | 1 | 48202.57 | 10 |
| 456 | SOMPETA | NEYYALA SIMHACHALAM | 4513399 | 1 | 17419.22 | 4.8 |
| 457 | SOMPETA | PRAKASH BADITYA | 4545714 | 4 | 356458.11 | 80.5 |
| 458 | SOMPETA | PUNYA PAVANI | 4694085 | 2 | 82853.58 | 18.5 |
| 459 | SOMPETA | PUROHIT RAMAKRISHNA | 4492175 | 2 | 169815.5 | 43 |
| 460 | SOMPETA | RABINDRA NATH BEHERA | 4593881 | 1 | 207976.03 | 51.7 |
| 461 | SOMPETA | SIMANCHAL RAWLO | 4482427 | 4 | 383917.14 | 83.4 |
| 462 | SOMPETA | Tadaka Savitri | 4626994 | 1 | 87918.29 | 22 |
| 463 | SOMPETA | Thota Vamsi | 4634733 | 4 | 243738.37 | 54.5 |
| 464 | SOMPETA | Vankala Someswararao | 4578191 | 6 | 358146.31 | 77.1 |
| 465 | SOMPETA | VOONA SWATHI | 7701664 | 2 | 1574967.31 | 369.7 |
| 466 | SOMPETA | YAMANA PARAMESWAR RAO | 4525681 | 3 | 303684.99 | 76.9 |
| 467 | SOMPETA | YARADI MADHAVARAO | 4554848 | 2 | 235027.59 | 51.4 |
| 468 | SOMPETA | Yavvari Karthik | 4624632 | 1 | 36427.61 | 8 |
| 469 | AMADAVALASA | ANNEPU VENKATA RAMASURESH KUMAR | 4607213 | 1 | 176676.91 | 36.45 |
| 470 | AMADAVALASA | Badi Dhilleswararao | 4631639 | 2 | 182895.73 | 37.05 |
| 471 | AMADAVALASA | BADIGINTI SAVITRI | 7800257 | 1 | 366202.3 | 93.65 |
| 472 | AMADAVALASA | BAGADI ASHOK KUMAR | 4707075 | 4 | 449255.5 | 90.95 |
| 473 | AMADAVALASA | BODDEPALLI CHANDRASEKHARARAO | 7813124 | 5 | 1666941.22 | 400.45 |
| 474 | AMADAVALASA | Boddepalli Sreeramamurthy | 4543023 | 3 | 130390.2 | 26.9 |
| 475 | AMADAVALASA | Bongu Sankara Rao | 4642759 | 2 | 154702.72 | 32.4 |
| 476 | AMADAVALASA | CHINTADA RAJU | 4698065 | 1 | 221661.89 | 44.38 |
| 477 | AMADAVALASA | CHINTADA SIMHACHALAM | 4742433 | 2 | 152387.08 | 35.3 |
| 478 | AMADAVALASA | GANGU KRISHNARAO | 7812062 | 1 | 387341.11 | 80.05 |
| 479 | AMADAVALASA | GARA SRINIVASA RAO | 4501161 | 1 | 163269.58 | 33.5 |
| 480 | AMADAVALASA | Gorle Suryarao | 4563912 | 1 | 53627.7 | 12 |
| 481 | AMADAVALASA | GORLI JYOTHI | 4684001 | 1 | 23874.08 | 5.5 |
| 482 | AMADAVALASA | HANUMANTHU RAJASEKHAR | 4563703 | 1 | 129287.12 | 27.45 |
| 483 | AMADAVALASA | INDRAGANTI ANURADHA NAGAVALLI BALA TRIPURA SU | 7675959 | 3 | 557255.86 | 111.91 |
| 484 | AMADAVALASA | INDRAGANTI SAI SUSHMA SRI JAYALAKSHMI | 7781810 | 1 | 823263.18 | 165 |
| 485 | AMADAVALASA | JAMI JHANSI LAXMI | 4575833 | 1 | 59666.89 | 13.4 |
| 486 | AMADAVALASA | KALIGAPATNAM RAMU | 4713862 | 1 | 24539.71 | 5.5 |
| 487 | AMADAVALASA | KANURU RAMARAO | 7778345 | 1 | 632358.73 | 130.2 |
| 488 | AMADAVALASA | KOYYANA GOVINDHU | 7791871 | 2 | 749169.11 | 151.09 |
| 489 | AMADAVALASA | KOYYANA SURESH | 7791298 | 4 | 247452.92 | 51.5 |
| 490 | AMADAVALASA | Kuppili Sobha | 4533997 | 4 | 209003.41 | 43.2 |
| 491 | AMADAVALASA | KURITI SREENU | 4501148 | 1 | 94420.74 | 21 |
| 492 | AMADAVALASA | LAKINENI PAVAN KUMAR | 4616677 | 1 | 114626.69 | 23.5 |
| 493 | AMADAVALASA | LINGUBHERI SIMHACHALAM | 7790220 | 1 | 611226.48 | 125.85 |
| 494 | AMADAVALASA | Mamidi Ramarao | 4609498 | 4 | 547339.86 | 114.76 |
| 495 | AMADAVALASA | MOBAGAPU VASANTA RAO | 4536605 | 3 | 162570.05 | 37.3 |
| 496 | AMADAVALASA | MOGILI MADHUSUDHANA RAO | 7796819 | 2 | 949063.07 | 197.24 |
| 497 | AMADAVALASA | NANUPATRUNI RANJITH KUMAR | 4526807 | 3 | 791405.92 | 162.13 |
| 498 | AMADAVALASA | NETINTI RAJESWARI | 7809292 | 1 | 508048.7 | 105.45 |
| 499 | AMADAVALASA | Pallela Gangamma | 4643587 | 3 | 59487.23 | 15.35 |
| 500 | AMADAVALASA | PATNANA ANJEENEYULU | 7720834 | 1 | 117647.93 | 24.1 |
| 501 | AMADAVALASA | PEDADA RAMMOHAN | 4508716 | 4 | 280622.63 | 59.8 |
| 502 | AMADAVALASA | PEDDI KALYANI | 7653898 | 1 | 13083.38 | 2.7 |
| 503 | AMADAVALASA | PENKI RAVIKUMAR | 4535910 | 2 | 89762.12 | 18.9 |
| 504 | AMADAVALASA | PIRIYA SIMAHACHALAM | 4679621 | 4 | 297656.63 | 64.44 |
| 505 | AMADAVALASA | PUJARI SHANMUKHARAO | 4588088 | 3 | 165212.39 | 35 |
| 506 | AMADAVALASA | Raya Adinarayana | 4558730 | 2 | 162717.42 | 34.31 |
| 507 | AMADAVALASA | RUPPA VENKATARAMAKRISHNA | 7567747 | 4 | 448630.96 | 93.65 |
| 508 | AMADAVALASA | SAMPATIRAO MOHANA RAO | 7755084 | 1 | 242954.14 | 49.15 |
| 509 | AMADAVALASA | SIMMA GANESH | 7633601 | 1 | 15273.57 | 3.4 |
| 510 | AMADAVALASA | SOMARAJU RAMARAO | 7780177 | 4 | 895050.08 | 183.88 |
| 511 | AMADAVALASA | VOOTAPALLI DALAMMA | 7565885 | 2 | 149387.13 | 31.95 |
| 512 | TEKKALI | ALAKUNTLA YADAGIRI | 7794250 | 1 | 411270.01 | 87.2 |
| 513 | TEKKALI | Andhavarapu Ramesh | 4538699 | 6 | 271745.28 | 58.05 |
| 514 | TEKKALI | BOMMALI ROHINIDAS | 7699864 | 1 | 647205.18 | 132 |
| 515 | TEKKALI | Bongu Sai Teja | 4561629 | 1 | 160013.55 | 32.3 |
| 516 | TEKKALI | Chaduvula Dhanalaxmi | 4575245 | 1 | 25042.48 | 7.1 |
| 517 | TEKKALI | CHAPA SANDHYA | 7794190 | 1 | 515687.81 | 106.5 |
| 518 | TEKKALI | CHINNARI PAVAN KUMAR | 7790704 | 1 | 624447.62 | 126.6 |
| 519 | TEKKALI | DIVVALA TEJESWARA RAO | 7796199 | 4 | 266848.03 | 57.5 |
| 520 | TEKKALI | DUMMU GOVINDA RAO | 4584219 | 1 | 174404.69 | 36.8 |
| 521 | TEKKALI | GEDALA PRASADA RAO | 4564241 | 1 | 90069.41 | 18.3 |
| 522 | TEKKALI | KONARI RAMARAO | 7807773 | 1 | 223291.3 | 46.5 |
| 523 | TEKKALI | KONKI BARATAMMA | 7804272 | 1 | 355287.31 | 77.4 |
| 524 | TEKKALI | KOVVADA SRINIVASARAO | 7676871 | 1 | 80502.13 | 17.1 |
| 525 | TEKKALI | KURAMANA KRISHNARAO | 7671289 | 2 | 167566.72 | 47.7 |
| 526 | TEKKALI | Lundu Syamala Gowri | 4604234 | 2 | 38102.24 | 9.8 |
| 527 | TEKKALI | NARLA SOMESWARARAO | 4535703 | 2 | 140928.05 | 30.8 |
| 528 | TEKKALI | PERUMALA KAMESWARA RAO | 4565661 | 3 | 280167.97 | 61.4 |
| 529 | TEKKALI | PONDARA SRINIVASARAO | 7674427 | 4 | 1486124.59 | 378.8 |
| 530 | TEKKALI | SALEENA MANOHAR | 4549091 | 5 | 240061.51 | 54.24 |
| 531 | TEKKALI | Saleena Venamma | 4649312 | 3 | 230836.87 | 53.1 |
| 532 | TEKKALI | TALTIRI JAGADHEESH | 4591335 | 2 | 190575.47 | 41.6 |
| 533 | TEKKALI | YENDA SUDARSANARAO | 4592632 | 1 | 88427.23 | 22.6 |
| 534 | BOBBILI | ALUBILLI UMA MAHESH | 7795317 | 1 | 231011.4 | 46.72 |
| 535 | BOBBILI | BANTUPALLI ESWARA RAO | 7797594 | 2 | 678980.37 | 139.59 |
| 536 | BOBBILI | KUPPA TEJAKUMAR | 4726618 | 1 | 38336.78 | 7.92 |
| 537 | BOBBILI | PENKI CHANTI | 4684229 | 2 | 1032120.7 | 209.59 |
| 538 | BOBBILI | SAI KUMAR PANTALA | 4740918 | 1 | 105538.96 | 33.5 |
| 539 | BOBBILI | VARADA SRINUVASARAO | 4685476 | 1 | 76765.44 | 16 |
| 540 | PARVATHIPURAM | BEHARA TRINATH | 7740782 | 2 | 650997.42 | 130.1 |
| 541 | PARVATHIPURAM | DVARAPUREDDI PAVANI KUMARI | 7800365 | 3 | 635072.79 | 130.1 |
| 542 | PARVATHIPURAM | GALAVILLI SIVA | 7770591 | 3 | 589276.35 | 119.1 |
| 543 | PARVATHIPURAM | GUNUPURU LAKSHMI | 4707452 | 4 | 2391289.58 | 488.5 |
| 544 | PARVATHIPURAM | KOMMOJU RAVIKANTH | 4738684 | 1 | 76702.45 | 19.7 |
| 545 | PARVATHIPURAM | KORADA SEKHAR | 7786643 | 1 | 146843.2 | 29.9 |
| 546 | PARVATHIPURAM | KUPPILI SANTOSH KUMAR | 7785003 | 4 | 344051.49 | 70.9 |
| 547 | PARVATHIPURAM | MENAKA RATHANA KUMARI | 4737448 | 1 | 75937.54 | 16 |
| 548 | PARVATHIPURAM | NANIBABU PONDURU | 4727279 | 3 | 569332.71 | 116.8 |
| 549 | PARVATHIPURAM | REVALLA JNANANANDAM | 7778056 | 2 | 135110.66 | 27.4 |
| 550 | PARVATHIPURAM | SIRA VENKATA LAXMI | 4705352 | 1 | 12696.35 | 2.7 |
| 551 | PARVATHIPURAM | UDDAVOLU CHANDRAKALA | 7829785 | 4 | 394288.98 | 94.8 |
| 552 | GAJAPATHINAGARAM | BUNGA GANESH | 4714316 | 2 | 429156.4 | 88.3 |
| 553 | GAJAPATHINAGARAM | DASARI SRINU | 4700365 | 4 | 107207.98 | 26.5 |
| 554 | GAJAPATHINAGARAM | GOVINDARAO TADDI | 7801166 | 3 | 378128.32 | 78.2 |
| 555 | GAJAPATHINAGARAM | LANKA SURESH | 7816625 | 1 | 74495.88 | 20.9 |
| 556 | GAJAPATHINAGARAM | MAJJI RAMAKRISHNA | 4699587 | 1 | 20549.74 | 4.3 |
| 557 | GAJAPATHINAGARAM | SINGARAPU DURGARAO | 7805360 | 1 | 13446.41 | 2.8 |
| 558 | GAJAPATHINAGARAM | TAMARANA SURESH | 4692611 | 1 | 13245.24 | 3.5 |
| 559 | NARASANNAPETA | BALAKA RAMU | 7807678 | 1 | 426754.32 | 90.25 |
| 560 | NARASANNAPETA | GANGU KRISHNARAO | 7812062 | 1 | 481950.32 | 120.3 |
| 561 | NARASANNAPETA | RONANKI ESWARARAO | 7799432 | 3 | 248730.62 | 51.15 |
| 562 | NARASANNAPETA | SADHU YARRAMNAIDU | 4715263 | 1 | 121396.22 | 25 |
| 563 | ARASAVILLI ROAD | DADI VINOD KUMAR | 4590605 | 2 | 87787.22 | 17.95 |
| 564 | ARASAVILLI ROAD | GUNTA CHAKRADHAR | 7809439 | 1 | 448909.23 | 95 |
| 565 | ARASAVILLI ROAD | GURUVU ADINARAYANA | 7773979 | 2 | 127623.55 | 26.33 |
| 566 | ARASAVILLI ROAD | KUNAPU SANYASIRAO | 4704141 | 1 | 160268.34 | 32.26 |
| 567 | ARASAVILLI ROAD | KUNCHALA SANTOSH | 4638841 | 5 | 356891.78 | 73.2 |
| 568 | ARASAVILLI ROAD | MENDA ROHINI | 7810498 | 1 | 15097.27 | 3.14 |
| 569 | ARASAVILLI ROAD | PAIDI RAVIKUMAR | 7210554 | 2 | 804710.31 | 163.48 |
| 570 | ARASAVILLI ROAD | PAIDI HARI KRISHNA | 4734522 | 3 | 708982.03 | 156.54 |
| 571 | ARASAVILLI ROAD | SANA HEMANTH KUMAR | 4607637 | 1 | 54195.99 | 11.01 |
| 572 | ARASAVILLI ROAD | SEERA RAVI | 7704667 | 2 | 63465.57 | 14.41 |
| 573 | ARASAVILLI ROAD | SIMMA SITARAM | 7797964 | 4 | 749206.55 | 151.91 |
| 574 | ARASAVILLI ROAD | VEERAVARAPU SATTIRAJU | 7793785 | 1 | 59293.17 | 12.1 |
| 575 | PALASA | BALAKA RAMU | 7807678 | 2 | 1055608.26 | 218.8 |
| 576 | PALASA | BODDUPALLI KALYANI | 4562032 | 1 | 187538.89 | 37.9 |
| 577 | PALASA | DASARADHA RAO PATNANA | 7800662 | 2 | 464001.18 | 94.2 |
| 578 | PALASA | DASARI NETHAJI | 4690061 | 2 | 49025.24 | 11.3 |
| 579 | PALASA | DIVAKAR NAIKO | 7795133 | 2 | 316801.9 | 66 |
| 580 | PALASA | DOKKARA RAMESHKUMAR | 4686267 | 3 | 211502.34 | 44.5 |
| 581 | PALASA | GANESH CHANDRA PATNAIK | 7741214 | 4 | 931267.87 | 190 |
| 582 | PALASA | GUNTA CHAKRADHAR | 7809439 | 2 | 113559.08 | 28.9 |
| 583 | PALASA | KONCHADA ANANDA RAO | 4387340 | 2 | 132328.77 | 27.3 |
| 584 | PALASA | KOPPALA UDAYA | 7784728 | 2 | 296147.57 | 59.5 |
| 585 | PALASA | LOKANADHAM SARAT KUMAR | 7624241 | 1 | 71977.02 | 14.6 |
| 586 | PALASA | PASUPUEDDY RAVIKANTH | 4748811 | 1 | 45599.86 | 16.3 |
| 587 | PALASA | Yavvari Karthik | 4624632 | 2 | 302091.62 | 67.8 |
| 588 | GARA | Katakana Raj Kumar | 4590951 | 3 | 162594.16 | 35.9 |
| 589 | ETCHERLA | PATNALA CHANDRASHEKHAR | 4679917 | 1 | 63190.64 | 12.9 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

SRIKAKULAM | 06 MAY 2024

# పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయ సమాధి చేయాలి

- మల్లయ్యకొండను కరిగించేశారు - భూచట్టాన్ని రద్దు చేస్తా
- ప్రజాగళం అంగళ్లు సభలో చంద్రబాబునాయుడు

**కురబలకోట, మే 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సైకో జగన్‌ను, జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయ సమాధి చేయాల్సిన సమయం వచ్చిందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళు బస్టాండులో ఆదివారం ప్రజాగళం ఎన్నికల ప్రచారసభలో ఆయన బిజెపి ఎంపి అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డితో కలసి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అందరికి భయాందోళనలు కలిగించే భూ చట్టాన్ని రద్దు చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో ఒక్క అవకాశం ఇస్తే నియంతలా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేశావని జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు మధ్య సిఎం ఓ ట్రస్టీ మాత్రమే నియంతలా వ్యవహరించి ప్రజల హక్కులను హరించేశావని ఆరోపించారు. రాష్ట్రంలో ఇడుపుల పాయ, లేపాక్షి, నాలెడ్జ్‌హబ్, కాకినాడ తదితర ప్రాంతాల్లో వేలాది ఎకరాలు కబ్జాకు పాల్పడి హస్తగతం చేసుకొన్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే తిరిగి స్వాధీనంచేసుకొంటామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని మద్యం, ఎర్రచందనం, గంజాయి, మైనింగ్ తదితర వనాలను దోచుకొని జిల్లా మంత్రి పెద్దిరెడ్డి, ముఖ్యమంత్రి జగన్ వాటాలు పంచుకొన్నారని ఆరోపించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో భూకబ్జాలు, ఇసుక అక్రమ రవాణా వైసిపి మూకల అల్లర్లు, దౌర్జన్యాలతో జరగనున్న ఈ ఎన్నికల్లో ప్రజలను భయాభ్రాంతులకు గురిచేసి ఓటుహక్కుకు ప్రజలను దూరం చేయాలన్న వైసిపి కుతంత్రాలకు ఈసి ప్రతి పోలింగ్ బూతుల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. బాబాయ్ వివేకానందరెడ్డి హత్యకేసును



ఇంతవరకు తేల్చలేదని దుయ్యబట్టారు. ఎర్రచందన స్మగ్లర్లకు టికెట్టు ఇచ్చిన ఘనత వైసిపికే దక్కిందన్నారు. కడప జిల్లాలోని గండికోట నుంచి హంద్రీనీవాకు సమాంతర కాలువ పని కాంట్రాక్టు కోసం పేదల భూములు లాక్కొన్నారని ఆక్షేపణ కోసం అంగళ్ళుకు వస్తే నాపై దాడికి పాల్పడి 600మంది కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. తాను పదే పదే అంగళ్ళుకు వస్తానని అడ్డు వస్తే సైకిల్‌తో తొక్కిస్తానని స్పష్టం చేశారు. వైసిపి కబంధ హస్తాల్లో బలిపశువులు కావద్దని వారిని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని చంద్రబాబు తెలిపారు. ఈ సభలో రాజంపేట బిజెపి అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డిలు పాల్గొని ప్రసంగించారు.

# దుర్గమ్మ సేవలో సీనియర్ పోలీస్ అధికారి క్రాంతిరాణా టాటా



క్రాంతిరాణా టాటా దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 5, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మను సీనియర్ పోలీస్ అధికారి క్రాంతిరాణా టాటా సతీ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలం దించారు.

**- భక్తుల విరాళాలు:** దుర్గమ్మ ఆలయ బంగారు తాపడానికి డోనర్‌సెల్‌కు ఆదివారం విజయవాడకు చెందిన యార్లగడ్డ లక్ష్మీ చారుమతి, కుటుంబ రాజేశ్వరరావులు రు.1లక్ష విరాళాన్ని అందించారు. అలాగే నిత్యాన్నదా పథకానికి విజయవాడకు చెందిన ఎస్‌బివి రామగుప్త, ఆయన కుటుంబసభ్యులు రు.1,001,116ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

**- సూర్యోపాసనతో లోకసంక్షేమం:** దుర్గమ్మ ఆలయంలో లోకసంక్షేమార్థం సూర్యోపాసన పూజలు ఆదివారం నిర్వహించారు. అరుణ పారాయణ, ఆదిత్యహృదయం పఠిస్తూ ద్వాదశాదిత్య పూజలను నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**- భక్తుల రద్దీ:** దుర్గమ్మదర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిత్యోత్సవాలైన ఖడ్గమాలార్చన, సుప్రభాతం, శాంతికళ్యాణం, శ్రీచక్రనవ ణార్చన, లక్షకుంకుమార్చన, చండీహోమం లలో పాల్గొన్నారు.

**- అలరించిన ధర్మపథం:** కళాశ్రీ డాన్స్ అకాడమి కి చెందిన కూచిపూడి నృత్యకారులు దుర్గమ్మను నృత్యశౌరభాలతో అలరించారు. మహాగణపతి, శరణం భవ, విన్నపాలు, భావములోన, భో శంభో, భరతవేదముల, కొండలలో నెలకొన్న, దేవిశృతి, ముద్దుగారే యశోద, అకిలాండేశ్వరి అంటూ సాగిన కీర్తనలకు అద్భుతనృత్య విన్యాసంతో వీక్షలకులను అలరించారు.

# ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రజలదే

- ముస్లిం మైనార్టీ రిజర్వేషన్లకు తెలుగుదేశం పార్టీ హామీ
- మన భూములపై హక్కు లేకుండా చేయాలని జగన్ కుట్ర
- అనంతపురం ప్రజాగళంలో చంద్రబాబునాయుడు

**అనంతపురం అర్బన్, మే 05 ప్రభాతవార్త** రాష్ట్రంలో వచ్చేది ఎన్‌డిఏ ప్రభుత్వమేనని కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలందరూ కూటమి అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ప్రజలనుద్దేసించి మాట్లాడుతూ రా ష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలను సర్వనాశనం చేసిన ఘనత సైకో జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. కావున ప్రజలు అభివృద్ధి దిశగా అడుగులు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. దుర్మార్గుడు జగన్‌రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపాలని కోరారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేశాడన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆరోపించారు. ఎన్నికల తరువాత కేంద్ర సహకారంతో అమరావతిని రాజధానిగా చేసి రాష్ట్రాన్ని నెంబర్ 1 గా నిలబెట్టే బాధ్యత నాదన్నారు. ప్రజల జీవనాడి అయిన పోలవరాన్ని విధ్వంసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం పూర్తి చేసే బాధ్యత నాదన్నారు. అనంతపురం జిల్లాలో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశాడా అని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి పేదరికం లేకుండా చేయడమే తన ధ్యేయమన్నారు. డ్వాక్రా సంఘాలకు పది లక్షల రుణాలందించి లక్షాధికారులను చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. మొదటి సంతకం మెగా డిఎస్సీపై చేస్తామని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లాను హార్టీకల్చర్ హబ్‌గా మార్చి రైతాంగాన్ని పరుగులు పెట్టించే బాధ్యత నాదేనన్నారు.

కావున రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించే బాధ్యత తీసుకోవాలని సభాముఖంగా కోరారు. రాష్ట్రానికి పట్టిన శని మే 13వ తేదీతో తొలగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టే వరకూ విశ్రమించనన్నారు.

ప్రజాగళం సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎంఎల్‌ఏ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం మాజీ ఎంఎల్‌ఏ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జనసేన జిల్లా అధ్యక్షుడు టి,సి.వరుణ్, జిల్లా బిజెపి అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, తదితర తెలుగుదేశం, జనసేన, బిజెపి అగ్రనేతలు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అనంతపురం డిఎస్పీపై బదిలీ వేటు

- యాక్షన్ కమిషన్‌పై విమర్శలు - 2 కోట్లు టిడిపి అభ్యర్థి నుంచి పట్టుకున్నందుకే బహుమానమా?

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం అర్బన్ డిఎస్పీ జి.వీర రాఘవరెడ్డిపై ఎలెక్షన్ కమీషన్ బదిలీ వేటు వేయడం విమర్శలకు తావిస్తోంది, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, డిఎస్పీగా ఆయా స్థానాల్లో గతంలో చక్కని విదులను నీతి నిజాయితీతో నిర్వహించి మంచి పేరు సంపాదించుకున్నారు. శాంతి భద్రతలను ప రిరక్షించడంలో డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డికి మంచి గుర్తింపు వుంది. ఈ నేపథ్యంలో ఆదివారం డిఎస్పీ వీరరాఘవరెడ్డిని బదిలీ చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవడం ప్రజల్లో విమర్శలకు తావిస్తోంది. ఇటీవల ఒక టిడిపి అభ్యర్థికి సంబంధించి దాదాపు రెండు కోట్ల రూపాయలను ప్రత్యేక వాహనాల్లో తరలిస్తుంటే అనంతపురం డిఎస్పీ వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి డబ్బు పట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సంఘటన రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఇటీవల అనంత పురం పట్టణంలో ఒ వైసీపీ నాయకునిపై టిడిపి వర్గీయులు అందరూ చూస్తుండగానే హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనను పురస్కరించుకొని అనంతపురం నగరంలో శాంతి భద్రతలను కాపాడేందుకు, ఈ హత్యాయత్నం సంఘటనకు బాధ్యులైనవారిపై డిఎస్పీ వీరరాఘవరెడ్డి నేతృత్వంలో పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకొని ఈ సంఘటనలను దృష్టిలో ఉంచుకొనితెలుగుదేశం, సిపిఐ నాయకులు వేర్వేరుగా కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. డిఎస్పీ వీర రాఘవరెడ్డిని బదిలీ చేయాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో అనంతపురం డిఎస్పీ వీర రాఘవరెడ్డి, రాజచోటి డిఎస్పీ మహబూబ్‌ను ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆదివారం ఆదేశాలివ్వడం చర్చనీయాంశంగా మారింది, మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్న డిఎస్పీ వీర రాఘవరెడ్డిని బదిలీ చేయడం ఏమిటని అది ఎంతవరకూ సమంజసమని సామాన ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును తిరస్కరించరాదు

స్పాట్‌లోనే ఫార్మ్ 12ను స్వీకరించి ఓటు హక్కును కల్పించండి

జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

**సచివాలయం. మే 5. ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, స్పాట్‌లోనే ఫార్మ్ 12ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటు హక్కును కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న కొందరు ఓటర్లు ఫారం 12ను సకాలంలో సమర్పించలేకపోవడం వల్ల తమ ఓటును వినియోగించుకోలేక పోతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగి, ఓటరు ఓటు హక్కును తిరస్కరించరాదన్నారు. అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1మే 2024 లోపు ఫారమ్ 12ను సమర్పించలేకపోతే ఏ ఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో, ఆ ఆర్వోకు ఫార్మ్ 12 సమర్పించేందుకు మరియు ఆ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకొనేందుకు అనుమతించాలని ఆయన ఆదేశించారు.

ఈ నెల 7 మరియు 8 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆ ఫెసిలిటేషన్ కేంద్రాలు పని చేస్తాయన్నారు. ఉద్యోగులకు

మంజూరు చేసిన స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను సద్వినియోగం చేసుకుంటూ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ ఓటు హక్కు అవకాశాన్ని వినియోగించు కోవచ్చునన్నారు.

# 'జగ్గయ్యపేట' గెలుపెవరిదో సుస్పష్టంగా తెలిసిపోతోంది

**జగ్గయ్యపేట, మే 5, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాలకు సింహద్వారంగా, తెలంగాణా నుండి ఆంధ్రా ప్రవేశానికి 12 సరిహద్దులు కలిగివున్న ఎన్‌టిఆర్ జిల్లా 'జగ్గయ్యపేట' నియోజకవర్గంలో ఎన్నికలవేడి రోహిణీకార్తె ఎండవేడిని మించి సెగపెడుతోంది. ఎప్పటిలాగే ఈదఫా నాల్గవ సారి కూడా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ నుండి సిట్టింగ్ ఎంఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, తెలుగుదేశం పార్టీ నుండి టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రధాన అభ్యర్థులుగా మళ్ళీ తలపడుతున్నారు. అయితే 2019 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధిస్తారని గంపెడాశపెట్టుకున్న తెలుగుదేశం పార్టీ తాతయ్యకు ఓటమి తప్పలేదు. వరుసగా 1999, 2004 ఎన్నికల్లో విజయం సాధించిన సామినేని ఉదయభాను కూడా 2009లో హ్యాట్రిక్ విజయం సాధిస్తారే ఆశలకు నాడు తెలుగుదేశం పార్టీ గండి కొట్టింది. అలాగే చరిత్ర పునరావృతం అయినట్లు 2009, 2014 ఎన్నికల్లో విజయం సాధించిన టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ 2019లో పరాజయం చెందారు. ప్రస్తుతం 70+ వయసులోవున్న ఉదయభాను, అలాగే 60+లోవున్న రాజగోపాల్ ఈఎన్నికలను తమ ఉనికికి అత్యంత ప్రతిష్టాత్మకంగా, గెలుపు తప్పనిసరిగా పరిగణించారు. మండుటెండలను ఖాతరు చేయకుండా కాళ్ళకు చక్రాలు కట్టుకుని తిరిగిన చందాన నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట పట్టణం, మండలం, వత్సవాయి మండలం, పెనుగంచిప్రోలు మండలం, నందిగామ మండల పరిధిలోని ఏటిపట్టె 10 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంచేశారు. పలు గ్రామాల్లో ప్యాకేజ్‌స్టార్స్ తమ ప్రాభవాన్ని సొమ్ముచేసుకుంటున్న వైనాల గురించి ఆయా గ్రామాల్లో రచ్చబండ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గ్రామస్థాయి నాయకుల అనుయాయుల ఓట్ల కోసం ఈవిధమైన ఎన్నికల అనుబంధాల విషయాలు బహిరంగ రహస్యాలే. తాను చేసిన అభివృద్ధిని, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను చూసి ఓట్లు వేయండి అంటూ వైఎస్‌ఆర్‌సిపి అభ్యర్థి ఉదయభాను సవాల్ చేస్తూ తన అనుభవాలతో కూడిన రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొనేందుకు తంటాలు పడుతున్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా రంగంలోవున్న శ్రీరాం రాజగోపాల్ చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు, తాను దశాబ్దకాలంలో ఎంఎల్‌ఏగా ఉండగా చేపట్టిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల గురించి ప్రజల మన్ననలతో ఓట్లు సాధించేందుకు మల్లగుల్లాలు పడుతున్నారు. అయితే టిడిపిలో ఒక వర్గంలో నెలకున్న ఆధిపత్య ధోరణి రాజగోపాల్‌కు ప్రతికూలంగా పరిణమిస్తుందనే భావన వైఎస్‌ఆర్‌సిపి వారికి కొంత ఊరట కలిగిస్తున్నట్లు నాయకులు, కార్యకర్తల మధ్య అక్కడక్కడ వ్యక్తమవుతోంది. ఈవిషయాన్ని అసలు పరిగణలోకి తీసుకునే అవసరమే లేదన్న అభిప్రాయం టిడిపిలోని పలువురు రాజగోపాల్ అనుయాయులతోపాటు రాజగోపాల్ సోదరుల నుండి వ్యక్తం అవుతుంది. ఓటమికి దారితీసే అవకాశాలున్నాయనే అస్పష్ట సమాచారం కొంత కలవరపెడుతుండగా ఈలోటును ఓటుకు నోటు పరిష్కరిస్తుందనే అభిప్రాయాలకు మొగ్గుచూపుతూ ఆదిశగా కూడా రెండు ప్రధాన పార్టీలు రాజకీయ వ్యూహాలు పన్నినట్లు సమాచారం. ఎత్తుకు పైఎత్తులు రెండు ప్రధాన శిబిరాల్లో కొనసాగుతులు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే దిశగా కసరత్తు కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియాను కూడా ఈదఫా ప్రధాన పార్టీలు పోటాపోటీగా వినియోగించుకుంటున్నాయి. తెలుగుదేశం పార్టీ విజయం ఇరువురు అగ్రనాయకుల ప్రాభవానికి దోహదపడనుండగా, వైఎస్‌ఆర్‌సిపికి భవిష్యత్ ఉనికిని కాపాడుకునేందుకు అత్యావశ్యకమైవుంది. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ల పోలింగ్ శనివారం ప్రారంభం కాగా ప్రధాన పార్టీలు నజరానాలను అందజేసినట్లు ఆ ఉద్యోగుల ద్వారానే తెలుస్తోంది.



శ్రీరాం రాజగోపాల్
(తెలుగుదేశంపార్టీ)



సామినేని ఉదయభాను
(వైఎస్‌ఆర్‌సిపి)

ఈనేపథ్యంలో గెలుపు ఎవరిని వరిస్తుందనేది స్పష్టంగా తెలుస్తోందని పరిశీలకులు అంటున్నారు. అయితే ఆ రహస్యం ఏమిటనేది బహిరంగంగా వ్యక్తంచేయటం నియమ, నిబంధనలకు వ్యతిరేకం కాబట్టి నోటిని కుట్టేసుకుంటూ చెవులతో ఆలకించటమే శ్రేయస్కరమనే అభిప్రాయాలు విన్పిస్తున్నాయి మరి ! రెండువేల సంవత్సరాల చారిత్రక ప్రాభవం కలిగివున్న జగ్గయ్యపేటకు గెలిచిన వారు గెలుస్తూ, ఓడిన వారు ఓడుతూ వెళ్తున్నారేగాని ఈతరంలోని యువనేతలకు మాత్రం ప్రధాన పార్టీలు టిక్కెట్ల కేటాయింపుల్లో అవకాశాలు ఇవ్వటంలేదు.

# తిరుమల సమాచారం

## రూ.38లక్షలు విరాళంతో ఒకరోజు అన్నప్రసాద వితరణకు అవకాశం

- దాతలు స్వయంగా లేదా పేరున వడ్డింపు



**తిరుమల,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు. తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలోనూ టిటిడి అన్నప్రసాదం ఉచితంగా వితరణ జరుగుతోంది. తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసం, విష్ణునివాసం కాంప్లెక్స్‌లు, రుయా, స్విమ్స్ ఆస్పత్రి, మెటర్నటీ, బర్డ్, ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు సదుపాయం ఉంది.

**- తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

## శ్రీవారి దర్శనంతో అంతా శుభమే

- మాజీ సిఇసి గోపాలస్వామి





**తిరుమల,మూ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో ఉత్సాహంగా ఉందని మాజీ కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలస్వామి, డిఆర్‌డిఒ ఛైర్మన్ వెంకట్‌కామత్ తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబసభ్యులతో,అనుచరులతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కారు. అనంతరం మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా - రిలయన్స్‌సిఇఓ ప్రసాద్





**తిరుమల, మే 5ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామివారి దీవెనలు అందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం, రిలయన్స్ సంస్థ సిఇఓ పిఎంఎస్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి సాంప్రదాయదుస్తుల్లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధి కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేసవిసెలవులు.. వారాంతం కొండ కిటకిట - వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు



**తిరుమల,మే 5 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ఆరంభం..ఆపై వారాంతం కావడంతో ఆదివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయం వేళ వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. సాధారణ సర్వదర్శనం కోసం 20గంటలు సమయం పడుతోంది. టైమ్‌స్లాట్ సర్వదర్శనం కోసం 4గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు 4గంటలు సమయం కేటాయిస్తున్నారు. వేసవిరద్దీని ముందే ఊహించిన టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు.

తమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకొం టున్నారు. కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 6 మే, 2024 

## వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట

**పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్**



11లో

## అభివృద్ధిని చూసి ఆదరించండి

**54వ వార్డు 3స్టార్ వాకర్స్ క్లబ్ ప్రచారంలో కె కె రాజు**



11లో

## 6న దేశ ప్రధాని బహిరంగ సభ

**ప్రధాని సభకు ముమ్మర ఏర్పాట్లు**



విశాఖపట్నం,మే 5 ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం దేశ ప్రధాని నరేంద్రమోడీ రెండోవిడత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 6న కాశిం కోట మండలంలోని ఉగ్గినపాలెం జాతీయ రహదారి ప్రక్కన బహిరంగ సభలో పాల్గొంటారు. కూటమి బీజేపీ అనకాపల్లి అభ్యర్థి సీఎం రమేష్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు తరుపున ప్రచారం చేయ నున్నారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ సభ కు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు ఐదువేల మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం చేశారు. అణువణువు గాలింపు చేపడు తున్నారు. సభాస్థలం సమీపంలో మూడు హెలీ ప్యాడ్‌లను ఏర్పాటు చేశారు. సుమారు 50 వేల మంది అభిమానులు పాల్గోనేలా ఏర్పాట్లు చేస్తూన్నారు. సాయంత్రం కావడంతో పెద్ద మిగతా 11లో

## ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున పిలుపు**



11లో



## కొత్తపల్లి గీతక్క..రూటే సెపరేటు!

**ఆమె గెలుపే గిరిజనుల అభిమతం**
**-థింసా వేసిన.. డ్యాన్సు చేసిన.. పాటలు హైలెస్సా.. మహిళల ఉపాధి కోసమే బౌన్సర్లు మోడిగీసిన గీత శిరోధార్యం**





12లో



## జోరు ప్రచారంతో దూసుకుపోతున్న కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్



11లో

## కష్టం అంటే చాలు- మీ కోసం నిలబడే బిడ్డనవుతా : అవంతి



8లో

## అదీప్‌రాజ్ గెలుపు నల్లేరు మీద నడకే..



11లో

**గతంలో ఆయన చేసిన అభివృద్ధే ఆయనను గెలిపిస్తుంది**
**-ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైతం ఆయన సేవలు గుర్తించారు**
**- ప్రచారంలో కూడా దూసుకుపోతున్న అదీప్‌రాజ్**



## దక్షిణ నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకున్న వంశీకృష్ణ శ్రీనివాస్



11లో

## అనితమ్మను గెలిపించండి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్



12లో

## సీఎంగా జూన్ 9న చంద్రబాబు ప్రమాణస్వీకారం

**రాష్ట్రంలో 160, ఉత్తరాంధ్రలో 30కి పైగా సీట్లు గెలుచుకుంటాం - అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థిపై దాడి చేసి విష సంస్కృతికి తెర తీశారు - గంటా శ్రీనివాసరావు**



11లో

## పల్లాతోనే గాజువాక భవిష్యత్

**యువశక్తి సభకు పోటెత్తిన యువత - పల్లా వెంటే మేము సైతం అంటూ స్పష్టత - దేశ భవిష్యత్తు యవతపైనే ఆధారపడి ఉంది -స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం.. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం - గాజువాక కూటమి అభ్యర్థి పల్లా**



11లో

## ఎలమంచిలిలో కాపు ఆత్మీయ సమావేశం




11లో

## దొంగలు బెండు తీశారు

12లో

**49 కేసుల్లో 66 మంది నేరస్తులు అరెస్ట్ - రూ. 37,63,170లు సొత్తున స్వాధీనం - చాట్‌బాట్, సీఈఆర్‌ల ద్వారా 351 సెల్ ఫోన్లను రికవరీ - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జాయింట్ సీపీ ఫకీరప్ప**

## విశాఖను ఆర్థిక నగరాల సరసన చేర్చేందుకు కృషి చేస్తాను

**విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్**



11లో

**నర్సీపట్నం-మాకవరపాలెం అయ్యన్న బస్సులో ప్రయాణం**
**వినూత్నత రీతిలో ప్రత్యేక ఆకర్షణ నిలిచిన ప్రచారం** 11లో

## కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ ఎన్నికల ప్రచారం



యలమంచిలి, మే 5, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలోని ఎస్సీ జడ్ కాలనీ దిబ్బపాలెం పంచాయితీలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అఖండ స్వాగతం పలికారు భారీ జన సందోహం మధ్య ర్యాలీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ రాజాన సన్యాసినాయుడు పాల్గొన్నారు. సుమారు 21 శివారు గ్రామాలతో కలిసిన దిబ్బపాలెం పంచాయితీ వ్యాప్తంగా ప్రచారం ప్రతి గ్రామంలో తిరుగుతూ ఆయా గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకున్నారు ప్రచారం అనంతరం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో గ్లాసు గుర్తు కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ జెడ్ కాలనీ పూర్తి అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా అసెంబ్లీ అభ్యర్థిగా సుందరపు విజయకుమార్ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని, పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ కమలం గుర్తుపై ఓటు వేయాలని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు శ్రేణులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి యువి రమణమూర్తి రాజు చేనేత ఆత్మీయ సమావేశం

యలమంచిలి, మే 5, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో చేనేత ఆత్మీయ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి యూవి రమణమూర్తి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలిచిందని వారికి అభివృద్ధి సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇవన్నీ తిరిగి సంక్షేమం దిశగా చేనేత సంఘం ముందుకు సాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేగా తాను ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా బూడి ముత్యాల నాయుడు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతినిధులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్య దొర, ఉత్తరాంధ్ర చేనేత విభాగ కో-ఆర్డినేటర్ సూరిశెట్టి సూరిబాబు కొత్తపేట గ్రామ సర్పంచ్ వానపల్లి వెంకట అరుణకుమార్, అనకాపల్లి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మాదెం సూర్య అప్పారావు, అఖిలభారత పద్మశాలీల సంఘం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు 4 మండలాల చేనేత విభాగ కార్యదర్శి పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశం

యలమంచిలి, మే 5, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలోని స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో తూర్పు కాపు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి పార్లమెంట్ కూటమి అభ్యర్థి సీఎం రమేష్ యలమంచిలి అసెంబ్లీ కూటమి జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ పారిశ్రామికలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేదిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేడు అనకాపల్లి జిల్లా కసింకోట మండలం తాళ్లపాలెం వద్ద జరిగే ప్రధాని మోదీ సభకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఈ సభలో ప్రధానమంత్రి మోదీ, తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొంటున్నారని తెలిపారు. అనకాపల్లి ఎంపీ సీటు జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ చిరంజీవి చంద్రబాబు వల్లే దక్కిందని దానికి అనుగుణంగానే జిల్లాలోని అసెంబ్లీ స్థానాలు కూడా గెలిపించుకుంటామని తెలిపారు మీరంతా తప్పకుండా మీ ఓటుతో పాటు మీకు తెలిసిన వారితో కూడా అనకాపల్లి ఎంపీగా కమలం గుర్తుపై యలమంచిలి అసెంబ్లీకి సుందరపు విజయ కుమార్ గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మీతో పాటు మీ చుట్టుపక్కల ఉన్న వారికి కూడా తెలిపి ఓట్లు వేసే విధంగా కృషి చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని నేను ఇదే సభాముఖంగా తెలియజేస్తున్నానని రానున్న రోజుల్లో వారికి తగిన గుణపాఠం తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అప్పారావు కార్యదర్శి ముదుపల్లి సన్యాసిరావు శ్రీనివాసరావు ఉమ్మడి పార్టీ నాయకులు కొటారు సాంబ ద్వారపురెడ్డి బాబ్జి గొర్లి నానాజీ జేపిపోతుల అప్పారావు బొడ్డు శ్రీను, నక్క శివ శంకర్ కరణం శ్రీహరి అన్నం బాబ్జి శేషగిరి కొటారి నరేష్ గుర్రాల శేఖర్ గంధం శివ తూర్పు కాపు ప్రతినిధులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం

యలమంచిలి, మే 5, ప్రభాతవార్త



నియోజకవర్గస్థాయి ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం లైను కొత్తూరు ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఎన్డీఏ కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పులపర్తి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా ఏటికొప్పాక బండి మాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సుందరీకరణ చేయాలని అలాగే పలుపర్తి జంక్షన్ వద్ద బస్సు షెల్టర్ను ఏర్పాటు చేయాలని దీనివల్ల చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఎంతోమంది చెట్ల కింద ఎండలోని నిలబడే పరిస్థితి ఉందని బస్సు షెల్టర్ ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగంగా ఉంటుందని అన్నారు. యలమంచిలి పట్టణంలోని పాత జాతీయ రహదారి ఎన్నో సంవత్సరాలు నుండి అలాగే ఉందని దాన్ని అభివృద్ధి చెయ్యాలని ప్రధానంగా యలమంచిలి పట్టణంలోని ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని దీని ద్వారా ఎంతో మందికి వైద్యం అందుతుందని ఆసుపత్రి నిర్మించారని కానీ అందులో సరియైన వసతులు లేవని తెలిపారు. అచ్యుతాపురం జంక్షన్ నుండి ఎస్సీ జెడ్ వెళ్లే మార్గంలోని ఇంకా అభివృద్ధి జరగాలని జంక్షన్ ను మరింత విస్తరించాలని కోరారు. ప్రధానంగా చెట్లను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని ఎలమంచిలి పట్టణంలోని స్పోర్ట్స్ కాంప్లెక్సను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కూటమి అసెంబ్లీ జనసేన అభ్యర్థి సుందర విజయకుమార్ మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలు వల్ల తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని గత 13సం.ల నుండి ప్రజల పక్షాన పోరాడని ప్రతి ఒక్కరూ తాను పేరుతో పలకరిస్తానని అలాంటిదే నాకు అవకాశం ఇస్తే తప్పకుండా మీ అందరూ చెప్పిన విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని మాటిచ్చారు. తాను ప్రతి విషయాన్ని కులం క్యాస్షన్‌గా తెలుసుకున్నానని తప్పకుండా ఎలమంచి నియోజక వర్గాన్ని నాలుగు మండలాలను అభివృద్ధి పనులను చేసి ముందుకు తీసుకువెళ్తానని మాటిచ్చారు. తెలుగుదేశం నాయకులు కొలుకులూరి విజయబాబు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు రాజు, రాజానా నారాయణమ్మ, లవుడు లోవరాజు కాండ్రకోట చిరంజీవి, నాలుగు మండలాల నుండి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పల్లా...భరత్‌లకు మద్దతుగా క్షత్రియులు

### ఆటోనగర్ గ్రీన్ సిటీలో క్షత్రియ ఆత్మీయ సమావేశం -క్షత్రియ వర్గానికి తగిన ప్రాధాన్యత -కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీభరత్, పల్లా

గాజువాక, మే 5, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రయోజనాలు, పిల్లల భవిష్యత్‌ను కోరుకునే ప్రతి ఒక్కరూ ఈసారి ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని కూటమి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. ఆదివారం గాజువాక ఆటోనగర్ గ్రీన్ సిటీ లో తెదేపా జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్షత్రియ ఆత్మీయ సమావేశంలో జనసేన, బీజేపీ, తెదేపా విశాఖ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్,గాజువాక అసెంబ్లీ పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా క్ష్యత్రియ వర్గ ప్రతినిధులు కూటమి అభ్యర్థులు భరత్, పల్లాలను స్వాగతిస్తూ వారిని ఘనంగా సత్కరించి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. కూటమి విజయంతోనే అన్నివర్గాలకు మేలు అని అన్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులు భరత్, పల్లా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో సామాజిక వర్గాలకు న్యాయం జరగలేదని అన్నారు. సంక్షేమం అంటూనే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసారని అటువంటి పాలన మాకొద్దు అంటూ ప్రజలు చీదరించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా,సామర్థ్యం ఉన్న నేత చంద్రబాబు ఒక్కరేనని అన్నారు. కేంద్రం నుంచి కావాల్సిన సహకరాన్ని తీసుకొని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. క్షత్రియులంతా ఏకతాటిపైకి వచ్చి ఇలా మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు. కూటమి విజయంలో ముఖ్య పాత్ర పోషించాలని సైకిల్ గుర్తు పై ఓటు వేసి రాష్ట్రం నుంచి వైకాపాను తరిమి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ వర్గ ప్రతినిధులు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దేనం కొండ కృష్ణంరాజు, సాగి విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజు, భాస్కరరాజు, దంతులూరి సుబ్బరాజు పాల్గొన్నారు.

## రెండవ రోజు 288 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ : రిటర్నింగ్ అధికారి వి.అభిషేక్

అరకులోయ, మే 5, ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ రోజు 288 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకున్నారని అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగు ప్రక్రియను రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీఓ స్వయంగా దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఆదివారం స్థానిక కంఠభౌంసుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 288 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను నిర్వహించారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన 267 మంది, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి 12 మంది, ఇతర జిల్లాల నుంచి 9 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. రెండు రోజుల్లో 413 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొన్నారని చెప్పారు. ఈ నెల 8వ తేదీ వరకు అరకు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికలు విధులు నిర్వర్తించే ఇతర జిల్లాల కు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా బ్యాలెట్ ఓటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఎనిమిదవ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉదయం 9గంటలకు ప్రారంభించి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 44 మంది హోమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. రంపచోడవరం, పాడేరు, అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వర రావు, ఐటీడీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనను అందించే వైపీసీకి ఓటు వేసి ఆశీర్వదించండి

### వైసిపి అరకు పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించండి : రాజ్యసభ సభ్యులు, రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి

అరకులోయ, మే 5, ప్రభాతవార్త



రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందిస్తున్న వైఎస్ ఆర్సిపి పార్టీకి ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజ్య సభ సభ్యులు, ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి కోరారు. ఆదివారం వైసిపి పార్టీ అరకు పార్లమెంట్ అభ్యర్థిని డాక్టర్ గుమ్మ తనుజా రాణి, అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం, పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, అరకు అసెంబ్లీ పరిశీలకురాలు శోభ హైమావతి దేవి, విశాఖ ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర స్థానిక ముఖ్య నాయకులతో కలిసి వైవి సుబ్బారెడ్డి రోడ్ షో నిర్వహించారు. ముందుగా అరకులోయ ప్రధాన ముఖ ద్వారం నుండి ప్రధాన రహదారి మీదుగా బైక్ ర్యాలీ, రోడ్ షోను నిర్వహించారు. అనంతరం స్థానిక వైయస్సార్ జంక్షన్ వద్ద వై వి సుబ్బారెడ్డి కొద్దిసేపు ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు నిరంతరం సంక్షేమ అందిస్తూ, అండగా ఉంటున్న వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని, ముఖ్యమంత్రిగా మరోసారి జగనన్నను ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని పేద ప్రజలందరూ నిత్యం ఆనందంగా ఉండాలని కాంక్షిస్తూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో జగనన్న సంక్షేమ పాలనను అందించారన్నారు. నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలును తీసుకువెళ్లారని, పింఛన్లు ఇంటి వద్దే తీసుకునేలా ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో మెరుగైన విద్యా, వైద్యం నంద్యాల చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ వైసీపీ పార్టీని ఆశీర్వదించి, పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి పేరుతో వస్తున్న వారిని నమ్మవద్దని, ప్రజల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ గుమ్మ తనుజరాణి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు శత శాతం అమలయ్యాయని అని చెప్పారు. మీ ఇంటి ఆడపడుచుగా తనను, అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం ను ఓటు ఆశీర్వదించాలని ఆమె కోరారు. గిరిజన అభివృద్ధికి జగనన్న పెద్దపేట వేస్తూ ప్రత్యేకంగా పథకాలను అమలుపరిచినట్లు ఆమె తెలియజేశారు. పార్టీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం మాట్లాడుతూ జగనన్న పేద ప్రజల కోసం నిరంతరం పాటు పడ్డారని, గిరిజన అభివృద్ధి కోసం పెద్దపేత వేశారని తెలిపారు. మరి కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి తమన అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, పేదలకు సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శోభ హైమావతి దేవి, కె భాగ్యలక్ష్మి, సుభద్రలు మాట్లాడుతూ ప్రస్తుత సంక్షేమ పథకాలు కొనసాగాలన్న, కొత్త పథకాలు అమలు కావాలన్నా మరోసారి జగనన్న ముఖ్యమంత్రిని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి పేరుతో వస్తున్న మూడు పార్టీలు గతంలో ప్రజలను మోసం చేశాయని, మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాగా వైసిపి పార్టీ నిర్వహించిన ర్యాలీ, రోడ్ షో కార్యక్రమాల్లో వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, మండల జడ్పిటిసి సభ్యురాలు రోషిని, ఎంపీపీ ఉషారాణి, ఆ పార్టీ అభిమానులు, ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జై జగన్, జై రేగం మత్స్యలింగం, జై తనుజా రాణి అంటూ నినదించారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సమక్షం లో నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ లో చేరారు. ఎం.వి.పి.కాలనీ లోని ఆయన నివాసంలో వీరం దరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించబోతోందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారని తెలిపారు. పార్టీ విజయానికి కష్టపడిన ప్రతి కార్యకర్తకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. పొట్నూరు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రఘుమజ్జి వెంకట్రావు, డ్వాక్రా లీడర్ కొవ్వాడ భారతి, సర్పంచ్‌గా పోటీ చేసిన రఘుమజ్జి అప్పలరాజు, రఘుమజ్జి బంగారు నాయుడు, అయినాడకు చెందిన పూసర్ల సూర్యనారాయణ, దువ్వు శంకర్, పినింటి రాజబాబు, నీలారి రమణ, దువ్వు శివ, పూసర్ల ఆదిబాబు, దువ్వు శ్రీను, నవీన్, పిన్నింటి జగదీష్, దువ్వు రాజు, అప్పలనాయుడు, అప్పలరాజు, పిన్నింటి భాను, ఈగల వాసు, దువ్వు మణికంఠ, ఎన్. ప్రకాష్, మధురవాడ ధర్మపురి కాలనీకి అధ్యక్షురాలు, జిల్లా వెలమ సంఘం నాయకురాలు అమ్మాజి, మాజీ ఎంపీపీ గోపీరాజు ఆధ్వర్యంలో పద్మనాభం విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు వేము అప్పలాచారి, ఉపాధ్యక్షుడు వేము ఈశ్వరరావు సహా 200 మంది సభ్యులు పార్టీలో చేరారు.

### 98 వార్డు నుంచి..

98 వార్డు కార్పొరేటర్ పిసిని వరహా నరసింహం ఆధ్వర్యంలో ఆదివారం పలువురు యువకులు టిడిపిలో చేరారు. వారికి పసుపు కండువాలు వేసి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో బంతి ఈశ్వరరెడ్డి, గనిరెడ్డి జ్ఞానేశ్వరరావు, నేమాలి లోకేష్, కాంద్రేగుల ఉమా మహేష్, దమ్ము అప్పలరాజు, చైతన్య రెడ్డి, గౌరి శంకర్, సుమంత్, సాయి కుమార్, గణేష్, సూరిబాబు, త్రినాథ్, బంతి చైతన్య, ఆర్.కుమార్, సీహెచ్.రాజు తదితరులు ఉన్నారు. భీమిలి టిడిపి ఇంచార్జ్ కోరాడ రాజబాబు కూడా పాల్గొన్నారు.

## ఎండాడ చర్చిలో గంటా రవితేజ

ఎండాడ, మే 5, ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ స్పీకర్ శామ్యూల్ కర్మోజీ ఆధ్వర్యంలో ఎండాడ సెంటర్ చర్చ్‌లో ఆదివారం క్రైస్తవుల సమావేశం జరిగింది. భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ పాల్గొన్నారు. భీమిలి ఎమ్మెల్యేగా 2014-19 మధ్యలో గంటా శ్రీనివాసరావు రూ.3,800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి ఎమ్మెల్యేగా మళ్లీ పోటీ చేస్తున్న గంటా శ్రీనివాస రావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడాలని కోరుకుంటూ చర్చిలో ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో చర్చి సభ్యుడు టీడీపీ నాయకుడు బలగ సుధాకర్ పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చాక రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తాం

### -సగరుల ఆత్మీయ సమావేశంలో పల్లా హామీ -వెనకబడిన వర్గాల కోసమే టీడీపీ బీసీ డిక్లరేషన్ -నామినేటెడ్ పదవులలో కూడా ప్రాధాన్యత కల్పిస్తాం : కూటమి అభ్యర్థి పల్లా

గాజువాక, మే 5,ప్రభాతవార్త



అన్ని రంగాలలో బాగా వెనకబడి ఉన్న సగరులను తెదేపా అధికారం లోకి వచ్చాక అన్నింటిలో ప్రాధాన్యత కల్పిస్తామని గాజువాక అసెంబ్లీ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. పాత గాజువాక పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన సగరుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావుతో కలిసి పల్లా పాల్గొన్నారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం నూకరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పల్లా మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే సగరులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ఇటీవల బీసీ డిక్లరేషన్ తీసుకు వచ్చిందని దీని వలన అనేక ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. రాజకీయ ప్రాధాన్యతతో పాటు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. బీసీ-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కుల దైవం భగీరధుడి విగ్ర హాన్ని ఏర్పాటు చేసి కుల గౌరవాన్ని మరింత పెంపొందిస్తామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సగరులంతా కుటుంబ సమేతంగా తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. నాయకులు నల్లారి సూర్యనారాయణ, సంఘం ప్రతినిధులు గండికోటి తాతారావు, నక్కా వెంకట రమణ, ములికి లోవబాబు, నక్కా పెంటయ్య, బద్దేటి అప్పలకొండ, రామకృష్ణ, గుర్రం రమణ పాల్గొన్నారు.

## అనితమ్మకు ఆ గ్రామంలో బ్రహ్మరథం..

### అడుగడుగున మహిళలు ఘన స్వాగతం... మీకు అండగా ఉంటాను ..ఎన్నికల ప్రచారంలో అనితమ్మ

నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త



అనితమ్మ వస్తుందంటే ఆ గ్రామంలో టీడీపీ శ్రేణులు అంతా దారి పొడుగునా స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున మహిళలు హారతులు పడుతూ దీవెనలు అందిస్తూ నుదిటిన తిలకం దిద్దుతూ ఘనంగా స్వాగతం పలికారు. పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థిగా బరిలో ఉన్న రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఎన్.నరసాపురం గ్రామంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పెద్దఎత్తున గ్రామంలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు గెట్టం గణేష్, మన బాలకొండ బాబు, వంగలపూడి శ్రీను తో పాటు పలువురు టిడిపి ముఖ్య నాయకులు మహిళలు పెద్ద ఎత్తున ఊరి మొదటి గుమ్మంలోనే ఆమెకు స్వాగతం పలుకుతూ మా ఆడపడుచు వచ్చింది మా గుమ్మంలో అడుగు పెట్టమ్మా అంటూ ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో అనిత మహిళలతో ముచ్చటిస్తూ మీ ఆడపడుచుగా కొంగు చాపి అడుగుతున్నానని ఆదరించండి అసెంబ్లీకి పంపండి అభివృద్ధి ఏంటో చూపిస్తానని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఈ ప్రాంతంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేశానని ఆమె చెబుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రజా గళం పేరుతో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఈ రాష్ట్రంలో రాక్షస పాలన పోయి ప్రజా పాలన రావాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కలయకతో ఏర్పడే ప్రభుత్వం రావాలని చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే ఈ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఆమె ప్రతి ఒక్కరికి వివరించారు. అందుకే చంద్రబాబు బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ అనే పేరుతో పూర్తి స్థాయిలో ప్రజలకు భరోసా కల్పిస్తూ మేము అధికారంలోకి వస్తే ఈ పని చేస్తాం అనేది లేదంటే మమ్మల్ని నిలదీయవచ్చు అనేది స్పష్టంగా చెప్పిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఆమె పిలుపునిచ్చారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గ్యాస్ సిలిండర్స్ ఉచిత ఇసుక విధానం మళ్లీ అన్న క్యాంటీన్ల తెరవడం చంద్రన్న బీమా ఊహించిన విధంగా పేదలకు ఉపయోగపడే మేనిఫెస్టోను ప్రధానంగా 1000 రూపాయలు పెంచుతూ పింఛన్ సౌకర్యం దివ్యాంగులకు 6000 పింఛన్ ఇది దేశంలోనే ఊహించని మేనిఫెస్టో అని ఇదంతా సక్రమంగా అమలు కావాలంటే దాన్ని అమలు చేయాలంటే చంద్రబాబుకే సాధ్యమని చంద్రబాబు సంపదని సృష్టించే వ్యక్తి తప్ప అప్పులు చేసే వ్యక్తి కాదని ఇది నమ్మి ఆదరించాలని ఆమె కోరారు. అడుగడుగునా కోలాటాలు తప్పిడుగులతో ఆమెను ఘన స్వాగతం పలుకుతూ గ్రామం అంతా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఆమెకు సైకిల్ గుర్తుపై ఒకటో నెంబర్‌లో బటన్ నొక్కాలని అనకాపల్లి బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న సీఎం రమేష్‌ను ఎంపీగా గెలిపించాలంటే కమలం గుర్తుపై ఓటు వేయాలని ఆమె కోరారు. ఆమెతోపాటు ప్రచారంలో పార్టీ జిల్లా మండల బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు కోసూరు శ్రీనివాసరావు, పోలినాటి నానాజీ, కోసూరు నాని బాబు, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, తోలేటి శ్రీను, జగదీష్ యాదవ్, సంఘాల ప్రతినిధులు పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు చప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టం అంటే చాలు - మీ కోసం నిలబడే బిడ్డనవుతా : అవంతి

భీమునిపట్నం, మే 5, ప్రభాతవార్త



అవంతి రాజకీయ బాట ఎప్పుడూ ప్రజా హితమే ప్రజాశ్రేయస్సే అంటూ ప్రజలు కోసం వారికి మంచి చేయడానికి అహర్నిశలు శ్రమిస్తామనే లక్ష్యంతో 43వ ఈరోజు కూడా గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం లో అవంతి దూసుకుపోతున్నారు. భీమిలిలో ఎవరు పోటీ చేసినా ప్రత్యర్థి ఎవరైనా సరే మేమంతా ఓటు వేసేది ఫ్యాన్ గుర్తుపై - గెలిపించేది నిరంతర ప్రజా సేవకుడైన అవంతినే అంటూ తమ మనసులో ఉన్న మాటను సంతోషంతో 5వ వార్డు ప్రాంత వాసులు బయట పెట్టారు. విశాఖ జిల్లా యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ భీమిలి నియోజకవర్గం వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా వార్డు అధ్యక్షులు పోతిన హనుమంతురావు ఆధ్వర్యంలో 5వ వార్డులో 43వ ఎన్నికల ప్రచారం 5వవార్డులో ఘనంగా నిర్వహించారు. ప్రచార కార్యక్రమంకి విచ్చేసిన బొత్సా ఝాన్సీకి, అవంతికి 5వ వార్డు నాయకులు ఘనంగా సాదర స్వాగతం పలికారు. 43వ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ 5ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వంలో జగనన్న పాలనపై మీ అభిప్రాయం తెలుపమని ప్రజలను అవంతి అడగగా ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా మడం తిప్పకుండా ఆసరా తమ ఖాతాల్లో జమ చేసినందుకు సంతోషంతో ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భీమిలి ఎమ్మెల్యేగా మిమ్మల్ని అఖండ మెజారిటీతో గెలిపించకుంటామని జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించి మళ్ళీ జగనన్నే రావాలి భీమిలిలో మీరే కావాలి అప్పుడే మా బ్రతుకులు మారాలి అంటూ హర్షం వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా బొత్సా ఝాన్సీ మాట్లాడుతూ పేదవారికి వృద్ధులకు జగనన్న మేలు చేస్తుంటే ప్రజలపై అక్కసుతో కోర్టులలో కేసులు వేయడం ఎలక్షన్ కమిషన్ వారితో కేసు పెట్టించి ఆపివేయడం ప్రతిపక్షాలకు అలవాటు అని, వీళ్ళు మంచి చేయరు చేసే వారిని చేయనీయరు. మీ ఇంట్లో మంచి జరిగితే నాకు ఓటు వేయండని అడిగిన దేశంలోనే మెట్ట మొదటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, పేదలకు మంచి చేయడానికి దివంగత నేత రాజన్న ఒక అడుగు వేస్తే ఆయన కుమారుడైన జగనన్న పది అడుగులు వేసి పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం తన పాలనను అనుసరించేలా పాలన అందించారని, గత ప్రభుత్వాలు పాలనలో ఏ పథకం కావాలన్నా కాళ్ళు అరిగేలా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ తిరగే పరిస్థితి మార్చి కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా పైసా లంచం లేకుండా వివక్ష చూపకుండా మీ గడప దగ్గర కు ప్రతీ పథకం వాలంటీర్ల ద్వారా అందించిన సంక్షేమ పాలన మీకు మళ్ళీ కావాలి అంటే రాబోయే ఎన్నికల్లో భీమిలిలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి సోదరుడు అవంతిని విశాఖ ఎంపిగా బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో గెలుపించాలని ఓటును అర్థించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మళ్ళీ మీరంతా సిద్దమా అని ప్రజలను అవంతి బొత్సా ఝాన్సీ అడుగగా మేమంతా సిద్ధంకి ఓట్లు గుద్దం అంటూ జై జగన్ జై అవంతి జై బొత్సా అంటూ నినాదాలతో హోరెత్తించారు. ప్రచారంలో భాగంగా ప్రజలతో అవంతి మాట్లాడుతూ జగనన్న పాలన జనరంజకంగా ఉందని ఆయన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని దానికి ప్రధాన కారణం మేనిఫెస్టో హామీల్లో 99.5శాతం అమలు చేసి నిబద్ధత చాటుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, అందించే ఆ సంక్షేమ పథకాలు కూడా అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా సంతృప్తి స్థాయిలో అందించడం ఆయన ధ్యేయం అని, ఆయన ఈ నాలుగున్నర ఏళ్ళలో 99.5శాతం అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాలు అందించిన జగనన్నకు సంతృప్తి లేదు ఇంకా పథకం అందని ఒక్కరైనా ఉన్నారేమో అనే ఆలోచనతో జగనన్న సురక్ష - జగనన్న ఎందుకు కావాలి - జగనన్నే భవిష్యత్తు అనే నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి గడప గడపకు వెళ్ళి ప్రజలు సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారం చేయడం జరిగిందని, జగనన్న పాలనలో డిబిటీ నాన్ డిబిటీ రూపంలో పేదలకు రూ.5 కోట్ల 80లక్షల కోట్ల మెర పాలనను వికేంద్రీకరణ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే సేవలన్నీ అందిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి విప్లవాత్మక సంస్కరణలతో ప్రగతి పథంలో ప్రతీ గ్రామంలో వార్డులలో సుపరిపాలనతో అగ్రభాగాన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలబెట్టిన గొప్ప నాయకులు జగనన్న అని, ఆయన పాలన కోసం మనం చెప్పుకోవడం విదితమే అయిన ఆయన పాలనను పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా చేసారని,దేశ ప్రధాని మంత్రి మోదీ గారు సైతం మెచ్చుకోవడం జరిగిందని, ప్రజలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది జగనన్న కు ఉందని, తండ్రి సంపాదించిన ఆస్తులకు వారసులు ఉన్న ఈరోజుల్లో తండ్రి ప్రజా పాలన ఆశయాలకు అనుగుణంగా సేవా వారసత్వం పునతిపుచ్చుకున్న గొప్ప నాయకుడు జగనన్న అని, కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలు అందించారని, మహిళలు సాధకారికతతో మహిళలే మహరాణులని చేసిన ఘనత ఒక్క జగనన్నదే అని, ఆయన మహిళా పక్షపాతి కనుక వైసీపీ ప్రభుత్వంలో అన్నింటా మహిళలకు పెద్దపీట వేశారని, రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయన పక్షాన నిలబడి ఫ్లాన్ గుర్తుపై ఓటేసి ఆయన్ని గెలిపించాలని జగనన్న ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, మరో ఓటు మన విశాఖ జిల్లా ఎంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ ని అఖండ మెజారిటీతో గెలుపించాలని పిలుపునిస్తూ మాట్లాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో 5వ వార్డు వైసీపీ శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కె కె రాజుకి మద్దతు తెలియజేసిన కంచరపాలెం మార్కెట్ వర్తక సంక్షేమ సంఘం



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు మద్దతు తెలియజేస్తూ కంచరపాలెం వర్తక సంక్షేమ సంఘం వారి ఆద్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా కె కె రాజుకి గెలుపుకు మా వంతు కృషి చేస్తామని సంఘ నాయకలు సభ్యులు తెలియజేశారు. వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ దేవరకొండ మార్కండేయులు ఎస్ సుబ్రహ్మణ్యం జి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తాము బాధ్యత కూడిన రాజకీయాలు చేయడానికి వచ్చాము

### మాయమాటలు అబద్దాలు చెప్పి ప్రజలను ఏమార్చడానికి రాలేదు : జైభారత్ పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జేడీ

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



తాము బాధ్యత కూడిన రాజకీయాలు చేయడానికి వచ్చాము కానీ ఏదో మాయమాటలు అబద్ధాలు చెప్పి ప్రజలను ఏ మార్చడానికి రాలేదని అందుకే మేము ఇచ్చే వాగ్ధానాలకు చట్టబద్రత కలి ్పంచేందుకు వంద రూపాయల బాండ్ పేపర్ పై రాసి ఇస్తున్నామని జైభరత్ పార్టీ అధ్యక్షులు విశాఖ ఉత్తరం నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి వివి (జేడి) లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం సీతమ్మధార పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గం ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం సమస్యలన్నీ పరిష్కరించి ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. తన హామీలకు చట్టబద్ధత కల్పించేలా 34అంశాలతో కూడిన బాండ్ పేపర్ను ఆయన విడుదల చేశారు. తమ పార్టీలోని పోటీ చేస్తున్న మిగతా అభ్యర్థులందరూ ఇలాగే తమ తమ నియోజకవర్గం సమస్యలపై బాండ్ పేపర్ పై రాసి హామీ ఇస్తున్నారని ఆయన తెలిపారు. ప్రత్యేక హోదా, గంజాయి బారినుంచి యువతను రక్షించడం, అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు ధోబిఘాట్, లలో ఆధునీకరణ, కొండవాలు ప్రాంతాలు ప్రజలకు మౌలిక వసతులు, నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యలేకుండా చేయడం విద్యుత్ సమస్యలకు పరిష్కారం, మూసి వేసి ఉన్న పోర్టు హాస్పిటలను తిరిగి ఓపెన్ చేసి 30పడకల గర్భిణీ స్త్రీల ఆసుపత్రిగా మార్చడం ప్రైవేటు చేతులలో వున్న కళ్యాణమండపాలను తిరిగి పేద ప్రజలకు అందుబాటులో కి తీసుకురావడం, మొదలైన అంశాలు ఉన్నాయి. కావున కప్రజలందరూ మోసపూరిత వాగ్ధానాలను నమ్మకుండా డబ్బుకు లొంగకుండా విజ్ఞప్తి తో ఆలోచించి ఓటు వేయాలని ఎవరైతే తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగలరని నమ్మకం కలిగించగలరు వారికి ఓటు వేయాలని ఉత్తుత్తి వాగ్దానాలను నమ్మవద్దని ఆయన ప్రజలనుకోరారు.

## పద్మశాలి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

విశాఖ శంకర్ మఠం రోడ్డులో గల పద్మశాలి భవన్ లో పద్మశాలి కన్వీనర్ గుద్దే వేణు బ్రదర్స్ శ్రీ భక్తమార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆద్వర్యంలో ఉత్తర నియ్కోజకవర్గం పద్మశాలిల ఆత్మీయస మావేశం నిర్వహించారు. ఈసమావే శానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు హాజరయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ద్వారానే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని ఇప్పటికే ప్రతి ఒక్కరి సంక్షేమానికి ముఖ్యమంత్రి అనేక లబ్ధి చేకూర్చాలని కావున ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మన జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని అలాగే నన్ను ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపించాలని కోరారు. సంపగి శ్రీను సన్యాసిరావు, చిక్క సత్యనారాయణ పాల్గొన్నారు.

## కళింగ వైశ్యుల అభివృద్ధికి సహకరిస్తా..

### పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

కళింగ వైశ్యుల సమస్యల పరిష్కారంతో పాటు వారి అభివృద్ధికి కృషిచేస్తానని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ స్పష్టం చేశారు. గోపాల పట్నం ఒక కళ్యాణమండపంలో కళింగ వైశ్యుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని సమాన దృష్టితో చూస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి పథకాలు అన్ని వర్గాల వారికి ఆందాయని వివరించారు. పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని , ఎమ్మెలే ్యఅభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీకి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని 2024ఎన్నికల సంబంధించిన అంశాలన్నీ కూడా అదే విధంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కోటను పార్టీల అసత్య ప్రచారాలను నమొ ్మద్దని వైసీపీతోనే రాష్ట్ర దక్షిత్ అని పేర్కొన్నారు. నియోజకవర్గం లో తాను చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలను చూసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యలమ ంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పీలా రమాకుమారి, ఎన్నికల సహా పరిశీలకులు పేడాడ రమణి కుమారి, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు దసరా భాస్కరరావు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కె కె రాజు కి మద్దతు తెలియజేసిన నాలుగు గ్రామ సంఘాల పెద్దలు

### తాటిచెట్లపాలెం, రైల్వే న్యూ కాలనీ,

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజుకి తాటిచెట్లపాలెం రైల్వే న్యూకాలనీ 4గ్రామ సంఘాల పెద్దలతో నూనెల పోలరావు ఆధ్వర్యంలో దివారం ఒక ప్రైవేట్ గెస్ట్ హోస్‌లో ఆత్మీయ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు మేము వేరే పార్టీలో ఉన్నప్పటికీ ఏ నాయకులు చేయని విధంగా నేడు కె కె రాజు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మేము ఈఎన్నికల్లో కె కె రాజుకి మద్దతు తెలియజేస్తున్నామని కె కె రాజు కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి, శ్రీనివాస్ సీనియర్ నాయకులు పి ఎల్ ఎన్ పట్నాయక్ గొంప గోవింద్, దాడి శ్రీను, పదదేశమ్మ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులకే బాలకృష్ణ అభిమానుల మద్దతు



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే దార్శనికుడు చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపీ కూటమి అభ్యర్థుల కే తమ మద్దతు అని బాలకృష్ణ అభిమాన సంఘాలు ప్రకటించారు. ఆదివారం ఎన్‌టిఆర్ భవన్ లో జరిగిన ఆత్మీయ సమావేశం లో ఈ ప్రకటన చేశారు. విశాఖ పార్లమెంట్ జిల్లా అద్యక్షుడు గండిబాబ్జి, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విశాఖపార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ పై అభిమానంతో నాడు పార్టీలో చేరి అదే అభిమానాన్ని పార్టీ పట్ల , బాలకృష్ణ పట్ల చూపడం వారికి పార్టీ పైగల అభిమానం తెలియజే స్తుందన్నారు. ప్రజల అభిమానుల నమ్మకాన్ని నిలబెట్టేలా సపరిపాలన అందిస్తామన్నారు. కార్యక్రమంలో వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో ప్రచారాలు



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో పలు కార యక్రమాలలో పాల్గొ న్నారు., 29వ వార్డు లోగల వెంకటేశ్వ రనగర్‌లో పర్యటించి వారి సమస్యలు తెలుసు కున్నారు. ఈసందర్భంగా అందరు వంశీకృష్ణకు మద్దతు తెలిపారు. పూర్ణామార్కెట్ పెరికి వీధి రామాలయం వద్ద కళ్యాణమండపం లో పెరికి కులస్తుల ఆత్మీయ సమావేశం లో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సౌత్ టీడీపీ ఇంచార్జి సుధాకర్ తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారి అభి వృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా మని, గాజు గ్లాసు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. టీడీపీ కార్యా యలంలో పద్మశాలి కులస్తులు ఆత్మీయ సమావేశం లో పాల్గొని ప్రసంగించారు. సౌత్‌లో వున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్ర



మంలో పద్మశాలి కులసంఘ పెద్దలు , భరత్, బాబ్జి, సుధాకర్ పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో జరిగిన నందమూరి అభిమానుల ఆత్మీయ సమావేశంలో వంశీకృష్ణ ప్రసంగించారు. అందరం కలిసికట్టుగా నందమూరి తారకరామారావు ఆశయాల కోసం పనిచేద్దామని తెలిపారు.

## తూర్పు నియోజకవర్గం 16వ వార్డు నుంచి జనసేనలో భారీ చేరికలు

### దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీ సమక్షంలో



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం 16వ వార్డు నుంచి జనసేన పార్టీలో 50కుటుంబాలు గొలగా రామారావు ఆధ్వర్యంలో జనసేన విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. జనసేన పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని ఈసందర్భంగా యువకులు తెలిపారు. జై జనసేన, నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో జోగ చందు యాదవ్, వినయ్, అవినాస్, రవితేజ, వెంకటావు, మురళీ, శ్రీను, రాంబాబు, భవానీ, శంకర్, మనోజ్, రాజు జగదీష్, రమేష్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి సత్కరించిన హ్యూన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



మానవ హక్కుల పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డిఎస్ఎన్ ఎల్ యూ ఫస్ట్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై సత్యనారాయణ అనానరు నగరంలోని డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞన కేంద్రంలో హ్యూమన్ రైట్స్ డిఫెరెండ్స్ మీట్ పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 25ఏళ్లుగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పలు హక్కుల పరిరక్షణకు ప్రజా ప్రయోజనాల కోసం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈకౌన్సిల్ ఆధ్వర్యంలో పలు హక్కుల పరిరక్షణకు ప్రజా ప్రయోజనాలు కోసం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అధ్యక్షుడు బెవర సత్యనారాయణ ఉపాధ్యక్షుడు ఇమంది శ్రీనివాసరావు కార్యదర్శి నరేష్‌కుమార్‌లతో పాటు పోలీస్ కంప్లెయిట్ ఆధారిటీ సభ్యులు కె రంగరాజు రిటైడ్ ఆడిసినల్ ఎస్పీలు ఎస్ దివాకర్‌లను ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో బార్ అసోసియేషన్ తరుపున కూడా మానవహక్కుల సంఘానికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని అన్నారు. మానవ హక్కులు ఉల్లంఘన జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేసేలా భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని కార్యనిర్వహాఖ సభ్యులు ఎస్వీ రమణ అన్నారు. ఈకార్యక్రమంలో హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ కుసంబందించిన వివిధ జిల్లాల నుంచి పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## 86వ వార్డు దామా సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రచారం



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు ఆద్వర్యంలో రాజీవ్ నగర్ లో ప్రచార సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాధ్ సోదరి హిమా పాల్గొన్నారు. ఈసమావేశంలో ఇతర రాష్ట్ర హిందువులు ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వివిఎన్ఎం రాజా, వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు జిల్లా కార్యదర్శి చేగొండి శ్రీనివాసరావు, చిట్టి దేవుడు మండల కన్వీనర్ రామచంద్రరాజు సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మలమ్మ మాటూరి శ్రీనివాసరావు, భూపతి రాజు శ్రీనివాసరాజు, సరోజిని, సత్యనారాయణ, భారతి ఇందిర, గృహసారధులు వైసీపీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## పిరమిడ్ 2024 ఎన్నికలలో నిర్వహించు కార్యకలాపాలు



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

పిరమిడ్ పార్టీ ఎన్నికల లో ప్రచారంలో భాగంగా ఆదివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా ముఖ్య అతిధిగా బ్రహ్మకుమారి సంస్థ రమాఅక్కయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖలో ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థులు పిరమిడ్ పార్టీ తరుపున పోటీ లో వున్నారని వారిని సభకు పరిచయం చేశారు. ఈసందర్భంగా ఆధ్యాత్మికత తో కూడిన రాజకీయం చేయటం సమాజానికి మంచిదని వివరించారు. తమ గురువు విలువలతో కూడిన రాజకీయాలను నేర్పించారని తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి , ఎమ్మెల్యే అభ్యర్థి తదితరులు పాల్గొన్నారు.

## సందేహాలను శిక్షణ శిబిరాల్లోనే నివృత్తి చేసుకోండి



### దక్షిణ నియోజవర్గ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున

విశాఖపట్నం,మే 5 ప్రభాతవార్త

ఎన్నికల విధుల్లోపాల్గొనే పీవోలు, ఏపీవోలు ఏమైనా సందేహాలుంటే శిక్షణ శిబిరాల్లోనే నివృత్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున సూచించారు. దక్షిణ నియోజకవర్గ పరిధిలో విధుల్లో భాగస్వామ్యమయ్యే పీవోలు, ఏపీవోలకు ఏయూ ఫంక్షన్ హాలులో జరిగిన రెండో విడత శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు సమిష్ట కృషి చేయాలని సూచించారు. పోలింగ్ రోజున అప్రమత్తంగా ఉండాలని ఓపికతో పనిచేయాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలోసమయపాలన పాటించాలని సూచించారు. పోలింగ్ రోజున అప్రమత్తంగా ఉండాలని సహకారం అందంచాలని చెప్పారు. పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## కళా ప్రతిభకు ఎల్లలు ఉండవు

### డా.రంగనాథ్ సత్కార సభలో వక్తలు

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

కళారంగంలో ప్రతిభకు ఎల్లలు ఉండవని ప్రముఖ న్యాయవాది గాయకులు డా. కె రంగనాథ్ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు. సీతమ్మధార ఏపీ ఎస్సీబీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ సంయక్తంగా ఆదివారం న్యాయ పరిశోధనలో అంతర్జాతీయ అవార్డును డాక్టరేట్ను పొందిన రంగనాథ్ నిఘనంగా సత్కరించారు ఈసందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం సింహాద్రి రాజు మాట్లాడుతూ ప్రతిభావంతులకు



ఏ ప్రాంతంలోనైనా సరే గుర్తింపు లభిస్తుందని తెలిచారు. అసోసియేషన్ అధ్యక్షులు జి ఎస్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ రంగనాథ్‌ను బహుముఖ ప్రజ్ఞాశాలిగా అభివర్ణించారు. సత్కారగ్రహీత మాట్లాడుతూ తనకు ఏడుపదులు నిండిన నిరంతరం సాధన చేయాలని తపనే ఉందన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ఉపా ద్యక్షులు కె రామారావు, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ కొరియోగ్రాఫర్ ఆర్ నాగరాజుపట్నాయక్ డైరెక్టర్ కల్పనా సంఘవి తదితరులు పాల్గొన్నారు.



## ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి న్యాయవాదులు సాద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా విశాఖ నగరంలోని జిల్లా కోర్టు తెలుగుతల్లి విగ్రహం వద్ద ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు శాంతకుమార్ మాట్లాడుతూ అద్వకేట్ వెల్ఫేర్ ఫండ్ , డెత్ బెనిఫిట్, ఫండ్ 10లక్షల రూపాయాలకు పెంచాలనీ 35సంవత్సరాల నుంచి బార్ కౌన్సిల్ లో నమెదు చేసుకున్న న్యాయవాదులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు స్టాండింగ్ కౌన్సిల్ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో బీసీ ఎస్సీ ఎస్టీత మైనారిటీ న్యాయవాదులకు రిజర్వేషన్ ప్రాతిపదికమైన నియామకం చేయాలనీ న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## Format C-1

(for candidate to publish in News papers, TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **RAJARAO PANGI S/o Somanna late, Lakyaputtu Village, Seekari Post, Seethagunta Panchayati, Pedabayalu Mandal, A.S.R.District.**

Name of political party : **BHARATIYA JANATA PARTY**

(Independent candidates should write" Independent "here)

Name of Election : **AP Assembly General Election 2024**

Name of Constituency : **028–ARAKU VALLEY (S.T) Assembly Constituency**

**I RAJARAO PANGI**, a candidate for the above mentioned election, declares for public information the following details about my criminal antecedents :

**(A) Pending criminal cases**

| SI. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned And brief description of offence (s) |
|---|---|---|---|---|
| 1 | MEM COURT ARAKU VALLEY | Cr.No. 58/2024 | BIND OVER ON 18.04.2024 | U/S107 Cr. P.C |

**(B) Details about cases of conviction for criminal offences**

| SI. No. | Name of Court & date (s) of order (s) | Description of offence (s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| 1 | No / Nill | No / Nill | No / Nill |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**RAJARAO PANGI**

## మద్యం సరఫరా చేస్తున్న వాహనములకు జిపిఎస్ ట్రాకింగ్

### జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ.క్వదిర్



పాడేరు, మే5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామ రాజు జిల్లాలో మే 13న జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ఎన్నికల కమిషనర్, జిల్లా కలెక్టరు, ఎన్నికల అధికారి ఆదేశముల మేరకు జిల్లా ఎక్సైజ్ డిపార్టుమెంట్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత చర్యలు చేపట్టినట్టు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ.క్వదిర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అల్లూరి జిల్లా పరిధిలో (37) ప్రభుత్వ మద్యం దుకాణాలు (4) టూరిజం బార్లు (టిడి-1) నడుపబడుతున్నాయని అందులో భాగంగా జిల్లాలో గల (37) మద్యం షాపులు, టూరిజం బార్లు (టిడి-1)లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేశామన్నారు. మద్యం సరఫరా చేస్తున్న వాహనములకు జిపిఎస్ ట్రాకింగ్ అమర్చ బడి ఉందన్నారు. అనకాపల్లి, జెర్రిపోతులపాలెం, రాజమహేంద్రవరం జిల్లాలో గల మద్యం డిపోలో గల సీసీ కెమెరాలు కలెక్టర్ కార్యాలయానికి, ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానం చేసామని అయన తెలిపారు. పై అన్ని కెమెరాలు సెంట్రల్ కంమైండ్ కంట్రోల్ రూమ్ విజయవాడ మరియు ఎన్నికల కమిషన్ కార్యాలయాలకు అనుసంధానం చేయబడిఉన్నాయన్నారు. మద్యం అమ్మకాలు కూడా ఎన్నికలు కమిషన్ ఆదేశాల మేరకు నియంత్రించడం అలాగే గత సంవత్సరం అమ్మకాలతో పోల్చి షాపులకు మద్యం సరఫరా జరుగుతుందన్నారు. జిల్లాలో నిరంతరం అన్ని మద్యం షాపులును డిసి స్క్వాడ్, ఏసి విజిలెన్స్ ఈఎస్ స్క్వాడ్, అరోమా టీం తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మద్యం షాపుల్లో పని చేయుచున్న సూపర్ వైజర్స్, సేల్స్ మెన్స్ నిబంధనలు అతిక్రమించినచో కఠిన చర్యలు తీసుకోనున్నామని అయన హెచ్చరించారు. జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు స్వేచ్ఛా యుతంగా, నిష్పక్షపాతంగా జరుగుటకొరకు సెబ్ అబ్కారీ సేఖా కో- ఆర్డినేషన్ మీటింగ్స్ ద్వారా సంయు క్తంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కావున జిల్లాలో ఎక్సైజ్ నేరాలకు సంబంధించి ఎటువంటి సమాచారం, అవకతవకలు పాల్పడిన వారి వివరములను ఎక్సైజ్ కంట్రోల్ రూమ్ మొబైల్ నెంబరు 7815908949కు తెలియజేయాలను జిల్లా ప్రొహిబిషన్ మారు ఎక్సైజ్ అధికారి ఎం.ఎ.క్వదిర్ కోరారు.

## ఎన్డీయే కూటమి మేనిఫెస్టో అమలు చేస్తాం

### కొయ్యూరు వారపు సంతలో ఎన్డీయే కూటమి ఎంపి అభ్యర్థి గీతను గెలిపించాలంటూ డమ్మీ ఈవిఎంలతో ప్రచారం -బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక

పాడేరు(కొయ్యూరు), మే3, ప్రభాతవార్త



ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో ప్రతీ అంశం ఖచ్చితంగా అమలు చేస్తామని అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎన్ని కల ఇంచార్జి రవికుమార్ పెనుమాక అన్నారు. ఆదివారం ఆయన కొయ్యూరు, వారపు సంతలో బీజేపీ, జనసేన, టీడీపి కూటమి అభ్యర్థులకు మద్దతుగా సంతలో కొయ్యూరు బీజేపీ మండల అధ్యక్షుడు అప్పలరాజుతో కలసి ప్రచారం నిర్వ హించారు. రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, విద్యుత్ చార్జీల పెంపు, చెత్త పన్ను బస్ చార్జీలు పెంపు వంటివి రాష్ట్రంలో ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు వైసీపీ ప్రభుత్వంపై అని ఎన్డీయే కూటమి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని కూటమి విజయం వస్తే ఎన్డీఏ మేనిఫెస్టోలో స్పెషల్ డీఎస్సీ మొదటి సంతకం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ.3వేల నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం, దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్, వృద్ధులకు రూ.4వేల పింఛన్, ప్రతీ గృహిణికి నెలకు రూ.1500 వొస్తున్న ఏడాదికి రూ.18 వేలు అదేవిధంగా ప్రతీ చదువు కునే విద్యార్థులకు ఏడాదికి రూ.15 వేలు ఎంతమంది ఉన్నా ఇస్తారని తెలిపారు. రైతులకు రూ.20వేలు ఇవ్వనుందని 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నారని ప్రతీ గ్రామ వాలంటర్‌కు రూ.10వేలు ఇస్తారని, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇస్తామని తెలిపారు. బీజేపీ, టీడీపి, జనసేన, ఉమ్మడి మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను అమలు చేస్తారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి చెయ్యాలి అనుకుంటే ఎన్డీయే కూటమి అభ్యర్థులు కొత్తపల్లి గీతను కమలం గుర్తుకు కూటమి అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అరిమేల రాజు, లకే అబ్బాయి దొర రిటైర్డ్ జేడీ, యువమోర్చా నేత దులపల్లి సుజీవ్ కుమార్, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రమణ తదితరులు వారపు సంతలో ప్రచారం నిర్వహించారు.

## సీఎం రమేష్ పై దాడి అమానుషం

### పాయకరావుపేట నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జి

ఎస్.రాయవరం, మే 5, ప్రభాతవార్త



శనివారం దేవరాపల్లి మండలం తారువ గ్రామంలో అనకాపల్లి పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి సీఎం రమేష్‌పై వైసీపీ మూకలు దాడి చేయడం అమానుషమని పాయక రావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జి అన్నారు. ఆదివారం ఎస్.రాయ వరం మండలంలోని పెదగుమ్ములూరు గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన, బీజేపీ పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవలేక ఓడి పోతామనే భయంతో వైకాపా అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు తన అనుచరులతో అనకాపల్లి పార్ల మెంట్ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్‌పై దాడి చేయడం జరిగిందని, ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సీఎం రమేష్ తన అనుచరగణం పై పథకం ప్రకారం దాడి చేయడం సిగ్గు చేటని, ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, వైకాపా ఓటమి ఖాయం కావడంతో భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, జనసేన, బీజేపీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దని, తాము తలచుకుంటే వైకాపా నాయకులు రోడ్లపై తిరగలేరని, కాకపోతే తాము రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పాటిస్తూ సంయమనం పాటిస్తున్నామని, దాడి జరుగుతున్నప్పుడు ఘటనా స్థలంలో పోలీసులు ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని, ఇప్పటికైనా రౌడీ రాజకీయాలు మానుకోవాలని, లేని పక్షంలో మా కూటమి కార్యకర్తల సత్తా చూపిస్తామని హెచ్చ రించారు. అభివృద్ధి చేతకాని వైకాపా ప్రభుత్వానికి, సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజల తీర్పుతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కానున్నదని, ఇటువంటి భౌతిక దాడులను ప్రోత్సహిస్తున్న బూడి ముత్యాలనాయుడు, వైకాపా శ్రేణులకు త్వరలో గుణపాఠం నేర్పుతామని ఆయన తెలిపారు. అనంతరం కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తూ, వైసీపీ పార్టీ నుండి ఈ రాష్ట్రాన్ని కాపాడాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ పాకలపాటి రవిరాజు, జనసేన పార్టీ నియో జకవర్గ పరిశీలకులు జగ్గన్న దొర, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పప్పుల శివ, వెలగా సుధాకర్, మత్స్యకార విభాగ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మిడి సంజీవ్, ఎంపిటిసి పేర్ల మాధవ, పాయకరావుపేట జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆచంట దొర, ఎస్.రాయవరం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి వంగలపూడి మధుబాబు, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాదుల గణేష్, పాలపర్తి రవి,జనసేన, బీజేపీ పార్టీ నాయకులు నల్లల రత్నాజీ, పాలపర్తి వెంకటేష్, ధూళి నూకరాజు, కలగా రాజు, శ్రీను, దొర, జనసేన, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రమేష్‌పై దాడి అమానుషం : కోసూరి శ్రీనివాసరావు

### టీడీపీ, జనసేన, బీజేపీ నిరసన

నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి సీఎం రమేష్‌పై వైసీపీ మూకలు అనకాపల్లి జిల్లా తారువ గ్రామంలో శనివారం దాడి చేయడం అమానుషమని బీజేపీ మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం నక్కపల్లి పట్టణంలోని గల అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన, బీజేపీ, టీడీపీ పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలవలేక ఓడిపోతామనే భయంతో వైకాపా అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు తన అనుచరులతో తమ గ్రామంలో అనకాపల్లి పార్లమెంట్ ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ పై దాడి చేయడం జరిగిందని, ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సీఎం రమేష్ తన అనుచరగణంపై పథకం ప్రకారం దాడి చేయడం సిగ్గు చేటని, ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, వైకాపా ఓటమి ఖాయం కావడంతో భౌతిక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు టిడిపి, జనసేన, బీజేపీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దని, తాము తలచుకుంటే వైకాపా నాయకులు రోడ్లపై తిరగలేరని హెచ్చరించారు. తాము రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పాటిస్తూ సంయమనం పాటిస్తున్నామని, దాడి జరుగుతున్నప్పుడు ఘటనా స్థలంలో పోలీసులు ఉన్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని, ఇప్పటికైనా రౌడీ రాజకీయాలు మానుకోవాలని, లేని పక్షంలో మా కూటమి కార్యకర్తల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం నిరసన వ్యక్తం చేస్తూ,వైసీపీ పార్టీ నుండి ఈ రాష్ట్రాన్ని కాపాడాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, శ్రీరంగ రమేష్, టిడిపి నాయకులు అడ్డూరి లోవరాజు, మీగడ సత్యనారాయణమూర్తి, కోసూరి నానిబాబు, ఇవి సూర్యనారాయణ, నున్న కాశి, మీసాల ఉమామహేశ్వరరావు, దేవవరపు లోవరాజు, అల్లాడ తాతారావు, భాస్కరరావు, తోట అప్పారావు నడిగట్ల నాని, అడ్డూరి చిన్న తదితరులు ఉన్నారు.

## వైకాపా నుండి జనసేన పార్టీలో చేరికలు

ఎస్.రాయవరం, మే 5, ప్రభాతవార్త



ఎన్నికల వేళ రాజకీయ పార్టీలలో చేరికల హవా నడుస్తుంది. ఆదివారం ఎస్.రాయవరం మండలంలోని అడ్డురోడ్డు తిమ్మాపురంలో ప్రముఖ కాపు నాయకులు, తులసి చిట్ ఫండ్స్ అధినేత కర్రి బాబ్జి తన 50మంది అనుచరులతో జనసేన పార్టీలో చేరారు. వీరికి పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి అనేకమంది జనసేన పార్టీలో చేరుతున్నారని, ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచి అధికారంలోకి రావడం తధ్యమని, పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమించి పాయకరావుపేట నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఉమ్మడి తెలుగుదేశం అభ్యర్థిని వంగలపూడి అనితను సైకిల్ గుర్తుపై, అనకాపల్లి పార్లమెంట్ ఎన్డీఏ కూటమి బీజేపీ అభ్యర్థి సీఎం రమేష్‌ను, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్న ప్రతీ ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని, పార్టీ కోసం శ్రమించే ప్రతీ ఒక్కరికి న్యాయం జరుగుతుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ పరిశీలకులు జగ్గన్న దొర,ఎస్.రాయవరం, నక్కపల్లి జనసేన పార్టీ మండల అధ్యక్షులు పప్పల శివ, వెలగా సుధాకర్, మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి వంగలపూడి మధుబాబు, జనసేన పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవవరపు రఘు, ఎస్.రాయవరం టౌన్ ప్రెసిడెంట్ అప్పికొండ బుజ్జి, ఎస్.రాయవరం మండల జనసేన పార్టీ సమన్వయకర్త రెడ్డి పవన్ కుమార్, తిమ్మాపురం, కొరుప్రోలు, గోకులపాడు జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు ప్రసాదుల గణేష్, పాలపర్తి వెంకట రవి, నక్కా శ్రీనివాస్, ఉమ్మిడి సంజీవ్, ఎంపిటిసి పేర్ల మాధవ, నల్లల రత్నాజీ, కలగా రాజు, వినేష్, పవన్, శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు అనకాపల్లి గవరపాలెంలో వెలసిన శ్రీ నూకాంబిక అమ్మ వారి దేవస్థానంలో కొత్త అమావాస్య మహోత్సవాలలో భాగంగా నాలుగవ ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం తరఫున మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్లో భక్తులకు త్రాగునీరు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పొత్తు ఏపి ప్రజలు కోసమే

### ఏపిలో అరాచకాలకు స్వస్తి కే ఐక్య పోరాటం : కొత్తపల్లి గీత

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



టీడీపీ జనసేన పొత్తు వెనుక ఏపి రాష్ట్రంలో ప్రజలను కాపాడేందుకే అని అరకు పార్లమెంట్ బిజెపి కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత ఒక ప్రకటనలో తెలిపారు. మేము పొత్తు ఎందుకు పెట్టుకున్నమో తెలియాల్సిన అవసరం వుందన్నారు. నరేంద్ర మోది, చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ కలసి ఆంధ్రప్రదేశ్ లో గుండాగిరిని, అరాచకాన్ని, నేరస్తులను అరికట్టడానికి పొత్తు పెట్టుకోవడం జరిగిందని మా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా ఇప్పటికే ప్రకటించారు. ఈ నిర్ణయం పట్ల నేను హర్షం వ్యక్తం చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో విచ్చలవిడిగా జరుగుతున్న భూ మాఫియాను అరికట్టడానికి పొత్తు పెట్టుకోవడం జరిగిందని ప్రకటించడం హర్షణీయం. ఏది ఏమైనా ఏపి రాష్ట్రంలో అరాచకాలు సృష్టించిన వారికి అవినీతికి పాల్పడిన వారి పై బిజెపి ఉక్కుపాదం మోపడానికి సిద్ధం కాబోతుందని ఆ తరహా పాలకులను ఎండకడతామని కొత్తపల్లి గీత హెచ్చరించారు.

## 6,7,8 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

### అనకాపల్లి ఆర్వో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి

అనకాపల్లి, మే 5, ప్రభాతవార్త



సోమవారం నుండి 6,7,8 తేదీలలో జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో అర్హులందరూ పాల్గొనాలని అనకాపల్లి ఆర్ఓ జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి పిలుపునిచ్చారు. అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ పర్సనల్ అత్యవసర సర్వీసుల వారికి పోస్టల్ బాలెట్ ఓటింగ్ నిర్వహించుటకు జి.వి.ఎం.సి. బాలుర హై స్కూల్,28 వార్డు గవరపాలెం (చిన్న హై స్కూల్)లో సౌకర్య కేంద్రం ఏర్పాటు చేయబడిందని ఆమె తెలిపారు. ఈ బ్యాలెట్ ఓటింగ్ 6, 7, 8 తేదీలలో ఉదయం 7గం.ల నుండి సాయంత్రం గం.6ల వరకు మూడు రోజులు పాటు జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఎన్నికల విధులకు హాజరయ్యే ఉద్యోగులు వ్యవసాయ సర్వీసుల ఉద్యోగుల వినియోగించుకోవలసిందిగా ఆమె కోరారు. జెసి వెంట కసింకోట తహశీల్దార్ మధుసూధన తదితరులు పాల్గొన్నారు.

## విశిష్టమైనది సంస్కృతి -సనాతనమైనది సాంప్రదాయం : ప్రవచనకర్త గరికిపాటి

మాధవధార, మే 5, ప్రభాతవార్త



లోక కళ్యాణమే ఆధ్యాత్మిక ప్రవచనాల ధ్యేయమని, విశిష్టమైన ప్రాచీన భారతీయ సంస్కృతీ సాంప్రదాయ విలువలను ముందు తరాలకు అందించడమే తమ లక్ష్యమని ప్రవచనకర్త గరికిపాటి నరసిం హారావు పేర్కొన్నారు. ఉడాపార్క్‌లో సీషోర్ వాకర్స్ క్లబ్ ఆదివారం ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై మమకారం వదలి విలువలను నేర్పాలని, సూర్యుని ఆదర్శంగా తీసుకొని తాము ఎదిగి పిల్లలను ఎదగనిస్తూ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలన్నారు. సంసార సాగరాన్ని దాటాలంటే కష్టాలను భరించి వైరాగ్యాన్ని అలవర్చుకోవాలని, సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు 9 దశలను వివరించారు. నడకలో వ్యాయామాన్ని చూడకుండా ప్రకృతిలో ఉన్న సౌందర్యాన్ని ఆస్వాదించాలన్నారు. బాహ్య సౌందర్యం కంటే అంతఃసౌందర్యం గొప్పదని, మానవజీవితం గొప్పదో కాదో చెప్పలేం కానీ మరణం మాత్రం చాలా గొప్పగా ఉండాలన్నారు. సృష్టిలో దోషం లేదని, చూసే దృష్టిలోనే లోపం ఉందని జగద్గురువు ఆదిశంకరాచార్య ప్రబోధించారని గరికిపాటి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులుగా పాల్గొన్న కస్టమ్స్ కమీషనర్ శ్రీధర్, ఉడా జేసీ రవీంద్ర, ప్రధాన నిర్వాహకుల సీషోర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి జి.తిరుపతిరావు, కోశాధికారి ఎం.ఎస్.నాయుడు, మాస్టర్ ఇకె జనకులం సమన్వయకర్త సిహెచ్.శ్రీనివాసరాజు తదితర నగర ప్రముఖులు గరికిపాటి దంపతులను ఘనంగా సత్కరించారు.

## క్యారమ్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం

మాధవధార, మే 5, ప్రభాతవార్త




ఆంధ్ర రాష్ట్ర మొదటి ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో డిఆర్.నీరజ్ కుమార్ సంపతి, అఖిలభారత క్యారమ్ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు, ప్రస్తుత జాతీయ క్యారమ్ చాంపియన్ కొమరవెల్లి శ్రీనివాస్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రత్యేక అతిథిగా విచ్చేసి విజేతలకు బహు మతులను అందజేశారు. ట్రోఫీలతో పాటు నగదు (రూ.50,000) బహుమతులను ఎస్పీఎస్ఎంటి మేనేజింగ్ డైరెక్టర్ డీఆర్.ప్రీతి సంపతి అందజేశారు. రాష్ట్రం నలు మూలల నుంచి 140 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వారికి వసతి, భోజన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆంధ్రరాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్జలీల్ మాట్లాడుతూ మెన్ అండ్ ఉమెన్ పోటీలు నాకౌట్ పద్ధతిలో జరిపించారని, అందులో మొదటి 8 ర్యాంక్లు సాధించిని క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర కోశాధికారి ఎవి రెడ్డి, ఉపాధ్యక్షులు కె.సుబ్బారావు, జాతీయ సీనియర్ క్రీడాకారుడు పి.శ్రీనివాసరావు, వివిధ జిల్లాల కార్యదర్శులుఅధ్యక్షులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల తెదేపా పరిశీలకులుగా పొండ్రంగి జయరాజు నియామకం



గాజువాక,మే 5,ప్రభాతవార్త

తెదేపా సీనియర్ నాయకులు పొండ్రంకి జయరాజు విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజవర్గంనకు తెదేపా పరిశీలకులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఆయన తెలిపారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు ఎక్ససర్వీస్ మెన్ కాలనీకి చెందిన ఆయన నియామకం పట్ల తెదేపా శ్రేణులు, స్నేహితులు, అభిమానులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొండ్రంకి జయరాజు మాట్లాడుతూ గతంలో కూడా అనేక నియోజకవర్గాలకు పరిశీలకునిగా చేసిన అనుభవాల దృశ్యా తనను నెల్లిమర్ల పరిశీలకునిగా నియమించడమైనదని తెలిపారు. తాను చిత్తశుద్ధితో పార్టీ బలోపేతానికి, అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని అన్నారు. తనను ఈ పదవిలో నియమించినదుకు జాతీయ తెదేపా అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర తెదేపా అధ్యక్షులు అచ్చంనాయుడుకు ధన్యవాదములు అని, పదవి వచ్చేందుకు సహకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు హర్షవర్ధన్ ప్రసాద్, ముఖ్యనాయకులకు కృతజ్ఞతలు అని అన్నారు.

## శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, మే 5, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6గం. నుంచి జోష్ డాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద కోలాటం తదితర కార్యక్రమాలు ప్రదర్శించబడినవని పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన అయ్యన్న



నర్సీపట్నం, మే 5, ప్రభాతవార్త

నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా 10వ సారి పోటీ చేస్తున్న చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం వినూత్నంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దయం నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్‌తో సమావేశమై అక్కడ సభ నిర్వహించారు. అక్కడ నుంచి పక్కనే నర్సీపట్నం చేపల మార్కెట్కు వెళ్లారు. అక్కడ వ్యాపారులతో మాట్లాడారు. ఆ తర్వాత పాత బస్టాండ్లో ఉన్న ఒక చిన్న పాక హోటల్‌కి వెళ్లి టిఫెన్ చేశారు. ఆ తర్వాత నర్సీపట్నం బస్సు స్టాండ్కు చేరుకున్నారు. అక్కడ నుంచి పల్లెవెలుగు బస్సులో టికెట్ తీసుకొని మాకవరపాలెం వరకు ప్రయాణికులతో కలిసి వెళ్లారు. బస్సులో ప్రయాణిస్తున్న ఓటర్లు తమకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎం రమేష్‌పై దౌర్జన్యం చేయడం ఎంత వరకు సమంజసం..?

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, మే 5, ప్రభాతవార్త



దేవరాపల్లి మండలం తారువా గ్రామంలో బీజేపీ నాయకులు ప్రచారానికి వెళితే వారిపై దౌర్జన్యం చేసి కార్లను ధ్వంసం చేసి అక్కడ ముఖ్య నాయకులపై దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని మాజీ మంత్రి, నర్సీపట్నం ఎన్డీఏ కూటమి అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆదివారం ఆయన మీడియాకు ఒక వీడియోను విడుదల చేశారు. ప్రచారానికి వెళ్లే బిజెపి నాయకులను కొట్టాల్సిన పని ఏముందని ప్రశ్నించారు. అయితే దాడికి గురైన వారిని పరామర్శించడానికి అనకాపల్లి ఎన్డీఏ ఎంపి అభ్యర్థి సీఎం రమేష్ వెళితే ఆయనపై కూడా దౌర్జన్యం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇంత జరుగుతుంటే అక్కడి పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ఏడు నియోజకవర్గాల్లో ఎన్డీఏకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ ఎంపిగా పోటీ చేస్తున్న బూడి ముత్యాలనాయుడు ఓటమి భయంతో దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, ఇది పద్ధతి కాదన్నారు. నిన్న బలిఘట్టంలో తాను పాదయాత్ర చేస్తుంటే పాదయాత్ర పై దాడులకు ప్రయత్నించారని, అయితే తమ సైన్యాన్ని చూసి పారిపోయారన్నారన్నారు. ఎన్నికల్లో ఎవరి ప్రచారాలు వారివేనని, అంతేకానీ ఓడిపోతామనే భయంతో దౌర్జన్యానికి, దాడులకు పాల్పడితే మీకంటే రౌడీయిజం చేయగలమని, అది మా సంస్కృతి కాదన్నారు. ప్రధానమంత్రితో నేరుగా మాట్లాడే కెపాసిటీ ఉన్న సీఎం రమేష్ పై దౌర్జన్యం చేస్తుంటే పోలీసులు చూస్తూ ఊరుకోవడం సరికాదన్నారు. దేవరాపల్లి పోలీస్ స్టేషన్లో ఉన్న సీఐ, ఎస్సైలు, పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్పీని కోరారు. ఈ నెల 6న సాయంత్రం 4 గంటలకు ప్రధాని మోదీ అనకాపల్లి వస్తున్నారని, 4 గంటల కల్లా దేవరాపల్లి పోలీసులు, దౌర్జన్యం చేసిన వైసీపీ నాయకులను అరెస్టు చేయాలని, లేదంటే ప్రధాని మంత్రి సమక్షంలోనే ధర్నా చేస్తామని హెచ్చరించారు. అలాగే రాజీనామాలు చేసిన వాలంటీర్ల చేత ప్రజలకు డబ్బులు పంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టిసారించాలన్నారు.

## భగవద్గీత పట్ల చిన్నారుల్లో ఆసక్తిని పెంపొందించాలి

### భగవద్గీత వేసవి శిక్షణ తరగతులు

మునగపాక, మే 5, ప్రభాతవార్త



భగవద్గీత పట్ల చిన్నారుల్లో ఆసక్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో తోటాడలో శ్రీ ఆదినారాయణ స్వామి రాజ యోగాశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నుంచి వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులను ప్రారంభించారు. మేనేజింగ్ ట్రస్టీ సూరిశెట్టి సుషుమ్న కుమార్ సారధ్యంలో మూడు బృందాలుగా ఏర్పడి చిన్నారులకు భగవద్గీత యొక్క సారాంశాన్ని వివరించి పుస్తకాలు అందజేశారు. పిల్లలచే శ్లోకాలను కంఠస్థం చేయించారు. తోటాడ, సిరసపల్లి, నారాయుడు పాలెం, గవర్ల అనకాపల్లి ప్రాంతాల నుంచి చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. పిల్లలందరికీ మజ్జిగ,ప్రసాద వితరణ చేశారు. ప్రతి ఆదివారం ఉదయం 10గం.కు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఆరిల్లోవ బీటీ రోడ్ నిర్మాణం పనులను..

### ఒక్క రూపాయి కూడా నిధులు రాకపోయినా పనులు పూర్తి చేస్తున్నాం -కల్వర్టులు నిర్మాణం త్వరలో ప్రారంభిస్తాం : ఆర్ అండ్ బి శాఖ ఈఇ బాలసుందరబాబు

గొలుగొండ, మే 5, ప్రభాతవార్త



నర్సీపట్నం నుండి దేవీపట్నం వెళ్లే రహదారిలో ఆరిల్లోవ అటవీ ప్రాంతంలో బిటి రోడ్డు నిర్మాణ పనులను ఆర్ అండ్ బి శాఖ ఈఇ బాలసుందర బాబు ఆదివారం పరిశీలించారు. మూడున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ఎట్టకేలకు అటవీశాఖ రావడంతో 8నెలల క్రితం పనులు ప్రారంభించారు. ఎట్టకేలకు నిధులు రాకపోయినా కల్వర్టులని పక్కనపెట్టి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టామని ఈఇ తెలిపారు. ఈ నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించిన ఈఇ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి ఒక రూపాయి నిధులు కూడా ఇక మంజూరు కాలేదని అన్నారు. అయినప్పటికీ ప్రజా అవసరాల నిమిత్తం వాహనదారులకు ఇబ్బంది కలగకుండా బీటీ నిర్మాణం పూర్తి చేస్తున్నామని తెలిపారు. అయితే గత తొమ్మిదేళ్లలో రోడ్డుకు ఇటువంటి మెయింటినెన్స్ లేకపోవడంతో ఏర్పడ్డ భారీ గోతులు పరిస్థితి ఏమిటంటే ప్రశ్నించగా వాటిని పూర్తిగా కప్పి రెండు లేయర్ల బీటీ నిర్మాణం చేస్తున్నామని ఇకమీదట ఎటువంటి సమస్య తలెత్తదని ఈఇ స్పష్టం చేశారు. మూడున్నర కిలోమీటర్ల రోడ్డు ఒక లేయర్ పూర్తిచేసుకుని రెండవ లేయర్ నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. త్వరలోనే కల్వర్టుల నిర్మాణం కూడా చేపడతామని వాహనదారుల ఇక్కట్లకు కొంతమేర ఉపశమనం లభిస్తుందని అన్నారు. నిధులు మంజూరు కాలేదని దీంతో చెల్లింపు జరగలేదన్నారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్మాణం చేపట్టామన్నారు. బీటీ రోడ్డు మొత్తం పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో జరుగుతుందని వాహనదారులు ఎవరు ఆధైర్యపడవద్దని రోడ్డుకి ఎటువంటి డ్యామేజీలు జరగవని స్పష్టం చేశారు.

## జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ వినియోగం 1222

### హెూమ్ ఓటింగ్ వినియోగించుకున్న 68 మంది ఓటర్లు : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత

పాడేరు, మే5, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన వివిధ కేటగిరీల అధికారులు, సిబ్బందిలో ఆదివారం 1222 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. అదేవిధంగా మరో 68 మంది 85సం.లు పైబడిన వయసు గల ఓటర్లు, పిడబ్ల్యుడి ఓటర్లు హెూమ్ ఓటింగ్‌ను వినియోగించుకున్నారని ఆమె తెలిపారు. 28- అరకు వ్యాలీ నియోజకవర్గంలో 288 మంది పోస్టల్ బ్యాలెట్ ఏడుగురు హెూమ్ ఓటింగ్, 29-పాడేరు నియోజకవర్గంలో 387 మంది పోస్టల్ బ్యాలెట్, 37 మంది హెూమ్ ఓటింగ్, 53- రంపచోడవరం నియోజకవర్గంలో 547 మంది పోస్టల్ బ్యాలెట్, 24 మంది హెూమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ విజయ సునీత వివరించారు.

# దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు ప్రజల సమస్యలు విన్న వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు వెంకటేశ్వరనగర్ గ్రామస్తులు యూత్ ఆధ్వర్యం లో ఆదివారం టీడీపీ. జనసే న, బిజెపీ పార్టీల కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ ముఖ్యఅతిథిగా ఆహ్వా నించి వారికి వెంకటేశ్వరనగ ర్‌లో గల సమస్యలను విన్న వించి వంశీకృష్ణకు వెంకటేశ్వర నగర్ ప్రాంతం ప్రజల ముక్తకంఠంతో జనసేన పార్టీకి వంశీకృష్ణ శ్రీనివా స్‌కి మద్దతు తెలిపారు. సమస్యలు అన్ని పరిష్కార దిశగా చర్యలు చేపడతామని వచ్చేది కూటమి ప్రభుత్వం ప్రజలు ఆశీర్వాదంతో విశాఖ దక్షిణం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దక్షిణ నియోజకవర్గం ప్రజలకు కార్యకర్తలకు మరింత అండగా తోడ్పాటుని అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మోపాడ గోవింద్ వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో దువ్వి గోవంద్ జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్, టీడీపీ నాయకులు ఉరికిటి గణేష్, అంగటి శ్రావణ్, కర్రి చిన్ని జోగ అప్పలస్వామి పెసల శివ, ఇళ్లపు శ్రీను, నక్కిళ్ల త్రినాథ్ ఈశ్వర్ అక్కిరెడ్డి రామకృష్ణ గండిబోయిన నరసింహారావు నొడగల రాజు, గోలగాని లచ్చ చిడమ రాంబాబు, దుక్కా హేమలత, జోగా వాణి, గురువులు, జోగ రాజు అల్లు రామరావు, కుమార్ దువ్వి, లోకేష్, నోడగల సతీష్, గొలగాని శ్రీను, బీసీపు యశోధ, శివ గొలగాని మహేష్ కీలాని వెంకటేశ్ పరిపాలన ఊటగడ్డ కోనా బాబురావు, పీతల బుల్లి టీమ్ 29వ వార్డు టీడీపీ బీజేపీ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ చెప్పారు. ఆదివారం గోపాలపట్నం కుమారి కళ్యాణమండప ంలో జరిగిన కాపు, తెలగ బలిజ కులా ల ఆత్మీయ సమావేశంలో ఆయన పా ల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలకు సమాన ప్రాతిపాదికన సంక్షేమ పథకాల అందిస్తూ ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి మంచి పరిపాల న అందించారని అన్నారు. ప్రజా సంక్షేమానికి సంబంధించిన మేనిఫెస్టో అంశాలు ప్రజలకు ఎంతోమేలు చేస్తామని వీటిని ఓటర్లకు వివరిస్తూ ఓటును అభ్యర్థించాలని సూచించారు. వైసీపీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిసుందని హామీ ఇచ్చారు. పశ్చిమ నియోజక వర్గంలో ఉన్న కాపు తెలగ బలిజ కులస్తుల సమస్యలపరి ష్కారానికి ఎప్పుడు ముందుంటానని పిలిస్తే పలుకుతానని హామీ ఇచ్చారు. నియోజక వర్గం ఇప్పటికే 255 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు గుర్తు చేశారు. అలాగే బడుగు బలహీన వర్గాల వారికి అపేక సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. సొంత నిధులతో పెన్షన్లు విద్య, వైద్యానికి సంబంధిం చిన ఆర్థిక సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. మంచికి చెడుకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు.ఈసమావేశంలో ఎన్నికల సహా పరిశీలకులు పేడాడ రమణకుమారి పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అభివృద్దిని చూసి ఆదరించండి

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆదివారం 54వ వార్డు 3స్టార్ వాక ర్స్ క్లబ్‌లో ప్రచారం నిర్వహించారు. ఈసంద ర్భంగా ప్రతి ఒక్కరిని పరిచి యం చేసుకుంటూ గత ఐదు సంవ త్సరాలులో ఈ ప్రభుత్వం హాయా ంలో ఈ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమలను వివరించా రు. ఈ వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ చల్ల రజిని ఈశ్వరరావు, వార్డు నాయకులు చిరంజీవి సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జోరు ప్రచారంతో దూసుకుపోతున్న కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



విశాఖలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీభరత్ ఆదివారం జోరుగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టవలసిన ఆవశ్యకతను వివరించారు. తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామ క్రిష్ణబాబు విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి, శ్రీభరత్ సతీమణి తేజస్వి నితో ఆర్ కె బీచ్‌లో వాకర్స్‌ను కలిసారు. బీచ్‌లో వాలీబాల్ క్రీడాకారులతో కలిసి సందడి చేశారు. వాకర్స్‌ను అడిగి విశాఖలోని ప్రధాన సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్ కె బీచ్ నుంచి వై ఎం సీ ఎ వరకు సాగిన ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున వాక్సర్స్ శ్రీభరత్ దంపతులను కలిసేందుకు ఉత్సాహం చూపించారు.

# వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



మైనారిటీ వర్గాల అభ్యున్నతికి వైసీపీ ప్రభుత్వం అవిరిళ కృషి చేస్తుందని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్య ర్థి ఆడారి ఆనంద్‌కుమార్ చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పలు చర్చలను సందర్శించారు ఆయా చర్చ్‌లు పాస్టర్లు ఆనంద్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పర్దనలు చేశారు. మైనార్టీ వర్గాల సమ స్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు మైనార్టీ వర్గాలందరూ వైసీపీకి మద్దతు తెలిపాలని ఆకాంక్షించారు. గత 19 నేఎలలుగా నియోజకవ ర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రస్తావించిన ఆయన నియోజకవర్గంలోని నిరుపేదలకు సొంత నిధులతో పెన్షన్లు విద్యా వైద్యానికి సంబంధించి నిధులు సహకారం అందించినట్లు గుర్తు చేశారు. ఎటువంటి పదవులు లేకుండానే ఇంత అభివృద్ధి చేసిన తనను ఎమ్మెల్యేగా విజయాన్ని చేకూరిస్తే మరిం త అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఆడారి వెంట వైసీపీ నేతలు వున్నారు.

# ఈ నెల 6న దేశ ప్రధాని బహిరంగ సభ

7వ పేజీ తరువాయి..

విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతం ప్రధాని స్థాయిలో గతంలో ప్రధాని ఇందిరా గాంధీ రాగా ఆ తరువాత మోడీ వస్తున్నారు. మోడీతోపాటు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి కోణతాల రామకృష్ణ తోపాటు పలువురు పాల్గొనున్నారు.

ప్రభాత వార్త

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

చోడవరం, మాడుగుల, కశింకోట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 13-05-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెం. 9848306312

# సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే వైసీపీని గెలిపించండి

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు జీవీఎంసీ 55వ వార్డు లో వార్డు కార్పొరేటర్ కెవి ఎన్ శశికళ ఆధ్వర్యంలో గవర తాటిచెట్ల పాలెం, సాక్షి గణపతి ఆలయం ధర్మా నగర్ తిక్కవాణిపాలెం ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈప్రచారంలో స్థానిక ప్రజలు ఆయనకు అడుగడుగునా హారతులు పట్టి స్వాగతించారు ఈసం దర్భంగా గత ఐదు సంవత్సలలో ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటి కరపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలు 99శాతం నెరవేర్చి మీఇంటిలో మంచి జరిగితేనే ఓటు వేయండి అని ధైర్యంగా చెప్పిన



ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి అని అన్నారు. అలాంటి సంక్షే మానికి అభివృద్ధి కొనసాగాలి అంటే ఈవచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు చొక్కాకుల వెంక టరావు, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు ఎన్నికల నాయకులు పార్టీ శ్రేణులు యువజన విభాగం నాయకులు గృహ సారథులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

విశాఖపట్నం,మే 5 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున జిల్లాలోని ఓటర్లకు పిలుపునిచ్చారు. జిల్లలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకునే కార్యక్రమం ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు,ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఆదివా రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే జిల్లా ఇతర జిల్లాల ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు ను వినియోగించుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. ఏడు నియోజకవర్గాలకు సంబంధించి ఏడు కేంద్రాలను ఇతర జిల్లాల ఉద్యోగులు వారి కేంద్రాన్ని తెలుసుకునేలా రిసెప్షన్ సెంటరును ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఏ జిల్లా వారు ఏ గదికి వెళ్లాలనేది స్పష్టంగా తెలియజేసేలా పెద్ద పోస్టర్లను అతికించడం జరిగిందని వేసవి దృష్ట్యి ఓటర్లుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు షామియానా, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ఈ నెల 5 నుంచి 8వ తేదీవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొన్ని శాఖలకు ప్రత్యేక తేదీలు కేటాయించామని తద్వారా వారు వారికి కేటాయించిన రోజున వచ్చి ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుం దని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. 7,8 తేదీల్లో హోం ఓటింగ్ ప్రారంభం.. ఈ నెల 7,8 తేదీల్లో హోం ఓటింగ్ కార్య క్రమం జరగనుందని వాటికి సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయని అన్నారు. ఆ రెండు రోజుల్లో వినియోగించుకోలేక పోయిన వారికి 9వ తేదీన ప్రత్యేక అవకాశం కల్పించినట్లు స్పష్టం చేశారు. అలాగే ఈ నెల 13వ తేదీన ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు పార్లమెంటు శాసనసభ నియోజవర్గాలకు సంబంధించి పెద్ద ఎత్తున ఓటర్లు తరలివచ్చి తమ ఓటుహక్కు ను వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. గత ఎన్నికలల్లో 66 శాతం ఓటింగ్ నమోదైందని ఈ ఎన్నికల్లో 80శాతం ఓటుహక్కును వినియోగించుకునేలా జిల్లాలో స్వీప్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి ఓటర్లలో అవగాహన కల్పించినట్లు చెప్పారు. జిల్లాలో 1991 పోలింగ్ కేంద్రాలు ఉండగా,502 క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి ,ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. అన్ని చోట్ల వెబ్‌కాస్టింగ్, సూక్ష్మ పరిశీలకులు, వీడియోగ్రాఫర్లను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. వేసవి దృష్ట్యా ప్రతి కేంద్రం వద్ద షామియానా, కూర్చీలు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించనున్నాట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులు కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒకరు కూడా తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించేలా ఆదేశాలు జారీచేశామన్నారు. కావున జిల్లాలోని ప్రతి ఓటరు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యమ్రంలో జేసి. కె. మయూర్, అశోక్, జీవిఎంసీ ఏడీసీ కె.ఎస్.విశ్వనాధన్ పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అదీప్‌రాజ్ గెలుపు నల్లేరుమీద నడకే గతంలో ఆయన చేసిన అభివృద్దే ఆయనను గెలిస్తూంది

విశాఖపట్నం,మే 5 ప్రభాతవార్త

వైసీపీ పెందుర్తి నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్‌రాజ్ గెలుపు నల్లేరుమీద నడకేనని నియో వర్గంలో ప్రజలు అనుకుంటున్నారు. చిన్న వయస్సులోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుండి ఎమ్మెల్యేగా ఎదిగారు స్వగ్రామం పెందుర్తి దగ్గర రాంపురం కావడంతో విశాఖనగర శివారుల్లో ఉండటంతో అభివృద్ధిలో వెనుక పడిపోతున్నామని గుర్తించి తాను నియోజవర్గాన్ని ముందుకు తీసుకొని వెళ్లాలని కంకణం కట్టుకున్నారు. ఇదే తరువుగా ఎమ్మెల్యే కాకముందు నుండి నియోజవర్గ అభివృద్ధికి కృషి చేశారు. అయితే ఆయన సేవలను గుర్తించిన వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేటికెట్ కేటాయించారు. వెలమసామాజిక వర్గానికి చెందిన ఆయన అన్ని కులాలను కలుపుకుంటూ పోవడం ఆయన నైజం. దీంతో ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బండారు సత్యనారాయణ మీద భారీ విజయంను స్వంతం చేసుకున్నారు. ఒక సీనియర్ నాయకు డిపై విజయం సాధించడం అంటే సామాన్య విషయం కాదు కానీ అది అదీప్ స్వంతం చేసుకున్నా రు. దీంతో ఆయన ఎదురులేని నాయకుడిగా ఎదిగారు. పెందూర్తి నియోజవర్గం అభివృ ద్ధి చెందడంలో ఆయన చేసిన కృషి మరువలేనివని నియోజవర్గ ప్రజలు కూడా కొనియాడు తున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలోగాని,పార్టీలకు అతీతంగా ఆయన పేదల కు అందించిన సేవలు గాని ప్రజలు మరచిపోలేకపోతున్నారు. దీంతో వేరే పార్టీల నాయకులు అభిమా నులు కూడా ప్రత్యేక్షంగా, పరోక్షంగా కూడా అదీప్‌రాజ్‌కు జైకొడుతున్నారు. ఆయన 21 ఏళ్లకే సర్పంచ్‌గా అరంగేట్రం చేసిన వైఎస్సా ర్ సి.పి అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ పెందుర్తి నియోజక వర్గ వైఎస్సా ర్ సిపి భాధ్యతలు చేపట్టారు. జూనియర్లను, సినియర్లను కలుపు కుంటూ పార్టిని సమర్ధవంతంగా నడిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోరాట స్ఫూర్తితో అనుక్షణం ప్రజా సమస్యల పై పోరాడి నాయకుడిగా రాటుదేరారు. సర్పంచ్‌గా 70మంది నిరుపే దలకు తన సోంత నిధులతో ఇళ్లు కట్టించి అందజేశారు. నియోజకవర్గంలో 33 వేలమందికి ఇళ్ళ స్థాలాలు ఇళ్లు మంజూరు చేసిన ఘనత అదీప్‌రాజ్‌ది. కరోనా సమయంలో ప్రభుత్వ నుంచి అందిన సహాయంతో పాటు తన సోంత నిదులు 2కోట్లు పైగా వెచ్చించి నిరుపేదలకు నిత్యావసర సరుకులు,మందులు అందజేశారు.

## అభివృద్ధి అదిప్‌రాజ్ టాప్ -

ఎమ్మెల్యే అదిప్‌రాజ్ ప్రతిపాదనతో పెందుర్తి సబ్బవరం రహదారి పున:నిర్మాణ పనులు 14 కోట్లుతో చేపట్టారు. అదే విధంగా బి,ఆర్.టి.సి. రహదారి 2.99 కోట్లతో,పెందుర్తి పునగానిపాలెం రోడ్డు 1-98,జివిఎంసి విలీన ప్రాంతాలలో పార్కులను 20 కోట్లుతో అభివృద్ధి, సబ్బవరం పెట్రో యూనివర్సిటి 9వార్డులో 20కోట్లు పెట్టి హస్పటిల్ నిర్మాణం 8కోట్లు పెట్టి పాలటెక్నిక్ కాలేజ్ నిర్మాణం చేపట్టారు. అభివృద్ధి అంటే అదిప్‌రాజ్ అనే విధంగా నియోజకవర్గంలో పని చేసిన జననేత అయ్యారు. దీంతో 2014 ఎన్నికల్లో కూడా తిరిగి అదీప్‌రాజ్‌కే కేటాయించారు. ఎంతో దూరదృష్టితో ఆలోచనలు చేస్తున్నా జగన్‌మోహన్‌రెడ్డి కూడా అదీప్‌కు ఎమ్మెల్యే టికెట్టు ఇస్తేనే తాను అనుకున్న 175కు 175 విజయం సాధించగలమని భావించారు. దీంతో ఆయనకు పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు దక్కించుకున్నారు. అయితే మరోవైపు కూటమి అభ్యర్థిగా పంచకర్ల రమేష్‌బాబును జనసేన తరుపున బరిలోకి దింపారు. ఆయనకూడా గతంలో వైసీపీలో ఉండి పెందుర్తిలో అదీప్‌రాజ్‌కు కాదని తనకు టికెట్టు దక్కదని తెలుసుకొని జనసేనలోకి మారిపోయారు. దీంతో ఆయనకు జనసేన పార్టీ తరుపున పెందుర్తి నియోజవర్గంలో టికెట్టు వచ్చింది. కానీ ఆయన విశాఖేతర వాసి కృష్ణా జిల్లాకు సంబంధించిన వ్యక్తి కావడంతో ఓటర్లు కొంతమేర ఆలోచనలు చేస్తున్నారు. అదీప్‌రాజ్ స్థానికుడు కాబట్టి ఇక్కడే నివాసం ఉంటారని తమకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ కనబడతారని ఒక నమ్మకంపై ఉన్నారు. ఏదిఏమైనా ఈ సారికూడా పెందుర్తి నుండి అదీప్ విజయం సాధిస్తారని నియోజకవర్గ ఓటర్లు నమ్మకంతోనే ఉన్నారు.

# సీఎంగా జూన్ 9న చంద్రబాబు ప్రమాణస్వీకారం

విశాఖపట్నం,మే 5 ప్రభాతవార్త

రాష్ట్రమంతా 160 అసెంబ్లీ స్థానాల్లో గెలిచి కూటమి చరిత్ర సృష్టించబోతోందని,జూన్9న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని మాజీ మంత్రి భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఎంవిపి కాలనీలోని ఆయన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమికి రోజురోజుకు జనం మద్దతు అనూహ్యంగా పెరుగుతోందని, రాయలసీమలోని వైసీపీ కంచుకోటలు సైతం బద్దలు కానున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని 34 స్థానాల్లో కూటమి 30కి పైగా స్థానాలు గెలవబోతోందని పేర్కొన్నారు. కూటమి ప్రజాగళం మేనిఫెస్టోను పాత పథకాకే పరిమితం చేశారని, 3వేల పెన్షన్ ను 2029 ఎన్నికల సమయానికి 3500చేస్తాననడం పేద ప్రజలను మధ్య పెట్టడమేనని చెప్పారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇస్తున్న రూ.200 పెన్షన్‌ను 10 రెట్లుకు అంటే రెండువేల రూపాయాలకు పెంచిన ఘనత చంద్రబాబు కు దక్కుతుందన్నారు. ఆ రెండు వేల పెన్షన్‌ను మూడువేలకు చేయడానికి వైసీపీకి అయిదేళ్లు హాస్యస్ప దమని అన్నారు. కూటమి మేనిఫెస్టో హామీలను అమలుకు ఇప్పుడు తమ ప్రభుత్వం ఖర్చు చేస్తున్న 70 వేల కోట్లకు మించిన నిధులు ఎలా తెస్తారని వైసీపీ నేతలు ప్రశ్నించడాన్ని తప్పుబట్టారు. జగన్‌మో హన్‌రెడ్డిలా తప్పులు చేసి బటన్‌నొక్కడం కాకుండా సంపద సృష్టించి సంక్షేమాన్ని అందించడం చంద్రబాబుకు తెలుసునన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నిక్కర్లు వేసుకున్నప్పుడే అన్న ఎన్టీఆర్ రెండురూ పాయలకు కిలో బియ్యం,హౌసింగ్,పెన్షన్ వంటి పథకాలతో ఆంధ్రరాష్ట్రానికి సంక్షేమాన్ని పరిచయం చేశారని గంటా చెప్పారు. లూలుమాల్, అమరరాజు వంటి ఉపాధి అవకాశిలిచ్చే పరిశ్రమలను పక్క రాష్ట్రాలకి తరలిపోవడం వల్ల యువతకు ఉద్యోగావకాశాలు సహా రాష్ట్ర ఆదాయం కూడా తరలిపోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. నిరాశ, నిస్పృహల్లో జగన్... ఈ ఎన్నికల్లో ఘోరమైన పరాభవం ఖాయమనే నిస్పృహతో జగన్‌మోహన్‌రెడ్డి గులకరాయి సంఘటనలా తనపై దాడుదుల చేయిస్తున్నారని జగన్ పై ధ్వజమెత్తారు, దాడికి గురైన బీజేపీ కార్యకర్తను పరామర్శించడానికి వెళ్లిన అనకాపల్లి కూటమి అభ్యర్థి సిఎం రమేష్ పై బాధ్యతాయుతమైన డిప్యూటీ సీఎం పదవిలో ఉన్న బూడి ముత్యాలనాయుడు దాడిని తీవ్రంగా ఖండించారు. పాతికేళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడూ చూడలేద న్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విశాఖ ప్రజలంతా మా కుటుంబం

**వారే నాకు బలం...అండ...దండ-ఓటేసి ఆశీర్వదించండి.. -పార్లమెంటులో విశాఖ గళాన్ని వినిపిస్తా-వైసీపీ అభ్యర్థి బొత్స ఝాన్సి**

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



విశాఖ ప్రజలంతా తమ కుటు ంబమనీ ఆ కుటుంబమే తన బలమని వారే తనకుండగా ఉంటారని ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. ఈ ప్రాంతం నుంచి పోటీ చేసే అవకాశ మిచ్చి పుట్టినింటికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉంటూ తనను ఓటు రూపం లో అశీర్వదిం చాలని ఆమె అభ్యర్థిం చారు. పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌తో కలిసి ఆదివారం నాడు గోపాలపట్నంలో నిర్వహిం చిన కాపు బలిజ, తెలగ, తూర్పు కాపుల ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖను ఉత్తరాంధ్రను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లి వెనకబాటు తనాన్ని దూరం చేసేందుకు కట్టుబడి ఉన్న మన ముఖ్యమంత్రి సీఎంగా చేసుకోవానికి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని విశాఖ పార్లమెం టు అభ్యర్థి బొత్స ఝాన్సి కోరారు. కన్న వారి ప్రాంతంలో జరుగుతున్న సమావేశంలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందన్నారు. అనునిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ అనునిత్యం వారి సేవలోనే ఉండే తనకు ఓటు వేయాలని కోరారు. బిసిలంటే వెనుకబడిన వర్గాలు కాదని బ్యాక్ బోన్ వర్గాలంటూ నిర్ధిష్టంగా ప్రకటించి ముఖ్యమంత్రి వారికి అన్ని విధాలుగా ప్రాధాన్యత నిస్తున్నారని అందులోనూ రాజకీయంగా కూడా అవకాశాలు కలిసస్తూ వారి ఉన్నతికి దోహదం చేస్తున్నారని అందులో భాగంగానే బిసి మహిళలనైన తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం లభించిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తానని ప్రకటించారన్నారు. విశాఖ ప్రజలకు లభించిన అ అవకాశాన్ని వినియోగించుకుని జగన్మోహన్ రెడ్డి కివైసీపీ అండగా ఉంటూ ఉత్తరాంధ్రకు గుండెకాయలాంటి విశాఖనులక్ష కోట్ల రూపాయల ప్రణాళిక తో రూపొందించిన విజన్‌తో సంపూర్ణంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈవిషయంలో పొరపాటు చేస్తే తీవ్రంగా నష్టపోతామని ఆమె హెచ్చరించారు. ఈ ఆత్మీయసమావేశంలో విశాఖ డిప్యూటీ మేయర్ శ్రీధర్, బెహరా భాస్కర్ సత్యనారా యణ, ఉమారాణి, సురేష్ తదితరులు పాల్గొన్నారరు.

# ఓట్లు వేయాలి బ్రతుకులు దిద్దుకావాలి

**అభివృద్ధికి మారుపేరు గణబాబు... నిజాయితికి అద్దం శ్రీభరత్ - విద్య ఉద్యోగం మన పిల్లల భవిష్యత్తు కోసం టిడిపిని గెలపించాలి - హీరో బాలకృష్ణ కుమార్తె, శ్రీభరత్ సతీమణి తేజస్విని**

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

ఓట్లు వేయాలని చక్కని బ్రతుకులు తీర్చు దిద్దుకోవాలి అని హీరో బాలకృష్ణ కుమార్తె ఎంపీ అభ్యర్థి ఎం శ్రీభరత్ సతీమణి తేజస్విని అన్నారు. అభివృ ద్ధికి మారుపేరు గణబాబు, అని నిజా యితీకి అద్దం శ్రీభరత్ అని గుర్తించి రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి గెలిపించాలని ఆమె కోరారు. విద్య ఉద్యోగం మన పిల్లల భవిష్యత్తు అన్న విషయాన్ని గుర్తుంచుకుని మర్చిపో కుండా ఓటు హక్కునని వినియోగించు కోవాలన్నారు. తపపకుండా అందరి అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించాలని పిలుపు నిచ్చారు. 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో తేజస్విని మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరు ఓటు విలువను కాపాడాలన్నారు. మన సమస్యలను పార్లమెం ట్‌లో చర్చించి పరిష్కారాలు రాబట్టేందుకు శ్రీభరత్‌ను ఎంపీగా గెలిపించుకోవాలన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు ఉండాలని వాటి సాధనకు శ్రీభరత్ చిత్త శుద్ధితో ప్రయత్నిస్తా రని పేర్కొన్నారు. ఉద్యోగాల పేరుతో యువత తెలంగాణ బెంగళూరు వంటి దూరప్రాం తాలకు ఎందు పోవాలని ప్రశ్నించిన తేజస్విని మన తరుపున మాట్లాడ గలిగే శ్రీభరత్ అవసరం మీరంతా గుర్తించి గెలిపించాలన్నారు. ఉద్యోగాల నిలయంగా హైదరా బాద్‌ని తీర్చిదిద్దిన చంద్రబాబు నాయుడ ఏపీను అభివృద్ధి పదంలో నడిపించేందకు సిద్ధంగా ఉన్నారని తేజస్విని పేర్కొన్నారు. కార్పొరేటర్ బొమ్మిడి రమణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ విశాఖ లోలా అండ్ ఆర్డర్ దెబ్బ తిన్నాదని గంజాయి హబ్‌గా మరిపోయి విశాఖ నిర్వీర్యం అయిపోతుందని విశాఖ పశ్చిమ నియో జకవర్గం ఎమ్మెల్యే భార్య మధుమతి అన్నారు. ఏపీఎస్ఈబీ కాలనీ వంటి ప్రాంతాల్లో ఉన్న కొద్దిపాటి సమస్యల్ని ప్రస్తావించి రెండు ఓట్లు శ్రీభరత్, గణబాబులకు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలన్నారు.

# 34వ వార్డులో వైసీపీ భూస్థాపితం

**భారీగా యువత, మహిళలు జనసేనలో చేరిక - దక్షిణంలో కూటమి అభ్యర్ధికి ఎదురులేదు - గ్లాసు, గ్లాసు, సైకిల్ అంటూ నినాదాలతో దద్దరిల్లిన దక్షిణ వీధులు**

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



దక్షిణంలో మా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అంటూ 34వ వార్డు నుంచి 3వందల మంది యువకులు, మహిళలు జనసేన పార్టలోకి చేరారు. నేతాజి నగర్ లో స్ధానిక వార్డ్ ఇంచార్జి వాసు పల్లి నరేష్ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి అభ్యర్థి వంశీ కృష్ణ పార్టీలో చేరిన యువకు లకు మహిళలకు జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దక్షిణ నియోజకవర్గం అభివృ ద్దిలో పలు పంచుకోవడానికి జనసేన పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్ర మంలో చిట్టి బోయిన కనకరాజు, గండిబోయిన బాబురావు, నవీన్ సురేష్, ఈశ్వరరావు శ్రీను, అప్పల రాజు, కనకరాజు గణేష్, దుర్గ ప్రసాద్, శివనవీన్ కుమార్ శ్రీను కనకరాజు, చిన్న వెంకీ నాగమణి, యమునా భవానీ,స్వాతిలు చేరారు. టీడీపీ శ్రేణులు, బిజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత

**కాపులకు వైసీపీకి పెద్దాపీట వేసింది - పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆడారి, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ**

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పశ్చిమ నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కు మార్, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ చెప్పారు. కాపులకు వైసీపీ ప్రభుత్వం గుర్తించిందని వారికి పెద్దపీట వేసిందని అన్నా రు. ఆదివారం గోపాల పట్నం కుమారి కళ్యాణ మండపంలో జరిగి ఆత్మీయ సమా వేశలో ఆమె పాల్గొని ప్రసంగించారు. అన్ని కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆయా కులాలలకు ప్రత్యేక బడ్జెట్ను రూపొందించి అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, విశాఖ ఎంపీ అభ్యర్థి కిఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.న అలాగే బడుగు బలహీన వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. సోంత నిధులతో పెన్షన్లు విద్య వైద్యానికి సంబందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సహా పరిశీలకులు పేడాడ రమణికుమారి, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# నర్సీపట్నం-మాకవరపాలెం అయ్యన్న బస్సులో ప్రయాణం

**విన్నూతన రీతిలో ప్రత్యేక అకర్శణ నిలిచిన ప్రచారం**

మాకవరపాలెం మే 5 ప్రభాతవార్త :



నర్సీపట్నం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్ధి చింతకాలయ అయ్యన్న పాత్రుడు అదివారం విన్నూతన ప్రచారం ప్రచారం నిర్వహిం చారు. ఈమేరకు అదివారం ఉదయం నర్సీ పట్నం అర్‌టిసి కాంప్లెక్స్‌లో పెల్లెవెలుగు బస్సుల్లో కుమారుడు విజయ్ కలిసి మాకవరపాలెం వరకూ ప్రయాణం చేసారు. అయ్యన్న పాత్రుడు బస్సుల్లో బయలు దేరిన విషయం తెలుసుకున్న మాకవరపాలెం తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు స్ధానిక అర్‌టిసి బస్సు స్టాఫ్‌వద్ద భారీ స్థాయిలో మొహరించారు. మాక వరపాలెంలో అయ్య న్నపాత్రుడు బస్సు దిగే సమయానికి ఒక్కసారిగా అయ్యన్నకే అశ్చర్యం కలిగేలా నాయకులు కార్య కర్తలు జే,జే నాధాలు అయ్యన్న అశ్చర్యంతో అనందం పెల్లు బిక్కింది.40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో నాతో ప్రయాణిస్తున్న నాయకులకు కార్యకర్తలు రుణం తీర్చుకోనిదని అయ్యన్న చెబుతుంటే అక్కడ ఉన్న కార్యకర్తలు నాయకులు ఒక్కసారిగా జేజేలు కొట్టారు.మండల పార్టీ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు మాటా ్లడుతూ అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం నియోజవర్గంలో చేసిన అభివృద్ధి మరువలేనిదని మరింత అభివృద్ధి కావాలంటే అయ్యన్న కావాలన్నారు.టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు నాయకుడు మాత్రమే కాదని నర్సీపట్నం నియోజవర్గం ప్రజలు అసి ్ధగా అభివర్ణించారు.ఈఅస్థిని కాపాడుకొని మరింత అభివృద్ధి సాదించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల విజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖను దేశంలోని ప్రధాన ఆర్థిక నగరాల సరసన చేర్చేందుకు కృషి చేస్తాను

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

విశాఖను దేశంలోని ప్రధాన ఆర్థిక నగరాల సరసన చేర్చేందుకు కృషి చేస్తానని విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి శ్రీభరత్ తెలిపారు. దసపల్లా హోటల్‌లో వాకర్స్ క్లబ్ ఆర్యవైశ్య ప్రముఖులతో సమావేశం అయిన శ్రీ భరత్ విశాఖలో ఉన్న పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి చర్చించి వారి సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా విశాఖలో పర్యాటన ప్రాంతాల అభివృద్ధి పై దృష్టి పెట్టకపోవడంతో అనేక అవకాశాలు కోల్పోవలసి వచ్చిందన్నారు. పర్యాటకులను ఆకర్శించడం ద్వారా పర్యాటక అనుబంధ రంగాలైన ఆతిధ్యం ట్రావెల్స్ రంగాల్లో ఉపాధి అవకాశాలు కోల్పోవలసి రావడంతో అర్థికంగా రాష్ట్రం నష్టపోవఆల్సి వచ్చిందిని అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే విశాఖలో శాంతి భద్రతలు ప్రత్యేక దృషి సారిస్తామన్నారు. గంజాయి డ్రగ్స్ అడ్డంగా మారుతున్న విశాఖను తిరిగి ప్రశాంత వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఏ నగరానికి అయినా పెట్టుబడులు రావాలంటే అక్కడి వనరులతో పాటు శాంతిభద్రతలు ముఖ్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో నగరంలోన ప్రముఖ ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని నగరంలోని వ్యాపార పరిస్థితులను వివరించారు.

# కొత్తపల్లి గీతక్క.. రూటే సెపరేటు!..

## ఆమె గెలుపే గిరిజనుల అభిమతం -థింసా వేసినా.. డ్యాన్సు చేసినా -పాటలు హైలెస్సా -మహిళల ఉపాధి కోసమే బొన్సర్లు మోడిగీసిన "గీత" శిరోధార్యం

అరకులోయ, మే 5, ప్రభాతవార్త

అరకు ఎంపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత (గీతక్క) రూటే సెపరేటు అంటున్నారు గిరిజనులు. ఆమె ఏం చేసినా విన్నూత్నంగా ఉంటుందని, ఆమె మనసు వెన్న అని, ఆమె స్పజన శీలి అని కొనియాడుతున్నారు. అందుకు ఉదాహరణ వీజెస్లో ఆమె భద్రత నిమిత్తం మహిళా బొన్సర్లను నియమించుకున్నారు. ఈ విధంగానైనా మహిళలకు కాస్తయినా ఆర్థికంగా ఆమె కల్పించినట్లుయిందని వారి కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కమలం పువ్వును గెలిపించాలంటూ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేస్తున్న పాటలు కూడా అదరహో అంటున్నారు. గిరిజన సోదరులతో ఆమె థింసా వేసినా హైలెస్సో అంటున్నారు. తనను అరకు ఎంపీగా గెలిపించాలని కోరుతూ చేస్తున్న గ్రూప్ డ్యాన్సులు కూడా ఆహా అంటున్నారు. మొత్తమ్మీద జనం మెచ్చిన, నాయకులు నచ్చిన ప్రజాప్రతినిధురాలు కొత్తపల్లి గీతనని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు కొనియాడుతున్నారు. ఇప్పటికే ఆమె అరకు పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లోనూ కలియతిరిగారు. అన్నిచోట్ల ఆమెకు ప్రజాదరణ లభించింది. జనం నీరాజనాలు పలకగా, మహిళలు బ్రహ్మరథం పట్టారు.

### ఆమెకే ఎందుకు ఓటేయాలి..

కొత్తపల్లి గీత ఎస్టీ మహిళ కాదంటూ ప్రత్యర్థులు రచ్చ చేశారు. కానీ ఆ విషయం ఎప్పుడో కోర్టు ద్వారా సమాధానం వచ్చేసింది. ఆమెపై కేసులున్నాయని, బ్యాంకులకు రుణాలు చెల్లించలేదని ప్రతిపక్షాలు కోడ్కె కూశాయి. కానీ ఇప్పుడు సాక్షాత్తూ ఎన్నికల కమిషన్ కూడా నిభార్యయిన అభ్యర్థిగా కొత్తపల్లి గీత ప్రచారం ముమ్మరంగా సాగిస్తున్నారు. గత ఎన్నికల్లో ఆమెకు చాలా తక్కువ ఓట్లు వచ్చాయని జనం కావాలనే రచ్చ చేస్తున్నారు. దీనికీ సమాధానం ఉంది. ఆమె గతంలో కొత్తగా పార్టీ పెట్టారు. ఆ పార్టీ తరపున పోటీ చేశారు. అయితే బీజేపీ విధానాలు నచ్చి, ఆమె స్థాపించిన తన సొంత పార్టీని కమలం పార్టీలో విలీనం చేశారు. భారత దేశాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకు వెళ్తున్న మోడీ.. కొత్తపల్లి గీతను రంగంలోకి దించి అరకు ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆమె ఎస్టీ కాదంటూ సర్టిఫికెట్ వివాదానికి సంబంధించి కూడా కోర్టు క్లారిటీ ఇచ్చింది. మరెందుకు ఆమెకు ఓటేయకూడదు. ఆమె తన సొంత నిధులతో గ్రామాల్లో అభివృద్ధి చేసేందుకూ.. గీతాస్ ట్రస్టు ద్వారా గిరిజన గూడెల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, డిజిటల్ క్లాస్ రూంలు కల్పించినందుకూ.. అంతెందుకు.. ఆమె గతంలో ఇక్కడ ఎంపీగా చేసిన సమయంలోనే సుమారు రూ.5వేల కోట్లు ఖర్చు చేసినందుకూ అంటూ గిరిజనులే ఆమెకు మద్దతు పలుకుతున్నారు.

### మోడీ మెచ్చిన గీతమ్మ..

అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలేం కావాలి. గిరిజనులు ఏం కోరుకుంటున్నారు. నిరుద్యోగులకు ఎలా ఉపాధి కల్పించాలి. అనే విషయంలో కొత్తపల్లి గీతకు పూర్తి అవగాహన ఉంది. అందుకే ఆమె సాక్షాత్తు ప్రధాని మోడీతో ఇక్కడ సమస్యలు చర్చించారు. గతంలో ఆమె ఎంపీగా పని చేసిన సమయంలో ఇక్కడ కొన్ని ప్రాజెక్టుల్ని ప్రారంభించారు. అనేక పార్లమెంట్ సెషన్లో పాల్గొన్నారు. పార్లమెంట్ సమావేశాలకు అత్యధిక హాజరు ఉన్నట్టు చూసుకొన్నారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలకు హాజరై ఆమె తన గళం వినిపించారు. ఆమెకు అవార్డులేమీ కొత్తకాదు. ఆమెకు అభినందనలు మామూలే. అందుకే మోడీ కూడా ఆమెను అరకు ఎంపీగా పంపించారు. ఇదే విషయాన్ని టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్లకు కూడా చెప్పారు. ఈ గెలుపు మనకు అత్యంత అవశ్యకం అని మోడీ చెప్పారు. అంతేకాదు గీతమ్మ గెలుపు కోసం ప్రత్యేక బృందాల్ని పంపించారు. ఆర్ఎస్ఎస్కు చెందిన మరికొంతమంది ప్రత్యేక బృందాలను పంపించినట్టు తెలుస్తోంది. తనను ఎంపీగా గెలిపిస్తే దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉండిపోయిన ప్రాజెక్టుల్ని పూర్తి చేస్తానని కొత్తపల్లి గీత భరోసా ఇస్తున్నారు.

# దారకొండ సంతలో మత్స్య రాస విశ్వేశ్వర రాజు విస్తృత ప్రచారం

## అడుగడుగునా జన నీరాజనం

పాడేరు,(జికెవీధి),మే5, ప్రభాతవార్త



పాడేరు నియోజక వర్గం గూడెం కొత్తవీధి మండలం దారకొండలో పాడేరు వైఎస్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజు విస్తృతంగా పర్యటించారు. ధుప్పుల వాడ, ధారకొండ, సీలేరు, గుమ్మిరేవులు, గాలికొండ, పంచాయితీల్లో పలు గ్రామాల నుండి తరలి వచ్చిన వైసీపీ శ్రేణులు, బివిశ్వేశ్వర రాజు వారపు సంతలో ప్రచారం నిర్వహిస్తూ ప్రతి దుకాణాల్లో వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఈ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి గురించి వివరించి, మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఆశీసులతో ఎమ్మెల్యే అభ్యర్థి గా నన్ను ఎంపీ అభ్యర్థిగా తనూజ రాణికి నిలబెట్టారు. మమ్మల్ని మీ అందరు ఆశీర్వదించండి మన ప్రాంత అభివృద్ధికి తోడుగా ఉంటామని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకుని మరెన్నో సంక్షేమ పథకాలు మన గిరిజన ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకుందం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివరత్నం సర్పంచ్ నరిగట్ల రాజు, ఎంపీపీ బోయిన కుమారి, మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు అనంద్ దేముడు, లోత దేవుడు, స్థానిక ఎంపీటీసీ రామన్న, జీకే వీధి ఎంపీటీసీ నాగమణి, నాయకులు అరుణ్, గిరి ప్రసాద్, పిల్ల బుజ్జి, అంజి, గుమ్మరేవుల దుప్పులవాడ సీలేరు సర్పంచులు ఎంపీటీసీలు, ఇతర పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్... అన్ని ఏర్పాట్లు చేశాం : ఆర్ఓ గీతాంజలి

నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం ఉద్యోగులు ఉపయోగించు కోడానికి నక్కపల్లి ఆర్వో కార్యాలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని ఆర్వో కే.గీతాంజలి ఆదివారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆర్ఓ. కే.గీతాంజలి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాయకరావుపేట నియోజక వర్గానికి సంబంధించి 6 ,7,8 తేదీల్లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6గం.ల వరకు ఈ పోస్టల్ బ్యాలెట్ను ఉపయోగించుకోవచ్చని ఆమె చెప్పారు. ప్రతిష్టాత్మక భద్రత నడుమ ఈ పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేయడం జరిగిందని చెబుతూ 14 14 మందికి పోస్టల్ బ్యాలెట్ వేసే అర్హత ఉందని వీరందరూ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. నక్కపల్లి ఆర్ఓ కాలనీ ఆవరణలో ఆరు పోలింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశామని ఇది గమనించి వినియోగించుకోవాలని కోరారు.

# సీఎం రమేష్ పై దాడి అమానుషం

నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త



అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి సిఎం రమేష్పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మండలంలోని వేంపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ వేంపాడు ఎంపీటీసీ కుంచే మధు ఆదివారం స్థానిక విలేకరులకు తెలియచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి దాడులు చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. గ్రామ ఉప సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త అయినంపూడి అప్పలరాజు మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న అరాచకాలకు స్వస్తి చెప్పాలని లేకుంటే రానున్న రోజుల్లో ప్రజలే తమ ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు కమ్మిల శివరామకృష్ణన్ రాజు, ఉపాధ్యక్షుడు పల్లా రాంబాబు,అయినంపూడి రవి,కళ్ళేపల్లి పరమేశ్వరరావు (బుజ్జి)పల్లా నాగరాజు, కాండ్రకోట చిన్న, అప్పన్న, కమిడి వెంకట రమణ(శ్రీను), అయినంపూడి సూరిబాబు,చెందుకూరి సీతారామరాజు, కెళ్లేపల్లి రాము, కొల్లిఅప్పారావు, కమిడి బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# అనితమ్మను గెలిపించండి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్

నక్కపల్లి, మే 5, ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని జనసేన పార్టీ అధినేత, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాకినాడ జిల్లా తుని గొల్లప్రోలు సెంటర్ వద్ద జరిగిన వరహి యాత్రలో భాగంగా అక్కడ జరిగిన సభలో ఉమ్మడి నియోజకవర్గాలు కేంద్రమైన తునిలో ఆయన మాట్లాడారు కుటుంబాలను కలిపే వ్యక్తినే తప్ప కుటుంబాలను విడదీసే వ్యక్తులను కాదని అన్ని జనసేన లక్ష్యం అని చెబుతూ పాయకరావుపేటలో జెండా ఎగరాలని పోరాట యోధురాలు అనుభవం ఉన్న వ్యక్తి అని అనిత అమ్మను ప్రతి ఒక్కరు ఆదరించి గెలిపించాలని, ఒక్కొక్క సైనికుడు 100 మంది సైనికులు పనిచేసే విధానంతో మెజారిటీ తీసుకురావాలని, చెబుతూ పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు ప్రజలకు చూపించారు.

# పలువురు జనసేన పార్టీలో చేరిక..

పాయకరావుపేట, మే 5, ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పాయకరావుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో మాదిగ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తుమ్మలపల్లి కుమార్ కుటుంబ సభ్యులు బంధువుల సుమారు 200 మంది మహిళలతో జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అరుగుల దుర్గ, తుమ్మలపల్లి లక్ష్మి, ద్రాక్షరపు లవ కుమారి, నాగమణి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కంబాల జోగులకు.. ప్రతి గ్రామంలో ఆదరణ ...

## ఉపాధి కూలీలకు జగనన్న మేనిఫెస్టో వివరిస్తున్న కంబాల జోగులు

నక్కపల్లి/కోటవురట్ల, మే5, ప్రభాతవార్త



పాయకరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంబాల జోగులు ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి కార్యకర్తలు నుంచి ఉపాధి హామీ కూలీల నుంచి విశేష ఆదరణ పొందుతున్నారు. ఈ ప్రచారంలో భాగంగా తనదైన శైలిలో పల్లె గ్రామాల్లో దూసుకుపోతున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకున్న మహిళలు ప్రజలు ఎదుర్పడి ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. మా జగన్మోహన్ రెడ్డిని ఎన్నటికీ మర్చిపోమని అభివృద్ధి అంటే ఏంటో మేము ఏ విధంగా అభివృద్ధి చెందామనేది ఆయన మాకు ఒక రోల్ మోడల్ అని వారు కంబాల జోగులకు చెబుతూ ఆయనతో ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కంబాల జోగులు ఆదివారం కోటవురట్ల మండలం లోని పలు గ్రామాల్లో చిన్నా, మధ్య, తరగతి పరిశ్రమల చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ ఎన్ రాజు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి దత్తుడు బాబు రాజు, జెడ్పిటిసి, ఎంపీపీ, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు ఆధ్వర్యంలో ప్రచారాన్ని పెద్ద ఎత్తున కొనసాగించారు. ప్రతి పల్లెలో కంబాల జోగులు వస్తున్నాడని తెలియడంతో ఎదురుపడి హారతులు మా జోగులాంబ వచ్చాడని విజయం మీదేనంటూ స్వాగతం పలుకుతున్నారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను భవిష్యత్తు తరానికి చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గుమ్మానికి అడుగుపెడుతూ అభ్యర్థిస్తున్నారు. తనకు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులుగా పోటీలో ఉన్న బూడి ముత్యాల నాయుడుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాయకరావుపేట నియోజకవర్గం ఇక్కడ ప్రజలకు సేవ చేయమని, తనను రాజాం ప్రాంతం నుంచి పాయకరావుపేట వరకు పంపించారని మీరందరూ ఆదరిస్తారని నమ్మకం పూర్తిస్థాయిలో ఉందని మీ అందరి ఆశీస్సులు కావాలని కోరుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఉపాధి హామీ కూలీలు పలువురు రైతులతో కంబాల జోగులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ కార్యక్రమాలు మేనిఫెస్టోలో పొందుపరిచిన పలు విషయాలను వాళ్లకు వివరించారు. జగన్ బాబు కోసం మాకు చెప్పనవసరం లేదని ఈరోజు అన్ని విధాలుగా క్షేమంగా ఉన్నామన్న అభివృద్ధి చెందామన్న ఆయన పెట్టిన అనేకమైన కార్యక్రమాల వల్ల ఈరోజు సంతోషంగా ఉన్నామని కూలీలు చెప్పడంతో జోగులు సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎదురీదుతున్న "అ"ధర్మశ్రీ

## వెంటాడుతున్న అవినీతి -కానరాని అభివృద్ధి

విశాఖపట్నం, మే 2, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఎదురీదుతున్నారు. జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు మినహా ధర్మశ్రీ చెప్పుకోవడానికి నియోజకవర్గ అభివృద్ధి ఏదీ లేదనే చెప్పాలి. ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి ఏమీ చేయలేని ధర్మశ్రీ ఇపుడు ఏదేదో చేస్తానని ఇస్తున్న హామీలను ప్రజలు విశ్వసించడం లేదు. నియోజకవర్గంలో పూర్తిగా అధికార యంత్రాంగాన్ని చేతుల్లోకి తీసుకుని అంతులేని అవినీతికి పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ శాఖల నుంచి నెలవారీ మామూళ్లు అందుకోవడం అధికారంలోకి వచ్చిన వెంటనే పని మొదలెట్టేసారని, అలాగే అధికారుల బలహీనతలు గుప్పెట్లో పెట్టుకోవడంతో అధర్మం రాజ్యమేలుతోందని ప్రతిపక్ష పార్టీలు ఎప్పటినుంచో గోల పెడుతున్నాయి. వీటికి తోడు కుటుంబ సభ్యుల మితిమీరిన జోక్యం వైసీపీ పుట్టె ముంచింది. సెంటిమెంట్లు, దందాలు చేయడం, అక్రమార్కులకు కొమ్ము కాయడం పార్టీకి చెడ్డపేరు తీసుకువచ్చాయి. అలాగే జిల్లాలోని ఇద్దరు మంత్రులతో సఖ్యత లేకపోవడంతో అభివృద్ధి అన్నది కానరాలేదు. ఈ కారణాలతో పాటు ప్రభుత్వానికి అందిన సర్వేలలో కూడా చోడవరం గల్లంతు అవుతుందని తేలడంతో ధర్మశ్రీకి సీటు కష్టమని అంతా భావించారు. అయితే బలమైన కాపు సామాజిక వర్గంలో ప్రత్యామ్నాయ నాయకుడు లేకపోవడం, అభ్యర్థి మార్పు విషయంలో సమయం తీసుకునే వెసులుబాటు అధిష్టానంకు లేకపోవడంతో టిక్కెట్ మరోసారి దక్కింది. చోడవరంలో వైసీపీ బలహీనంగా ఉన్న కారణంగా ముఖ్యమంత్రి తన పర్యటన షెడ్యూల్ లో ఈ ప్రాంతాన్ని చేర్చారు. అలాగే వైసీపీ నుంచి కూటమిలోకి వలసలు మొదలు కావడం, దేశం అభ్యర్థికి రోజు రోజుకు ఆధరణ పెరుగుతుండడంతో వైసీపీ శ్రేణులలో గుబులు పుట్టిస్తోందట.

# మోడీ సభను విజయవంతం చేయాలి

## అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత

అరకు, మే 5, ప్రభాతవార్త



దేశాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న ప్రధాని మోడీ ఏపీ పర్యటనను విజయవంతం చేయాలని అరకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె ఆదివారం మీడియాతో మాట్లాడుతూ దేశ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఏపీలో ప్రచారానికి విచ్చేస్తున్న మన దేశ గుండెచప్పుడు మోడీ ఈ నెల 6, 8వ తేదీల్లో విచ్చేస్తున్నారని, ఏపీ ప్రజలంతా సాదర స్వాగతం పలికి, బహిరంగ సభల్ని విజయవంతం చేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

# పల్లాతోనే గాజువాక భవిష్యత్

## యువశక్తి సభకు పోటెత్తిన యువత -పల్లా వెంటే మేముసైతం అంటూ స్పష్టత -దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంది -స్టీల్ ప్లాంట్ను కాపాడుకుంటాం...యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం : గాజువాక కూటమి అభ్యర్థి పల్లా

గాజువాక, మే 5,ప్రభాతవార్త

"యువశక్తి" పేరుతో పాత గాజువాక తెదేపా కార్యాలయం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన సభకు కూటమి పార్టీలు జనసేన, బీజేపీ, తెదేపాకు చెందిన యువత పోటెత్తారు. పల్లా కార్తీక్(బెంగుళూరు) సారధ్యంలో జరిగిన సభకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసేన, టీడీపీ, భాజపా యువకులంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎన్డీఏ కూటమి విజయానికి సహకరించాలని కోరారు. ఐదేళ్ల పాటు పాలన చేసిన వైసీపీ యువత భవితను సర్వ నాశనం చేసిందని మండిపడ్డారు. ఇదే సందర్భంలో ప్రత్యర్థి గుడివాడ అమర్నాథ్ పైన తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. రెండున్నరేళ్లుగా పరిశ్రమల మంత్రిగా పనిచేసిన ఆయన రాష్ట్రానికి, ఆయన ప్రాతినిధ్యం వహించిన అనకాపల్లికి ఏం చేశారో చెప్పలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఒక్క పరిశ్రమను తేలేని ఆ మంత్రి నేడు స్టీల్ ప్లాంట్ కోసం తన పదవిని త్యాగం చేస్తానని ఊకదంపుడు ప్రసంగాలు చేస్తే ప్రజలు నమ్మరు గాక, ఛీ దరిస్తున్నారని అన్నారు. యువత అంతా ఎదురు తిరిగి ప్రశ్నించిన నాడే న్యాయం జరుగుతుందని తెలిపారు. విశాఖ స్టీల్ప్లాంట్ పరిరక్షణ కోసం ఏనాడైనా సదరు మంత్రి పోరాటం చేశాడా అని ప్రశ్నించారు. కూటమి విజయం సాధించిన తరవాత తప్పకుండా స్టీల్ప్లాంట్పై దృష్టి పెడతానని, ప్లాంటును రక్షించుకుంటామని తెలిపారు. కూటమికి అఖండ విజయం చేకూర్చడంలో యువత ముఖ్య పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్,జనసేన పిఏసీ సభ్యుడు కోన తాతారావు,భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,నేతలు గడసాల అప్పారావు, తిప్పల రమణారెడ్డి, కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి,గూటూరు శంకరరావు, సోంబాబు, రౌతు గోవింద్, కరణం కనకారావు,ఈటి శ్రీనివాస్, ఉరుకూటి తేజ, మొల్లి రామకృష్ణ,నమ్మి లోకేష్,లంక తేజ,సాయి కుమార్ నబన,అర్జున్ కుమార్,జనసేన ఢిల్లీ,వియ్యపు దిలీప్ కుమార్,మొల్లి మరిండ,మొల్లి వంశీ,సాయి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలు బెండు తీశారు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ నగరంలో పోలీసులు దొంగల వేట గావించి నేరస్తులకు బెండు తీశారు. ఈ ఏడాది ఏప్రిల్లో నమోదైన డెకాయిటీ, దోపిడీ, ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించడానికి పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను రంగం లోకి దించి దాదాపు నేరస్తులను కనిపెట్టారు. ఈ మేరకు ఆదివారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జాయింట్ సీపీ ఫకీరప్ప వీటికి సంభందించిన వివరాలను తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్లో నగరంలో మొత్తం 68 ఆస్తి నేరాలు నమోదైనట్టు జేసీపీ తెలిపారు. ఈ నేరాల్లో సుమారు రూ.53,98,953లు విలువైన సొత్తు దొంగిలించబడిందని చెప్పారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 66 మందినేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.37,63,170లు విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 49 కేసుల్లో 2 డకాయిటీ కేసులు, 1 దోపిడీ కేసులు, 7 పగటిపూట ఇల్లు బద్దలు కొట్టడం, 15 రాత్రి హౌస్లు పగులగొట్టడం, 3 స్నాచింగ్లు, 1 కారు దొంగతనం, 20 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా, మార్చి నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 454 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 167 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. ఏప్రిల్ నెలలో, సెంట్రల్ జైలు నుండి 39 మంది ఆస్తి నేరస్థులు విడుదలయ్యారనీ, జైలు నుంచి విడుదలైన వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అలాగే చాట్బాట్, సీఈఆర్ల ద్వారా దొంగిలించబడిన, కోల్పోయిన మొబైల్స్ను రికవరీ సీగేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.52 లక్షలు విలువజేసే 351 సెల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరీ రూ.3.4 కోట్లు విలువజేసే 2298 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు తెలిపారు.

# కురుపాంలో కొత్తపల్లి గీత ప్రచార హెూరు



కురుపాం, మే 5, ప్రభాతవార్త

అరకు ఎంపీ కూటమి అభ్యర్థి కొత్తపల్లి గీత తన ప్రచారంలో జోరు పెంచారు. ఆదివారం స్థానిక కూటమి అభ్యర్థులు, నేతలతో కలిసి కురుపాం నియోజకవర్గం గుమ్మలక్షిపురం మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మారుమూల గ్రామాలైన కొత్తవలస, చింతలపాడు గ్రామాల్లో పర్యటించి ఈ ఐదేళ్లలో రాష్ట్రం ఏ విధంగా వెనుకబడిపోయింది, తాను ఎంపీగా గెలిస్తే ఏం చేయబోతున్నానో అనే అంశాల్ని ప్రజలకు వివారించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గీతకు స్థానిక ప్రజలు సంప్రదాయ గిరిజన వాయిద్యాలు, థింసా నృత్యాలతో, మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గిరిజనులతో కలసి గీతమ్మ థింసా నృత్యంలో అడుగులు కలిపారు. గ్రామాల్లోని పలువురు ఓటర్లను కలసి కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొని నినాదాలతో హెూరెత్తించారు.

# ఆవరాజ్యం గ్రామాలలో యు.వి. ఎన్నికల ప్రచారం



యలమంచిలి, మే 5, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న యు.వి రమణమూర్తి రాజు, వైయస్ఆర్ సిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాధం అచ్యుతాపురం మండలం పెదపాడు, తిమ్మరాజుపేట, కొండకర్ల, ఆవరాజ్యం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో రొంగలి జగన్నాధం మాట్లాడుతూ 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు చేసిన మంచి ఎమి లేక కేవలం టిట్లతోనే ప్రచారాన్ని సాగిస్తున్నారని అదే ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి చెప్పి ప్రజలను ఓట్లు అడుగుతున్నారని అభివృద్ధి, సంక్షేమం రెండూ మీ కల్ల ముందే ఉన్నాయని, చంద్రబాబు కూటమి కుయుక్తులు కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే రోజులు పోయాయని అన్నారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి యు.వి రమణమూర్తి రాజుని, ఎంపి అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో కొండకర్ల గ్రామంలో పెద్దఎత్తున మహిళలు, యువకులు, ప్రజలు, అచ్చుతాపురం మండలం ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీలో భారీ చేరికలు

భీమునిపట్నం, మే 5, ప్రభాతవార్త



భీమిలి అవంతి కార్యాలయంలో వైసీపీ భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో పద్మనాభం మండలం తునివలస అనంతవరం గ్రామాలకు చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు సుమారు 500 మంది వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. పద్మనాభం ఎంపిపి కంటుభుక్త రాంబాబు, జెడ్పీటీసీ సుంకర గిరిబాబు అధ్వర్యంలో తునివలస కు చెందిన టిడిపి నాయకులు అల్లు అప్పలరాజు, నలుగురు వార్డు సభ్యులు, కశిరెడ్డి సురేష్, సబ్బవరపు రామారావు అధిక సంఖ్యలో కార్యకర్తలు వైసిపిలోకి చేరారు.

# నార్త్ ఇండియన్ కుటుంబ సభ్యులతో వంశీకృష్ణ సమావేశం

## ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సినీ హీరోయిన్, బీజేపీ నేత నమిత



విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త

గాదిరాజు ప్యాలెస్లో జరిగిన నార్త్ ఇండియన్ కుటుంబ సభ్యులు జరిగిన సమావేశంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు, దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాటాడుతూ గాజు గ్లాస్ గుర్తుపై తనకి, సైకిల్ గుర్తుపై శ్రీభరత్కి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో బీజేపీ పెద్దలు, నార్త్ ఇండియన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలపై కక్ష సాధింపే జగన్ ఎజెండా : గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 5, ప్రభాతవార్త



జగన్మోహన్ రెడ్డి అయిదేళ్ల పాలన ప్రతిపక్షాలపై కక్ష సాధించడానికే కేటాయించారని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక ఏదైనా మంచి పనితో పాలన మొదలుపెడతారనుకుంటే, ప్రజా విజ్ఞప్తులు తీసుకునే ప్రజా వేదికను కూల్చేసి విధ్వంసంతో ప్రారంభించారని విమర్శించారు. ఆనందపురం మండలం గంభీరం, ముకుందపురం, బోని, సిర్లపాలెం, పేకేరు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీలైతే ప్రతిపక్షాలపై దాడులు చేయడం, లేదంటే తన మీద తాను దాడులు చేయించుకోవడం జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారిందని చెప్పారు. 3 సార్లు ముఖ్యమంత్రిగా చేసిన 73 ఏళ్ల చంద్రబాబును ఎలాంటి వారెంట్ లేకుండా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో ఉంచడం జగన్ నైజాన్ని తెలియజేస్తోందని అన్నారు. సొంత చెల్లే జగన్ మానసిక ఆరోగ్యం గురించి అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## మద్య నిషేధంపై నాలిక మడతేసిన సీఎం..

అధికారంలోకి వచ్చాక దశల వారీగా మద్య నిషేధం చేయకపోతే 2024 ఎన్నికల్లో ఓటు అడగబోనని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ఎన్నికల ప్రచారం చేస్తున్నారని నిలదీశారు. మద్య నిషేధం పేరు చెప్పడంతో అక్క చెల్లెమ్మలు 2019లో వైసీపీని భారీ మెజారిటీతో గెలిపించారని అన్నారు. నిషేధం మాటలా ఉంచి మద్యం ధరలు మూడు రెట్లు పెంచేశారని, ఆరోగ్యంతో పాటు జేబులు కూడా గుల్ల చేస్తున్నారని దుయ్యబట్టారు. మద్య నిషేధం మాట ఎత్తనివ్వకుండా 25 ఏళ్ల పాటు మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పు తీసుకు వచ్చారని తెలిపారు. 2029 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 2028, 2029లలో రూ.500 చొప్పున పెన్షన్ పెంచుతామని మేనిఫెస్టోలో పేర్కొన్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు రూ.200 పెన్షన్ ను ఒకేసారి రూ.2 వేలకు పెంచగా, పెన్షన్ ను రూ.3 వేలు చేస్తానని హామీ ఇచ్చి అయిదేళ్ల తర్వాతే ఆ మొత్తం పెంచారని విమర్శించారు. టిడిపి భీమిలి ఇంచార్జీ కోరాడ రాజబాబు, బీజేపీ ఇంచార్జీ రామునాయుడు, జనసేన నాయకుడు ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అవంతి గెలుపు - భీమిలి అభివృద్ధికి మలుపు

భీమునిపట్నం, మే 5, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 42వ రోజు ఎన్నికల ప్రచారం భీమిలి మండలంలో పలు పంచాయితీలలో ఘనంగా నిర్వహించారు. ప్రచారంలో దారిపోడుగునా ఓటర్లు ఒకటే నినాదం నిరంతరం మా మద్యే ఉండే అవంతి అయితేనే మాకు మేలు చేస్తాడు ఆయనపై ఎవ్వరు పోటీకి దిగినా మేమంతా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అవంతినే గెలిపించుకుంటాం అనిప్రజలు అన్నారు. 42వ రోజు పర్యటనకు విచ్చేసిన అవంతికి డీజే మోతలతో, సాంప్రదాయ సాంస్కృతిక నృత్యాల తో, కోలాటం అట పాటలతో, భారీ అశేష జనర్యాలీతో జై జగన్ జై అవంతి నినాదాలతో అడుగడుగునా ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలికారు. అవంతి 42వ రోజు కూడా ఎన్నికల ప్రచారంలో గడప గడపను తట్టి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపిగా బొత్సా ఝాన్సీని అఖండ మెజారిటీతో ముచ్చటగా మూడోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం అవం తి మహిళలతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో మహిళలకు హామీలు ఇవ్వడం తప్పా చేసింది ఏమీ లేదు వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ మహిళలకు పదవుల్లో రాజ్యాంగ హక్కులను పొందుపరుస్తూ వారికి పదవుల్లో సైతం 60శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వారిని ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టిన ఘనత జగనన్నకే దక్కిందని, పదవుల్లోనే కాకుండా వారు సమాజంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని వైఎస్సార్ చేయూత, డ్వాక్రా రుణ మాఫీ,ఆసరా ఇలా ఎన్నో నూతన పథకాలు తో నూతన సంస్కరణలు మహిళలను మహారాజులుగా చేసి మహిళలకు నిలిచారని, గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు మాత్రం ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని, ఇచ్చిన మాటకు కట్టుబడి మీ మహిళలకే మేలు చేసే సంక్షేమ పథకాలు ఎన్నో ప్రవేశ పెట్టిన నేరుగా మీ ఖాతా లోకే జమ చేయడం జరిగిందని, మహిళలు అంతా జగనన్న వెంటే ఉన్నారని, సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా చూసి అన్ని వర్గాలకు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అలాంటి నాయకుడే మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం గెలుపుకు తోడ్పాడాలని పిలుపునిస్తూ మాట్లాడారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి రాష్ట్రంలో జగనన్నను, భీమిలిలో నన్ను ఎమ్మెల్యేగా విశాఖ జిల్లా ఎంపి గా బొత్సా ఝాన్సీని గెలిపించడానికి మహిళా అక్కాచెల్లెళ్ళు, సోదరులైన మీరంతా సిద్దమా అంటే సిద్దం అంటూ మహిళలు జగన్ రావాలి, కావాలి అవంతి అంటూ సంతోషంతో నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో భీమిలి మండలం వైసిపి శ్రేణులు, ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# అరకులో పాగా వేసేదెవరో..

(ప్రభాతవార్త / పాడేరు)
భారతదేశంలోని అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గాల్లో అరకు పార్లమెంట్ ఒకటి. అరకు పార్లమెంట్ పరిధిలో పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వాటిలో అల్లూరి జిల్లాలో పాడేరు(ఎస్టీ), అరకు(ఎస్టీ), రంపచోడవరం(ఎస్టీ), పార్వతీపురం మన్యం జిల్లా పరిదిలో కురుపాం(ఎస్టీ), సాలూరు(ఎస్టీ),పాలకొండ (ఎస్టీ) పార్వతీ పురం (ఎస్సీ) అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి.అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గా ల్లో మొత్తం 15 లక్షల 54 వేల,633 మంది ఓటర్లు ఉండగా ఇందులో ఏడు లక్షల 53 వేల 709 మంది పురుష ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 8లక్షల 813 మంది ఓటర్లు ఉన్నారు.అలాగే సేవా ఓటర్లు 2,520 మంది ఉండగా వికలాంగుల ఓటర్లు 21వేల 894 మంది ఓటర్లు ఉన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో 23 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు సైతం ఉన్నారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎలాగైనా కైవశం చేసుకోవాలని బిజెపి అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీతను ఎన్నికల బరిలో దించగా, వైసిపి అరకు ఎంపి అభ్యర్థిగా డాక్టర్ గుమ్మా తనూజరాణిని ఎంపి అభ్యర్థిగా బరిలో దించగా ఇండియా కూటమి సిపిఎం అభ్యర్థిగా అప్పలనర్స పాచి పెంట తలపడుతున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో ప్రధానంగా బిజెపి-వైసిపి మధ్య తీవ్ర పోటీనెలకొని ఉంది. నువ్వా నేనా అంటూ అరకు పార్లమెంట్‌లో ఇరుపార్టీలు పోటీ పడుతున్నాయి. రాష్ట్రంలో విభజన అనంతరం అరకు పార్లమెంట్‌కు వైసిపి ఎంపి అభ్యర్థిగా మొదటి సారిగా కొత్తపల్లి గీత పోటీ చేసి సుమారు 92 వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో కొత్తపల్లి గీత పోటీ చేయలేదు. అయితే 2019 ఎన్నికల్లో అరకు వైసిపి ఎంపి అభ్యర్థిగా గొడ్డేటి మాధవి పోటీ చేసి అరకు ఎంపిగా విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో టిడిపి తరుపున సీనియర్ పార్లమెంటీరియన్ కిశోర్ చంద్రదేవ్, కాంగ్రెస్ తరుపున కిశోర్ చంద్రదేవ్ తన కుమార్తె శృతి దేవి వైరిచర్ల పోటీ చేసారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం అరకు పార్లమెంట్‌కు జరిగిన రెండు ఎన్నికల్లో వైసిపి ఎంపి అభ్యర్థులే ఎంపిలుగా విజయం సాధించారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు గా గతంలో ఎంపిగా పనిచేసిన అనుభవం కలిగిన మాజీ ఎంపి కొత్తపల్లి గీత అభ్యర్తిత్వాన్ని ఖరారు చేస్తూ అరకు పార్లమెంట్ ఎన్డీఎ కూటమి ఎంపి అభ్యర్థిగా బరి లో దించారు. ఎన్డీఎ అభ్యర్థి కొత్తపల్లి గీత అరకు పార్ల మెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవార్గల్లో విస్తృతం గా పర్యటిస్తూ రోడ్ షోలు, సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా అరకు పార్లమెంట్ నియోజక వర్గాన్ని కైవశం చేసుకుని బిజెపి సత్తా చాటాలని ఎంపి గీత ప్రతిష్టాత్మకంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. వైసిపిలో ఉంటూ బిజెపిలోకి చేరిన గీతకు వైసిపిలో ఉన్న నాయకులతో కార్యకర్తలతో ఉన్న పరిచయాలు ఉండటంతో గీతకు కలిసి వస్తుందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. కొత్తపల్లి గీత నామి నేషన్‌కు భారీ ఎత్తున జనసమీకరణ చేపట్టడమే కాకుండా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఫగన్ సింగ్ హాజరు కావడం అలాగే అరకులోయలో సినీనటి ఖుష్బూ చేత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో ఎన్డీఎ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి వర్గంలో కూడా గీత కు స్థానం ఉంటుందనే ప్రచారం కూడా జోరుగా సాగు తుంది. వైసిపి ధీటైన అభ్యర్థి కొత్తపల్లి గీత కావడంతో



పాటు ఎన్నికల ప్రచారంలో ముందుండటంతో ప్రత్యర్థుల్లో అందోళన గుబులు పట్టుకుంది. అయితే వైసిపికి ఓటు బ్యాంక్ ఉండటంతో అరకు ఎంపికి బిజెపి-వైసిపి అభ్య ర్థుల మధ్యే పోటీ ఉండనుంది.వైసిపి అభ్యర్థి డా.గుమ్మ తనూజరాణి అరకు పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్నారు. ఈమె అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు కోడలు. అరకు పార్లమెంట్ పరిధిలో 2014, 2019ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలే విజయం సాధించి ఉన్నారు. పార్లమెంట్ పరిధిలో ఏడు నయోజకవర్గాల్లో కూడా వైసిపి ఎమ్మెల్యేలు ఉన్నారు.అరకు పార్లమెంట్ ఎన్నికల్లో తనూజరాణి ఎన్నికల బరిలో ఉంటూ ప్రత్యేకంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. అభ్యర్థి తనూజరాణి గెలిపించాలంటూ స్టార్ క్యాంపేయిన్‌గా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జిల్లా చైర్‌పర్సన్ సుభద్ర, పరిశీలకులు శోభా హైమావతి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.అరకు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు,రోడ్‌షోలు,బహిరంగ సభల్లో ఎంపి అభ్యర్థిగా పాల్గొంటూ వారితో కలిసి ఎన్నికల ప్రచారంలో ఎంపి అభ్యర్థి తనూజరాణి పాల్గొన్నారు.
అరకు పార్లమెంట్ నియోజక వర్గంలో వైసిపికి పట్టు ఉండటంతో నియోజక వర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులను ఫాలో అవుతూ వారితో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కేవలం పార్లమెంట్ పరిధిలో వైసిపికి గిరిజన ప్రజల్లో ఆధరణ ఉండటంతో ఈ ఎన్నికల్లో కూడా వైసిపికే ప్రజలు పట్టం కడతారనే నమ్మకంతో ప్రచారంలో పాల్గొంటున్నారు. క్రాస్ ఓటింగ్ ఉండదనే నమ్మకంతో ఆయా ఎమ్మెల్యే అభ్యర్థులతో ప్రచారంలో పాల్గొంటూ ముందుకు సాగుతున్నారు. అయితే పోటీ మాత్రం బిజెపి-వైసిపి మధ్య ఉంటుంది, ఆ దిశగా వైసిపి ఎంపి అభ్యర్థి తనూజరాణి ఎన్నికల ప్రచారంలో ముందుకు వెళుతున్నారు. ఇండియా కూటమి సిపిఎం-సిపిఐ వామపక్ష పార్టీలు అరకు పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా అప్పలనర్స పాచిపెంట ను ఎన్నికల బరిలో దించారు.అయితే ఎంపి అభ్యర్థి అప్పలనర్స గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జిఒ నెంబర్3 సాధన కమిటీ అధ్యక్షులుగా,వివిద గిరిజన విద్యార్థి సంఘాలకు నాయకులుగా ఉంటూ గిరిజన హక్కులు, చట్టాలుపై పోరాటాలు చేస్తూ అరకు పార్లమెంట్‌లో అన్ని వర్గాలకు సుపరిచితులు కావడంతో ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి ఎంపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు.అయితే ఓటింగ్ శాతం ఎలా ఉంటుందో తెలియదు గానీ అధికార వైసిపికి బిజెపికి సిపిఎం ఎంపి అభ్యర్థి అప్పలనర్స గట్టి పోటీ ఇచ్చేఅవకాశాలు ఉన్నాయి. ఏదిఏమైనా ఈ ఎన్నికల్లో అరకు పార్లమెంట్ స్థానాన్ని ఎలాగైనా కైవశం చేసుకోవాలని ఎన్డీఎ కూటమి ఎంపి కొత్తపల్లి గీత,మూడవ సారి అరకు ఎంపి స్థానంపై వైసిపి జెండా ఎగురవేయాలని అధికార పార్టీ వైసిపి పోటాపోటీగా హోరా హోరీగా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు.ఈ ఎన్నికల్లో గిరిజన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాబట్టీ గెలుపు బిజెపిదే నంటూ ఎంపి అభ్యర్థి గీత ధీమా వ్యక్తం చేస్తుండగా మూడవ సారి అరకు ఎంపి పీఠం వైసిపిదే నంటూ ఆ పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తుండగా..రెండు పార్టీలను కాదని ఈ సారి ఇండియా కూటమికే గిరిజన ప్రజలు పట్టం కట్టనున్నారని సిపిఎం పార్టీ అబిప్రాయం వ్యక్తం చేస్తుంది.

# ఎండవేడిమికి మారిన ప్రచార శైలి

## ఉదయం సాయంత్రం ప్రచారం - మధ్యాహ్నం మంతనాలు

(ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్) ఎండల వేడిమి రికార్డు స్థాయికి చేరడంతో



అభ్యర్థులు ప్రచారం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం పది గంటల నుంచి తీక్షణమైన ఎండ ప్రభావం ఉంటోంది. సాయంత్రం నాలుగైదు గంటల వరకు వడగాలులు వీస్తూనే ఉన్నాయి. దీనితో ప్రచార శైలిలో మార్పులు చేసుకున్నారు. ఉదయం ఆరున్నర, ఏడు గంటల సమయంలోనే ఎన్నికల ప్రచారానికి అభ్యర్థులు, పార్టీనేతలు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం పదిన్నర, పదకొండు గంటల వరకు ప్రచారం కొనసాగించి తిరిగి ఎన్నికల శిబిరాలకు, ఇళ్లకు చేరుకుంటున్నారు. కుల సంఘాల ప్రతినిధులు. వర్గాలు, ఇతర నేతలతో చర్చించడానికి మధ్యాహ్నం సమయం కేటాయిస్తున్నారు. భోజనం తరువాత కొంత విరామం తీసుకుని మూడున్నర నాలుగు గంటలకు మళ్లీ ప్రచారానికి బయలుదేరుతున్నారు. సాయంత్రం ఆరుగంటల వరకు ప్రచారం నిర్వహించి ఆ తరువాత రోడ్‌షోలు. సభలకు హాజరుఅవుతున్నారు. పార్టీలో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి నేతల పర్యటన సమయంలో మాత్రమే ప్రచారంలో మార్పులు చేసుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌లో నాల్గవ దశలో పోలింగ్ ఉండటంతో ఎన్నికల వేడి సమస్య ఎదురౌతోంది. ఎండ ప్రభావం అధికంగా ఉండటంతో కార్యకర్తలు కూడా నాయకుల వద్దకు వెళ్లడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. జనసమీకరణ మరో సమస్యగా మారింది. సాధారణంగా సభలు విజయవంతం కావడానికి కొందరికి డబ్బు ఇచ్చి తీసుకువస్తుంటారు. సాధారణంగా ఒక్కొక్కరికి 5 వందల రూపాయలు ఇచ్చి బిర్యానీ ప్యాకెట్లను అందించే వారు. అయితే ఈసారి ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో డబ్బు తీసుకుని సహాలకు హాజరయ్యేవారు తమ రేటును కూడా అదనంగా వంద నుంచి రెండు వందలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. సభలకు ప్రజలు హాజరుకాకుండా వెలవెలబోతే ఆయా అభ్యర్థులకు ప్రజల ఆదరణ ఉండటం లేదన్న భావన కలిగే ప్రమాదం ఉంటుంది. దీనితో డబ్బు ఖర్చుకు వెనుకాడకుండా అభ్యర్థుల జనసమీకరణపై దృష్టి పెడుతున్నారు. ముఖ్యంగా కీలక నేతల సభలు, రోడ్‌షోలో మిట్టమధ్యాహ్నం జరిగే పరిస్థితి ఉంటే అభ్యర్థులు జనసమీకరణ విష యంలో మరింత ఎక్కువఖర్చు పెట్టవలసివస్తోంది.




# ఒంగోలు పార్లమెంటులో ఢీ అంటే ఢీ!

(ప్రభాతవార్త / ఒంగోలు)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద రాజకీయ చర్చకు చెరదించింది. రెండు నెలలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవ్వరు అనే విషయంలోఉత్కం ఠత నెలకొంది. ఆఖరి జాబితా లో చంద్ర బాబు నాయుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరును ఖరారుచేస్తూ ఉత్కంఠతకు తెరదించారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి 2019 లో వైసీపీ నుండి ఒంగోలు ఎంపీగా ఎన్నిక య్యారు. తిరిగి తనకు టికెట్ దక్కుతుందని ఆశించిన వైసీపీ అధినేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు 2024లో టికెట్ ఇవ్వలేదు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నో ప్రయత్నాలు చేసిన ఫలితం దక్కలేదు. విధిలేని పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరారు. చంద్రబాబు హామీ మేరకు ఒంగోలు పార్లమెంటు టీడీపీ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ఇప్పటికే నాలుగుసార్లు ఎంపీగా మాగుంట గెలిచారు. ఒక సారి ఎమ్మెల్సీ అయ్యారు. తిరిగి ఎంపీగా పోటీలోకి దిగారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన మాగుంట ఆయన సోదరుడు దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి వారసత్వంగా రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. నెల్లూరుకు చెందిన పలువురు రాజకీయ నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా రాణించారు. వారం దరిలో ప్రత్యేక స్థానంలో నిలిచే వ్యక్తి దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి, ఆయన ఎంపీగా పనిచేసేంది ఒక్కసారి అయినా తన సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన సోదరుడే మాగుంట శ్రీనివాసులురెడ్డి. ఆయన మరణానంతరం మాగుంట శ్రీనివాసులురెడ్డి రాజకీయ అరంగేట్రం చేశారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి 1953 అక్టోబరు 15న నెల్లూరు జన్మించారు. ఆయన వ్యక్తిగత జీవితాన్ని పరిశీలిస్తే ఆయన భార్య పేరు మాగుంట గీతాలత, వారికి ఇద్దరు సంతానం. ఒంగోలు ఎంపీగా 1996, 2004, 2009, 2019 ఎన్నికల్లో గెలుపొందారు. 2014 ఎన్నికల సమయంలో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి టీడీపీలో చేరారు. 2014 ఒంగోలు ఎంపీగా టీడీపీ తరుపున పోటీ చేసి ఆయన ఓటమి పాల య్యారు. 2015లో ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల తరుపున శాసనమండలి సభ్యునిగా తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కానీ పార్టీలో తలెత్తిన అంతర్గత కారణాల వల్ల ఆయన 2019 మార్చి 16న టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఒంగోలు లోకసభ స్థానం నుండి వైసీపీ తరుపున పోటీ చేసి భారీ విజయాన్ని సాధించారు. 2024 ఫిబ్రవరి 28న పలు కారణాలతో వైఎస్సార్ సీపీకి రాజీనామా చేసి మార్చి 16న తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ ఎన్నిక ల్లో తన కుమారుడు రాఘవరెడ్డిని ఎంపీగా బరిలోకి దింపాలని భావించారు. కానీ ఈసారిఎన్నికల్లో మాత్రం ఆయనే పోటీ చేయాలని చంద్రబాబు కోరినట్లు సమాచారం. తాజాగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు టీడీపీ టికెట్ కేటాయించారు. ఒంగోలు పార్లమెంటుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రంగంలోకి దించారు. సీఎం జగన్ కావాలనే చెవిరెడ్డిని ఒంగోలు నుంచి రంగంలోకి దింపారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



### మాగుంట బలమేమిటి?

ఒంగోలు కేంద్రంగా రాజకీయ జీవితం ప్రారంభించడం, వ్యాపారాలను కూడా ఒంగోలు నుంచే మానిటరింగ్ చేసే కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం, దేశంలో ఎక్కడ పర్యటించిన నెలలో కనీసం రెండు సార్లు ఒంగోలులో బస చేయడం, ఆయన ఉన్నప్పుడు వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం కల్పించడం, ప్రత్యేకించి పర్యవేక్షించడానికి ఒక కార్యాలయం, సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఎంపీ ఎక్కడున్నారు, ఎప్పుడువస్తారు, ఆ రోజు కార్యక్రమాలేంటి అనే విషయాలను క్రమం తప్పకుండా విడుదల చేయడం, ఎవరైనా వృద్ధులు, పేదవారు వచ్చి సాయం చేయాలని కోరితే సొంత నిధుల నుంచి ఆర్థిక సాయం అందించడం ఒక్కో సారి వివిధ నియోజకవర్గాల్లో నుంచి వచ్చిన ముఖ్య నాయకులకు ఉచితంగా దారి ఖర్చు అందజేయడం, ఒంగోలు వచ్చిన ప్రతి సారి మీడియాతో మమేకం అవడం, చేస్తున్న కార్యక్ర మాల గురించి వివరించడం, నెలలో కనీసం ఒకటి రెండు నియోజకవర్గాల్లో పర్యటించడం, అక్కడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది. స్థానికులు ఇచ్చినఅర్జీలను రాష్ట్ర, దేశ స్థాయిల్లో అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ సమాచారాన్ని నేరుగా మాగుంట కార్యాలయం ద్వారా అర్జీ దారులకు తెలియజేయడం జరుగుతుంది. జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఎస్పీల వద్దకు నేరుగా వెళ్ళి నియోజకవర్గాల్లో ఉంటే సమస్యలను వివరించి స్థానిక నాయకులను, అధికారులను పరిచయం చేసి ఎప్పుడైనా వివిధ సమస్యలు నిమిత్తం వస్తే సాయం చేయాలని చెప్పడం కార్యాలయంలో ఉన్నంత సేపు చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు చెప్పేవి కూలంకుషంగా విని నోట్ చేయించి ఆ మేరకు వారికి తిరిగి సమాచారాన్ని అందించి సమస్యలు పరిష్కరిస్తుంటారు.

### చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బలం



వైఎస్సార్‌సీపీ బలమే చెవిరెడ్డి బలం. ప్రస్తుతం ఒక నియోజకవర్గం మినహా తక్కిన వాటిల్లో వైసీపీ ఎమ్మెల్యేలు ఉండటం, జగన్ ఫొటోతో ప్రచారంలో దిగడం, వేరే మార్గం లేకపోవడం, ఎన్నికల ఖర్చుల కింద ఎంత డబ్బు అయిన ఖర్చుపెట్టేందుకు వెనుకాడకపోవడం, రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ జగన్ దగ్గర ఏ పనినైనా పట్టుపట్టి సాధించుకోవడం చెవిరెడ్డి దిట్ట. తిరుపతి డెవలప్‌మెంట్ అథారిటీ బోర్డు సభ్యునిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికి వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యం కల్పించడం, ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యేలందరూ నాకు తప్పకుండా సహకరిస్తారనే నమ్మకాన్ని కలిగి ఉండటం చెవిరెడ్డి నమ్ముకున్నారు. తాను గెలిస్తే జిల్లాను సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా మేనిఫెస్టోను రూపొందిస్తామని వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొనడం విశేషం. మాగుంట, చెవిరెడ్డి ఇద్దరు పశ్చిమ ప్రాంతంపైన ఎక్కువ దృష్టి పెట్టడం విశేషం. ఎక్కువగా రెడ్డిసామాజిక ఓట్లు ఎవరికి పడతాయో, ఇరు పార్టీల అభ్యర్థులు యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలపై కేంద్రీకృతం చేసుకోవడం పరిపాటిగా మారింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అయితే పొదిలి కేంద్రంగా అద్దె ఇల్లు తీసుకొని నిత్యం పశ్చిమ ప్రాంతంలో పర్యటించడం జరుగుతుంది. మాగుంట శ్రీనివాసులురెడ్డి కూడా మార్కాపురంలో అద్దె ఇల్లు తీసుకుని విస్తృతంగా పశ్చిమ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. వీరి గెలుపోటములు పశ్చిమ ప్రాంతంలో ఎవరి వైపు మొగ్గుచూపుతారో వారే ఈ ఎన్నికల్లో గెలుపొందుతారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదీఏమైనా ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# ప్రతీకారాల నందికొట్కూరులో బ్యాలట్ యుద్ధం

(ప్రభాతవార్త / నందికొట్కూరుటౌన్)
నందికొట్కూరు ఒకప్పుడు కక్షలు కార్పణ్యాలు, హత్యలు, ప్రతీకార హత్యలతో అట్టుడికింది. కానీ నేడు నేటి తరాలు ఒకటే అయినా ఈ రాజకీయ యుద్ద సమీకరణలో తన, మన, బంధువర్గం అంటూ ఏదీ లేదు. ఎన్నికల కారుమేఘాలు కమ్ముకున్నా యి. గెలుపు తమదేనంటున్న వైసీపీ, మెజారిటీపైనే మా దృష్టి అంటున్న తెలుగుదేశం. ఇలా నువ్వా..నేనా.. సై అంటే సై.. అంటూ విమర్శనాస్త్రాలకు పదును పెడుతున్నారు. అందరూవారే. వేరేవారెవరూలేరు. అంతా ఒకప్పుడు కలిసి ఉన్నవారే. ఒక నాయకుడువేసిన రాజకీయ బీజం వల్ల నందికొట్కూరులో రాజకీయం రావణకాష్టంలా రగులుతూనే ఉంది. నందికొట్కూరు నియోజకవర్గం ఒకప్పుడు మాజీ మంత్రి బైరెడ్డి శేషశయనారెడ్డి, మాజీ ఎంపీ మద్దూరు సుబ్బారెడ్డి వర్గాలు రాజ కీయాలు వారి కనుసన్నల్లో నడిపారు. అప్పట్లో బైరెడ్డి శేషశయనారెడ్డికి అత్యంత సన్నిహితంగా కలిసి వున్న వ్యక్తి గౌరు జనార్ధనరెడ్డి. వీరిరువురు ఒక వర్గం, మద్దూరు సుబ్బారెడ్డి మరో వర్గంగా పోటీ పడేవారు. అయితే గౌరు జనార్ధనరెడ్డి మరణానంతరం అనూహ్యంగా ఎవరూ ఊహించనివిధంగా రాజకీయ ఆగర్భ శత్రువులుగా ఉన్న బైరెడ్డి శేషశయనారెడ్డి వర్గంలోని జనార్ధనరెడ్డి కుమారుడు గౌరు వెంకట రెడ్డిని రాజకీయ ఆరంగేట్రానికి మద్దూరు సుబ్బారెడ్డి శ్రీకారం చుట్టి సఫలీ కృతమ య్యాడు.దీంతో అత్యంత సన్నిహి తంగా కలిసి ఉన్న బైరెడ్డి, గౌరువర్గాలు రాజకీయంగా ఢీఅంటేఢీ అంటూ పోటీపడ్డారు. అనూ హ్యంగా బైరెడ్డి శేషశయనారెడ్డి కుమారుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డి రాజకీయంగా తెరపైకి రావడంతో అతనికి పోటీగా మద్దూరు సుబ్బారెడ్డి గౌరువెంకటరెడ్డిని ఎన్నికల బరిలోకి దించారు. ఈ ఎన్నికల్లో బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎమ్మెల్యేగా గెలు పొందాడు. అనంతరం జంట హత్యల కేసులో గౌరు వెంకటరెడ్డికి జీవితఖైదు పడింది. మరోసారి 2004లో ఎన్నికలు రాగా బైరెడ్డి రాజశేఖరరెడ్డిపై గౌరువెంకటరెడ్డి భార్య గౌరు చరితారెడ్డి ఎన్నికల్లో బరిలో నిలవగా గౌరు చరితారెడ్డి విజయం సాధించారు. అయితే మరోసారిఎన్నికల సమయానికి 2009లో నందికొట్కూరును ఎస్సి రిజర్వేషన్‌ను కేటాయించడంతో బైరెడ్డి రాజశేఖరరెడ్డి, గౌరు చరితారెడ్డిలు ఇరువురూ పాణ్యం నియోజకవర్గానికి వలస వెళ్లా రు. అనంతరం వీరిమద్దతుతో రాజకీయాలు జరిగాయి. అనంతరం గౌరు వెంకట రెడ్డి బావ మాజీ ఐపిఎస్అధికారి మాండ్ర శివానందరెడ్డి రాజకీయఅరంగేట్రం చేసి 2014 సంవత్సరంలో వైసీపీపార్టీ తరుపునతాను బలపరచిన ఐజయ్యను నందికొట్కూరు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. కాగా అపుడు తెదేపా అధికారంలోకి రావడంతో మాండ్ర శివానందరెడ్డి తెదేపాలో చేరి, ఇప్పటి వరకు అదే పార్టీలో కొనసాగుతున్నాడు. ఈ తరుణంలో ఎవరూ ఊహించనివిధంగా బైరెడ్డిశేషశయనారెడ్డి మరో కుమారుడు అయిన బైరెడ్డి మల్లికార్జునరెడ్డి చిన్న కుమారుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి నంది కొట్కూరు రాజకీయంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి వారసుడి గా రాజకీయ ఆరం గేట్రం చేశారు. కాగా కొద్ది రోజులకే తన పెద్దనాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డికి, సిద్దార్థరెడ్డిల మధ్య దూరం పెరిగింది. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడంతో తెలుగుదేశం పార్టీ తరుపున బండి జయరాజును మాండ్ర శివానందరెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయించగా, పోటీగా వైసీపీ పార్టీ తరుపున తోగూరు ఆర్థర్‌ను బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మద్దతుతో రంగం లోకి దించారు. ఈ ఎన్నికల్లో ఆర్థర్ విజయం సాధించారు. కానీ వారి మధ్య కొద్ది రోజులకే అభిప్రాయ బేధాలు పొడచూపడంతో చివరిదాకా కొనసాగాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో నంది కొట్కూరుతో పాటు పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో సార్వత్రిక ఎన్నికల్లో 77 సర్పంచ్‌లకుగానూ దాదాపు 68 సర్పంచ్ స్థానాలు ఏపీ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ మద్దతుదారులు విజయం సాధించగా, తెలుగుదేశంమద్దతుదారులు 9మంది, బిజెపి మద్దతుదారులు ఒక్కరు విజయం సాధించారు. అదేవిధంగా 65 ఎంపీటీసీస్థానాలు ఉండగా 57ఎంపీ టీసీలు వైసీపీ మద్దతు దారులు విజయం సాధించగా, టీడీపీ తరుపున ఐదు, బిజెపితరుపున ఒక్కరు విజయం సాధించారు. అదేవిధంగా ఎంపీపీలు ఆరుమంది వుండగా వైసీపీ మద్దతుదారులు ఆరుగురు, జెడ్‌పిటీసీలు ఆరుగురుకుగానూ వైసీపీ అభ్యర్థులే విజయం సాధించారు.ప్రస్తుతం సింగిల్‌విండో చైర్మన్లు ఎనిమిదిమంది సిద్దార్థ మద్దుతుదారులుపదవుల్లో కొనసాగుతున్నారు. అదేవిధంగా నంది కొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులకు 29 మంది కౌన్సి లర్లు వుండగా ఎమ్మెల్యే ఆర్థర్ మద్దతుదారులు నలుగురు, సిద్దార్థ మద్దతుదారులు 24 మంది, టీడీపీ నుంచి ఒక్కరు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నా రు. అయితే పై కౌన్సిలర్లలో సిద్దార్థరెడ్డి ఆరుగురు తన మద్దతుదారులను కౌన్సిలర్‌గా పోటీచేయించి విజయం సాధించేందుకు కృషిచేశారు. 2024అసెంబ్లీఎన్నికలు సమీ పించడంతో నందికొట్కూరు రాజకీయ చిత్రపటం రూపు రేఖలు ఆనూహ్యంగా మారిపోయాయి. అందులో మొదటిది అధికార పార్టీ ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు మరోసారి ఎమ్మెల్యే టికెట్ ఆపార్టీ నుంచి రాకపోవడం, సిద్దార్థ రెడ్డి చెప్పిన వ్యక్తి ధారసుధీర్‌కు రావడం, అదేవిధంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డితో పాటు ఆయన కూతురు బైరెడ్డి శబరిలు టీడీపీ పార్టీ కండువా కప్పుకున్నారు. మరోవైపు అప్పటిదాకా నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మాండ్ర శివానందరెడ్డిబరిలో ఉన్నాడనే విషయంపై నీలినీడలు కమ్ముకున్నాయి. కారణం నంద్యాల పార్లమెంట్ తెదేపా అభ్యర్థిగా బైరెడ్డి శబరి రంగంలోకి దిగుతున్నట్లు పుకార్లు షికార్లుచేశాయి. దీంతో మాండ్ర, బైరెడ్డిలు ఒకేపార్టీలో ఉన్నా రాజకీయవైరం తప్పని పరిస్థితిగా మారింది. ఏదైతేనేమీ చంద్రబాబు నాయుడు మాండ్ర శివానంద రెడ్డికి నచ్చజెప్పి బైరెడ్డి శబరికి నంద్యాల పార్లమెంట్ టికెట్ కేటాయించేలా నిర్ణయంతీసుకోవ డం జరిగింది. అదేసమ యంలో ఎమ్మెల్యేతోగూరు ఆర్థర్ టీడీపీ టికెట్ ఆశిస్తున్నాడనే సమాచారం ఉన్నా, మాండ్ర శివానందరెడ్డి మద్దతుదారుడు గిత్తాజయసూర్యకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. దీంతో తోగూరుఆర్థర్ కాంగ్రెస్ ఏఐసిసి అధ్యక్షురాలు షర్మిళ సమక్షంలో కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్నారు. దీంతోపార్టీల బలా బలాల అంచనాల మార్పులు,చేర్పులు కనపడే పరిస్థితి నెలకొందనే చర్చమొదలైంది. నందికొట్కూరు నియోజకవర్గంలో అధికారపార్టీకి చెందిన బైరెడ్డిసిద్దార్థరెడ్డి బలమైన అనుచరవర్గం, ప్రజాప్రతినిధుల క్యాడర్‌ఉంది. దీంతో గెలుపు తమదేననే ధీమా ఆపార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం కూడా గ్రామగ్రామాన మరోవైపు తోగూరుఆర్థర్ తనదైనశైలిలోతనకుపట్టు ఉన్నమండలాలు,గ్రామాల్లో పర్యటిస్తూ ఓట్లు చీల్చడమే ధ్యేయంగా పావులు కదుపుతున్నారు.









ఆదివారం సిర్పూర్ కాగజ్‌నగర్ బహిరంగ సభలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



ఆదివారం కాగజ్‌నగర్ బహిరంగ సభకు హాజరైన అశేష జనసందోహం

# రేవంత్ చేసేది ఫేక్ ప్రచారం

- ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తాం
- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఎటిఎంగా మారింది
- 10 సీట్లలో బిజెపి జెండా ఖాయం
- కాగజ్‌నగర్ బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే5:** రాష్ట్రంలో వరుస పర్యటనలతో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా ప్రచారాలను హోరెత్తిస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం నాడు ఆదిలాబాద్‌లోని కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బిజెపి జనసభకు హాజరైన ఆయన... బిఆర్‌ఎస్,కాంగ్రెస్ పార్టీలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. కేంద్రంలో కమలం పార్టీ వస్తే రిజర్వే షన్లు రద్దు చేస్తుందని ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ వైరల్ చేసిందని మండిపడ్డారు. ఆ ఫేక్ వీడియోను సిఎం రేవంత్‌రెడ్డి కూడా సర్క్యులేట్ చేశారని విమర్శించారు. తన మాటలను వక్రీకరించి ఫేక్ వీడియో సృష్టించారని అమిత్‌షా ఆక్షేపించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీల రిజర్వేషన్లను బిజెపి కాపాడుతుందని సభా వేదికగా మరొక్కసారి పునరుద్ఘాటించారు. గతంలో బిఆర్‌ఎస్ అవినీతి చేసేదని, ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిర్పూర్ కాగజ్‌నగర్ సభకు హాజరైన కేంద్ర మంత్రి,ఆదిలాబాద్ లోక్‌సభ అభ్యర్థి గోడెం నగేశ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిం చారు. ఈ క్రమంలోనే హస్తం పార్టీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. బిజెపి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, తనపై ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ వైరల్ చేసిందని షా మండిపడ్డారు. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో రెండు విడతల పోలింగ్ ముగిసిందని, లోక్‌సభ ఎన్నికల తొలి రెండు విడుతల్లో బిజెపి సెంచరీ కొడుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఈసాని బిజెపి 10 లోక్‌సభ సీట్లలో విజయం సాధిస్తోందని,కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ వస్తోందని తెలిపారు.తెలంగాణలో కొన్నాళ్లుగా బిజెపి ఓట్ల శాతం పెరుగుతోందని ఆయన తెలిపారు. దేశంలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఓవైపు మోడీ... మరోవైపు రాహుల్‌బాబా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పండుగలను కూడా సైనికుల మధ్య జరుపుకునే మోడీ ఓవైపు... సెలవుల కోసం బ్యాంకాంక్ టూర్లు వేసే రాహుల్ బాబా ఓవైపు ఉన్నారని అమిత్‌షా ఎద్దేవా చేశారు.తాను ఎక్కడికి వెళ్లినా... మోడీ.. మోడీ అనే నినాదాలే వినిపిస్తున్నాయన్నారు. 70 ఏళ్లుగా అయోధ్య రామమందిరం నిర్మాణం జరగకుంగా కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. రెండోసారి ప్రధానిగా నరేంద్రమోడీ వచ్చాకే రామమందిర ప్రతిష్ట జరిగిందని స్పష్టం చేశారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ... ఇద్దిరినీ రామమందిర ప్రతిష్టకు ఆహ్వానించామని అమిత్‌షా గుర్తు చేశారు. తమ ఓటు బ్యాంకు పోతుందని ఖర్గే,రాహుల్‌గాంధీ అయోధ్యకు రాలేదని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం... కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం నిధులను కాంగ్రెస్ పార్టీకి మళ్లిస్తుందని మండిపడ్డారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని విస్మరించిందని గుర్తు చేశారు. అయితే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మంచిర్యాల-ఉట్నూర్ రైల్వే లైన్ నిర్మిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అమిత్‌షా హామీ ఇచ్చారు. బీసీ,ఎస్టీ,ఎస్సీ రిజర్వేషన్లు తొలగించి... వాటిని ముస్లింలకు కట్టబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనంటూ ఆయన విమర్శించారు. బిజెపి అధికారంలోకి ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసి ఎస్సీ,ఎస్టీ,ఆదివాసీలు ఇస్తామన్నారు.తెలంగాణ విమోచన దినం జరుపుకోవాలంటే బిజెపి అధికారంలోకి రావాలని కోరారు. ప్రధాని మోడీపై ఎలాంటి అవినీతి మరకలు లేవని అమిత్‌షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదల కోసం పనిచేసే మోడీ కావాలో... రాహుల్ బాబా కావాలో తేల్చుకోవాలంటూ ప్రజలకు అమిత్‌షా సూచించారు. ఓవైసీ ఓటు బ్యాంకు, రాహుల్ ఓటు బ్యాంక్ ఒకటేనన్నారు. మోడీ పాలనలో ఉగ్రదాడులు లేవన్నారు. కశ్మీర్‌లో తిరంగా జెండా ఎగిరినా... సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాదులను అంతం చేసిన... ఆ ఘనత మాత్రం ప్రధాని మోడీదేనని అమిత్‌షా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలను ప్రచారం చేస్తుందని, వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.

# మీ పిల్లల భవిష్యత్తుకోసమే ఆరాటం

## అయోధ్య ర్యాలీలో ప్రధాని మోడీ



ఆదివారం అయోధ్యలో బాలరాముని విగ్రహానికి నమస్కరిస్తున్న ప్రధాని మోడీ

**అయోధ్య, మే 5:** కాంగ్రెస్ తోపాటు సమాజ్‌వాదీ రెండుపార్టీల్లో కుటుంబరాజకీయాలపై ప్రధాని నరేంద్రమోడీ మరోసారి ధ్వజమెత్తారు. వారి కుటుంబప్రయోజనాలకోసమే విపక్ష పార్టీలుపనిచేస్తుంటే తాము మాత్రం వచ్చే తరాలభవిష్యత్తుకోసం కృషిచేస్తున్నామని చెప్పారు. సమాజ్‌వాది వ్యవస్థాపకుడు ములాయంసింగ్‌సొంతజిల్లాలోనిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీఎ స్పీ కాంగ్రెస్‌కుటుంబరాజకీయాలపై మండిపడ్డారు. తనతోపాటుయూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌నుప్రస్తావిస్తూ పైవ్యాఖ్యలుచేసారు. మాకు పిల్లలు లేరు. మీ పిల్లలభవిష్యత్తుకోసమే పనిచేస్తున్నాం. ఎందుకంటేమోడీ ఉన్నా లేకునా దేశం ఉంటుంది. అందుకే వచ్చే వెయ్యేళ్ల భారత్‌శక్తివంతంగా ఉండాలని పునాదులు వేస్తున్నాం అన్నారు.
అయితే ఎస్పీ కాంగ్రెస్‌లు మాత్రం వారు వారి పిల్లల భవిష్యత్తుకోసం ఎన్నికల్లో పోటీచేస్తున్నాయి. ఆ రెండుపార్టీల ఉద్దేశాలు మంచివికావు. వారి కుటుంబాలకుప్రయోజనం చేకూర్చేందుకు ఓటుబ్యాంకు కోసమే పనిచేస్తాయి. వారి బుజ్జగింపు రాజకీయాలను బయటపెట్టినందువల్లే ప్రజాస్వామ్యం రాజ్యాంగం గురించి అవాస్తవాలుప్రచారంచేస్తున్నాయన్నారు. ఆరెండుపార్టీల వారసత్వం కార్లు, బంగ్లాలు రాజకీయాలనుప్రభావితం చేయడమే. కొందరుమెయిన్‌పురి, కన్నౌజ్, ఈటావాప్రాంతాలను తమ రాజ్యాలుగా భావిస్తేమరికొందరు మాత్రంమీరట్ రాయ్‌బరేలిలను తమ ఇలాకాగా భావిస్తారు. కానీ మోడిసృష్టించినవారసత్వం మాత్రం ప్రతి ఒక్కరికోసం 2047లో మీకుమారుడు, కూతురు కూడాప్రధాని లేదా ముఖ్యమంత్రి కావచ్చు. రాజకుటుంబాల వారసులుమాత్రమే ఈ పదవులను చేపడతారనే దుష్ట సాంప్రదాయాన్ని ఈ చాయ్‌వాలా తుంగలో తొక్కాడు అనిఆ రెండుపార్టీలపై ప్రధానిమోడీ విరుచుకుపడ్డారు.
అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్టాపన తర్వాత మళ్లీ ఇప్పుడే ప్రధాని అయోధ్యకు వచ్చారు. బాలక్‌రామ్‌ను మోడీ దర్శించుకోవడం ఇదే తొలిసారి. స్థానికంగా నిర్వహించిన భారీరోడ్‌షోలో పాల్గొన్నారు. సుగ్రీవ కోటనుంచి లతాచౌక్‌వరకూ రెండు కిలోమీటర్లమేరప్రధానిరోడ్‌షో కొనసాగింది. మోడీపర్యటననేపథ్యంలో నగరమంతా ప్రధానియూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కటౌట్‌లతో నిండిపోయింది. ప్రధాని రాకసందర్భంగా అయోధ్య రామమందిరంచుట్టూభద్రతను కట్టుదిట్టంచేసారు. బాలక్‌రామ్‌కు సాష్టాంగప్రణామంచేసినమోడీ అనంతరం పూజా కార్యక్రమాల్లోపాల్గొని పండితుల ఆశీర్వాదం పొందారు.

# పేద కుటుంబాలకు యేటా లక్ష సాయం



ఆదివారం నిర్మల్ సభలో రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్

- రిజర్వేషన్‌లో 50 శాతం నిబంధన తొలగిస్తాం
- నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణలో రూ. 8,500 సాయం
- నిర్మల్ జనజాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**హైదరాబాద్,మే5,ప్రభాతవార్త:** తెలంగాణలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల తరహానే కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేదల కుటుంబానికి ఏటా లక్షరూపాయలు ఆర్థికచేయూత ఇస్తామని నేరుగాబ్యాంకులోనే ఆర్థిక సహాయంజమవుతుందని అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామి ఇచ్చారు. ఆదివారం నిర్మల్‌లో కాంగ్రెస్ జనజాతర సభలో ప్రసంగించారు. ఎన్నికల్లో బిజెపి గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామంటున్నారని అలా జరిగితే దళిత,గిరిజన,వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లకు కూడా ముప్పవాటిల్లుతుందని ఇంకా అసమానతలు తగ్గిపోని ఈ వ్యవస్థలో రిజర్వేషన్‌లు రద్దు అవుతాయని ఆయన హెచ్చరిం చారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ 50శాతం కంటే ఎక్కువ జనాభా ప్రాతిపదికన ఇస్తామని దీనికి కులగణన కూడా దేశవ్యాప్తంగాచేస్తామని తెలిపారు. ప్రైవేటీకరణఅంటనే రిజర్వేషన్ తొలగింపు రాజ్యాంగం రద్దు చేయడం మాత్రమే అని ఆయన అన్నారు. బిజెపి కేవలం ధనికుల కోసం మాత్రమే పనిచేస్తుందని, 22 మంది బడాబాబులకు 16లక్షల కోట్లు రుణమాఫీ చేశారని, ఆ డబ్బులతో దేశంలోని పేదలకు ఒక్కొరికి 25వేల రూపాయలు ఇవ్వొచ్చని ఆయన వివరించారు. మేం రైతులకు రుణమాఫీచేస్తే ఉపాధిహామి పనులు గ్రామీణులకుకల్పిస్తే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారని ఆరోపిం చారని మరి సంపన్నులు దోచిన సొమ్ముమాట ఏంటని అని రాహుల్ ప్రశ్నించారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నదని ప్రతి మహిళకు నెలకు 2500రూపాయలు ఇస్తున్నారని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇదే పద్ధతి దేశంలో కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తామని తెలంగాణలో ఒక్కో కుటుంబానికి లక్షా 30వేలరూపాయలు లబ్దికలుగుతుందని లెక్కలుకట్టి రాహుల్ వివరించారు.

# '12 ఎంపి సీట్లు గెలిస్తే మళ్లీ రాజకీయాలను శాసించనున్న కెసిఆర్'

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 12 ఎంపి స్థానాలల్లో గెలిపిస్తే తిరిగి కెసిఆర్ రాజకీయాలను శాసించే అవకాశం ఉంటుందని కెటిఆర్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రామ్‌నగర్ క్రాస్‌రోడ్స్‌లో కెటిఆర్ భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. కెటిఆర్ ఎంట ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠాజైసింహ, వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు. సరిగ్గా నాలుగు నెలల తర్వాత ఇక్కడికి వచ్చాను. కెసిఆర్‌పై అభిమానంతో 24 అసెంబ్లీ సీట్లకుగాను 16 మంది బిఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించారు. ఒక్కటంటే ఒక్క సీటును కూడా కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. ఒకే ఒక్క సీటు బిజెపికు ఒక్క సీటులో గెలిపించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి ప్రజలను ఆగం చేసి బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. నాలుగున్న నెలలు అయింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఉప్పల్ క్రాస్‌రోడ్స్‌లో బహిరంగ సభలో పాల్గొని ఇక్కడికి వస్తుంటే మెట్రో పిల్లర్లపై సిఎం రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని చెప్పుకొచ్చాడు. రాష్ట్రంలో పర్యటించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్క్రిప్ట్ చదివాడే తప్ప అందులో నిజమెంతో అబద్ధమెంతో తెలుసుకోలేకపోయాడని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నేడు అమలు కాలేదన్నారు. నెలకు 2500 మహిళలకు రావడం లేదని, పెద్దమనుషులకు రూ.4వేలు రావడం లేదు. తులం బంగారం ఇస్తానన్నాడు, చదువుకుంటున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానని చెప్పాడు అవి కూడా ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి కూడా అమలుకు నోచుకోలేదన్నారు. ఐదు సంవత్సరాల కింద బిజెపి అభ్యర్థిగా జి.కిషన్‌రెడ్డిని సికింద్రాబాద్ స్థానం నుంచి గెలిపించారని, హైదరాబబాద్‌కు వరదలు వస్తే ఒక్క రూపాయి కూడా తేలేదని, హైదరాబాద్‌లో మెట్రోరైల్ నిర్మించుకుంటే ఒక్క పైసాసహాయం కేంద్రంనుంచి మంజూరు చేయించలేకపోయాడని విమర్శించారు

## ఆరోగ్య

# పిప్పిని పిండి చేస్తున్నారు !

**పర్యావరణ స్పృహ పెరగడంతో** బర్రెపాలు, ఆవుపాల స్థానంలో బాదంపాలు, సోయాపాలు ఇలా రకరకాల ఫ్లేవర్లు అందుబాటులోకి వస్తున్నాయి. తెలిసిందేగా! బాదం, సోయా, ఓట్స్ నుంచి ఆ పాలు తీసిన తర్వాత ఆ పిప్పిని ఏం చేస్తారు? ఇంతవరకూ ఆ పిప్పికి పెద్దగా ప్రయోజనం ఉండేది కాదు. కానీ ఆహార వృథాని అరికట్టే నక్రమంలో ఆ పిప్పినీ అప్‌సైకిల్డ్ ఫ్లోర్ పేరుతో పిండిగా మార్చేస్తున్నారు. కాస్త ముదురు రంగులో ఉండే పిండిని పిజా బేస్‌లు



మొదలుకుని వివిధ రకాల ఉత్పత్తుల్లో మైదాకు బదులు వాడుతున్నారు. ఈ ఏడాది ఇదో ట్రెండ్‌గా కూడా మారింది. మన నువ్వుల నుంచి నూనె తీసిన తర్వాత వచ్చిన తెలక పిండిని వంటల్లో వాడినట్టుగా అన్నమాట. ★

# పగలు నిద్రపోతున్నారా?

**రోజంతా అలసిపోయిన** శరీరానికి రాత్రి నిద్ర కొత్త శక్తిని పుంజుకునేలా చేస్తుంది. అయితే కొంత మంది రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోయినప్పటికీ పగటిపూట కూడా ఎక్కువ నిద్రపోతున్నారని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది వారి తప్పు కాదట. ఇడియోపతిక్ హైపర్సోమ్నియా లేదా స్లీప్ అప్నియా అనే డిజార్డర్ వల్ల ఇలా జరుగుతుందట. ఈ పరిస్థితి 15 నుంచి 50 సంవత్సరాల మధ్య ఎప్పుడైనా రావచ్చు. దీనివల్ల శారీరక బలహీనతలతో పాటూ భావోద్వేగాలనూ అదుపు చేసుకోలేరట. ఏ విషయంపైనా దృష్టిసారించలేరట. క్రమంగా మెదడులో నాడీవ్యవస్థ మందగిస్తుందట. దీనివల్ల మాట్లాడటానికీ, కదలడానికీ కూడా బద్ధకంగా తోస్తుంది. ఇలా జరగడాన్ని స్లీప్‌పెరాలసిస్ అని కూడా అంటారు. ఇది కొన్ని నిమిషాలపాటు మాత్రమే ఉంటుంది. దీని కారణంగా నిద్రలేమి ఏర్పడుతుంది. రాత్రి నిద్ర సరిగా పట్టదు. ఒక్కోసారి తలతిరగడం వంటివీ జరుగుతాయి. సమస్య ఉన్నవాళ్లు రాత్రి సమయంలో ఎక్కువసేపు మేల్కొని ఉంటారు. దీనివల్ల ఆకలి పెరిగి, వేళకానీ వేళల్లో తిని బరువూ పెరుగుతారట. దీని అదుపులో ఉంచాలంటే మాత్రం పగటిపూట నిద్రకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా మూడునెలలు ఇలా చేయగలిగితే సమస్య అదుపులోకి వస్తుంది. ★



# చెలి

# సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతూ ..

**వ్యవసాయాన్ని వ్యాపారంగా మలుస్తోంది.. మెట్రో నగరాల్లోని రెస్టరంట్లలో ఓ చైనీస్, జపనీస్..లాంటి విదేశీ రుచులు ఎన్నో దొరుకుతుంటాయి. కానీ మా తెగ వంటలెందుకు ఇక్కడ దొరకవు.. అన్న ప్రశ్నే ఆమెను వ్యాపారవేత్తను చేసింది. ఓపెన్‌ఫీల్డ్ పేరుతో అగ్రో బిజినెస్ మొదలుపెట్టి తమ వంటలూ, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతూ ఏడాదికి రూ.50 లక్షలకు పైగా టర్నోవర్‌నూ అందుకుంటోంది 33 ఏళ్ల మనీషా ఓరాన్. ఎలా అంటే..**



మనీషా

ఓవైపు రకరకాల వంటల ఘుమఘుమలు.. మరోవైపు క్యాంప్‌ఫైర్ దగ్గర కాలక్షేపం చేసేవారు కొందరైతే, రాత్రిపూట నక్షత్రాలను చూస్తూ మైమరిచిపోయేవారు ఇంకొందరు.. అలాగని అదేదో పెద్ద రిసార్ట్ కాదు. రాంచీ సరిహద్దులోని ఖాళీ పొలాలు. వీటన్నింటి వెనుక ఉన్నది మనీషా. ఆమెది ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ. తను డెంటల్ సర్జన్ , గిరిజన అమ్మాయి పై చదువుల కోసం నగరానికి వెళ్లినప్పుడు, తిందామంటే విదేశీ రుచులెన్నో దొరికాయి కానీ, వారి సంప్రదాయ వంటకాలు మాత్రం మచ్చుకైనా కనిపించలేదట. దాంతో వారి వంటలను అందరికీ పరిచయం చేయాలని 2018లో భర్త కుమార్ అబిషేక్ ఓరాన్ , స్నేహితుడు ప్రతీక్ టొప్పోతో కలిసి ఓపెన్ ఫీల్డ్ పేరుతో బిజినెస్ మొదలుపెట్టింది. అందుకు ఝార్ఖండ్ స్టేట్ ట్రైబల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సబ్సిడీని ఇచ్చింది. ఖుంటి జిల్లాలోని ఘుసిబరీ గ్రామంలో పదెకరాల పొలంలో ఫామ్‌స్టేలూ, వర్క్‌షాపులనూ ఏర్పాటుచేసి వందల మంది నరగామస్థులను ఈ వ్యాపారంలో భాగం చేసింది మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ చేయడానికే కాదు.. కల్చరల్ అంబాసిడర్‌లగానూ గ్రామస్థులనే నియమించుకుంది.
సంప్రదాయానికి ఆధునికత జోడిస్తూ.. బ్రౌన్ రైస్, పనసపండు కూర, రాగి రొట్టెలు, ఫుట్‌కల్ చట్నీ, జామున్ ఖుఖరీ మష్రూమ్స్, వెజ్, నాన్ వెజ్ రకాలతో కాంటెంపరరీ ట్రైబల్ తయారుచేస్తారిక్కడ. రాష్ట్రంలోనే అతి పెద్ద గులాబీల ఫామ్ కూడా ఇందులోనే ఉంది. ఫామ్‌స్టేకి వచ్చే సందర్శకులకు ఫామ్ టూర్‌నూ, స్థానిక కమ్యూనిటీను దగ్గర నుంచి చూసే అవకాశాలన్నీ కల్పిస్తారు. రాత్రి క్యాంపింగ్‌లో భోజనం, బోన్‌ఫైర్, వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. శామ్ కీ పాఠవాల పేరుతో స్థానిక పిల్లలకు ఆర్థిక అంశాలు, స్పోకెన్ ఇంగ్లీష్, సైన్సు, ఫొటోగ్రఫీ వంటి వాటితో శిక్షణ ఇస్తోంది. కమ్యూనిటీ ఉండే ప్రజలకు వర్షపు నీటిని ఆదా చేయడం, సేంద్రియ వ్యవసాయం, నర్సరీ మేనేజ్‌మెంట్, రాంచీ ఏర్పాటుచేసిన అంతర్జాతీయ సదస్సులోనూ ప్రదర్శించింది. ప్రస్తుతం ఓపెన్‌ఫీల్డ్ వార్షికాదాయం రూ.50 లక్షలకు పైమాటే. ★



# వృషభ శాపం

**అమృతం కోసం దేవతలు,** రాక్షసులు చేసిన క్షీరసాగర మథనంలో ఎన్నో వస్తువులు ఆవిర్భవించాయి. వాటన్నింటితో పాటు హాలాహల ఎగజిమ్మింది. దేవదానవులందరూ భయపడ్డారు.
అప్పుడు జగరక్షకుడైన పరమశివుడు ఆ హాలాహలాని పరమ ప్రీతితో సేవించాడు. ఆ ప్రయత్నంలో కొన్ని విషపు చుక్కలు నేలపై చిందబోతుండగా వెంటనే వాటిని నందీశ్వరుడు తాగేశాడు. అది చూసి అందరూ ఉలిక్కిపడ్డారు. నందీశ్వరుడికి ఏమవుతుందోనని ఆందోళన చెందారు. అప్పుడా మహాదేవుడు అభయమిస్తూ నంది నా నమ్మినబంటు. నన్ను శరణుజొచ్చినవాడు. అందుకే నాశక్తులన్నీ అతడికి సంసక్రమించాయి. నందికి నా రక్షణ ఎన్నటికీ ఉంటుంది అన్నాడు. తనను విశ్వసించిన వారికి పరమేశ్వరుడు ఎంత శక్తినిస్తాడో ఆ సంఘటన స్పష్టం చేసింది. పరమేశ్వరుడి వాహనమైన వృషభాన్ని ధర్మానికి ప్రతిరూపంగా భావిస్తారు.
'వృష' అంటే ఉత్కృష్టమైన, 'భ' అంటే ప్రకాశం అని అర్థం. ఆ రెండూ కలిసి 'వృషభం' అనే నామం నందికి సార్థకమైంది. మహేశ్వరుణ్ణి దర్శించుకునేందుకు రావణుడు ఒకసారి కైలాసానికి వెళ్లగా నందీశ్వరుడు అతణ్ణి అడ్డగించాడు. దాంతో కోపగించిన లంకాధీశుడు నువ్వో సామాన్యమైన ఎద్దువి! నన్ను అడ్డగిస్తావా? అంటూ తూలనాడాడు. పైగా కోతిలా కనిపిస్తున్నావని వెక్కిరించాడు. దాంతో వృషభం ఆగ్రహించి 'కోతి చేతిలో నీ సామ్రాజ్యం దహనమవుతుంది వానర మూక దాడి చేయడంతో నువ్వు పతనమవుతావు అని శపించింది. పరమేశ్వరుడు పరమాత్మకు ప్రతీక అయితే వృషభం' జీవాత్మకు ప్రతీక అని మన ధర్మగ్రంథాలు వ్యాఖ్యానించాయి. ★

# వేసవి తాపానికి చెక్..



- మనం ఎప్పుడూ వినే మాట.. రోజుకు ఆరు నుంచి ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగాలనేది.కానీ తాజాగా నెబ్రాస్కాలింకన్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని బట్టి ఆ లెక్క అందరికీ ఒకలా కాకుండా మనిషి మనిషికీ మారుతుంది. వాళ్ల ఆరోగ్యస్థితి, చేసే పనులు, వాళ్లున్న వాతావరణం లాంటి అనేక అంశాలను బట్టి శరీరానికి మారుతుంది. వాళ్ల ఆరోగ్యస్థితి, చేసే పనులు, వాళ్లున్న వాతావరణం లాంటిఅనేక అంశాలను బట్టి శరీరానికి నీళ్లు అవసరమవుతాయి. తమకు ఎంత కావాలనిపిస్తే అంతే తాగాలి,
- తగినన్ని నీళ్లు తాగకపోయినా, అతిగా తాగినా కూడా ప్రమాదమేనంటున్నారు.
- దాహం మరీ ఎక్కువయ్యేదాకా నీళ్లు తాగకుంటే చాలా ఎక్కువ నీళ్లు తాగాల్సి వస్తుంది. అది కడుపుబ్బరం, తలనొప్పి, మైకం లాంటి సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది.
- ఎండలో వెళ్లేట్లయితే నీళ్లు ఎక్కువ తాగాలి. లేకుంటే చెమట రూపంలో నీరు వెళ్లిపోయి డీహైడ్రేషన్ ఏర్పడు ప్రమాదం ఉంది.
- ఎండగా ఉన్నప్పుడు కూల్‌డ్రింక్స్ సోడా, ఐస్, ఎసెన్స్ కలిపిన పండ్లరసాలు, కోల్డ్ కాఫీ లాంటి పానీయాలు తాగాలనిపిస్తుంది. నిజానికి ఇవన్నీ హాని చేసేవే. కనుక వాటికి బదులు నీళ్లు తాగడమే మంచిది.
- మనం చాలాసార్లు నిలబడి నీళ్లు తాగుతాం. దీనివల్ల రక్తం పల్చబడుతుంది. వాపు లాంటి సమస్యలు వస్తాయి. అందువల్ల ఇక నుంచి కూర్చుని నీళ్లు తాగండి. ★

# ఆరుబయట ఆడుతున్నారా !

**ఈ రోజుల్లో పిల్లలు గ్యాడ్జెట్లతోనే సమయం ఎక్కువగా గడిపేస్తున్నారు. దాంతో వాళ్లలో ఒత్తిడి, ఊబకాయం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఈ సమస్యలకు శారీరక శ్రమనిచ్చే ఆటలాడటమే పరిష్కారం. అప్పుడే ఆరోగ్యంగా ఉంటారు. జ్ఞాపకశక్తీ మెరుగవుతుంది.**

పెద్దల్లో మాత్రమే కాదు పిల్లల్లోనూ ఒత్తిడి ఎక్కువే. ఇందుకు కారణాలు అనేకం. ఆరుబయట ఆటలు వీరిలో ఆ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరానికి డి-విటమిన్ అందిస్తాయి. ఫలితంగా ఎముకలూ ఆరోగ్యంగా ఉంటాయి. రన్నింగ్, జంపింగ్ వంటివి బరువు పెరగకుండా చేస్తాయి. స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

- పిల్లలు ఆడటం మొదలుపెడితే ఆపడం కష్టం. అంతలా లీనమైపోతారు మరి. ఇదీ మంచిదేనట. వారు ఆటలోని ప్రతి అంశాన్నీ నిశితంగా గమనించడం అలవాటవుతుంది. పైగా సహజకాంతిలో ఆడితే కంటిచూపూ మెరుగవుతుంది.



- ఆరు బయట ఆడటం వల్ల తోటి పిల్లలతో కలుస్తారు. మాట్లాడతారు. దాంతో సామాజిక నైపుణ్యాలు మెరుగుపడటమే కాకుండా, సొంతంగా ఆలోచించడమూ నేర్చుకుంటారు. గాలి, వెలుతురులో ఆడటం వల్ల వారిలో మెలటోనిన్ వృద్ధి చెంది, చిన్నారులకి నిద్ర బాగా పడుతుంది.
- బుడతలు బయట ఆడుతున్నారంటే చుట్టూ ఉండే పరిసరాలను గమనించకుండా ఉంటారా! ఏ మూల ఏముందంటూ ప్రతి విషయాన్నీ తెలుసుకోవడానికే చూస్తారు. ఈ అలవాటు వారిలో సృజనాత్మకతను మెరుగుపరుస్తుంది. అంతేకాదు ఆందోళన, నిరాశ నిస్పృహలు దరిచేరనీయదు. ఇంకా ఏడిహెచ్‌డి లక్షణాలు ఉంటే వాటినీ తగ్గిస్తుంది. ★

# సీఎం జగన్ ఫ్యాన్ గాలి ప్రభంజనం

## -ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



సాలూరు, మే 5 ప్రభాతవార్త :

సాలూరు పట్టణంలో పలు వార్డుల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారానికి వెళుతున్న డిప్యూటీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొరకు అడుగడుగునా జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ యా వార్డుల్లో రాజన్నదొర వైసీపీ శ్రేణులతో కలిసి వెళ్ళి ప్రజలకు సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ ఉంటే మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని భరోసా కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా నాలుగో బ్యాలెట్ నెంబర్ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, అరుకు ఎంపి అభ్యర్థి తనూజరాణిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ ఫ్యాన్ గాలి ప్రభంజనం సృష్టిస్తుందని, అన్ని సర్వేలలో వైఎస్సార్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, సూరిబాబు, గిరిరఘు, గొర్లె జగన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు ఆయన వెంట పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీలను అణిచేశారు...!.

## గజపతినగరం కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్



గజపతినగరం,బొండపల్లి, మే 5 ప్రభాతవార్త

వైసీపీ అయిదేళ్ళ పాలనలో ఎస్సీ,ఎస్టీ, బీసీలను అణిచేశారని గజపతినగరం శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం నియోజకవర్గ పరిధిలోని శాసనపల్లి, సోమయాజపాలెం, తెలగపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. ప్రచారంలో భాగంగా ఆయన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో, బీసీ డిక్లరేషన్ గురించి ఓటర్లకు వివరించారు. చంద్రబాబు పాలన వస్తేనే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అభివృద్ధి పథకాలు, సంక్షేమ అందుతాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బీసీ, ఎస్సీ లకు చెందాల్సిన సుమారు వంద సంక్షేమ పథకాలను సీఎం జగన్ తొలగించేశారని ఆరోపిస్తూ దీనిని హేయమైన చర్యగా శ్రీనివాస్ అభివర్ణించారు. జగన్ అస్తవ్యస్థ విధానాలతో రాష్ట్రం అతలాకు తలమైపోయిందని విమర్శించారు. ఈనెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్‌లో వైసీపీకి ఓటుతో తగిన గుణపాఠం



చెప్పి ఇంటికి సాగనంపాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

# వైసీపీని ఇంటికి సాగనంపండి...!.

## విజయనగరం కూటమి అభ్యర్థిని అదితి గజపతి రాజు పిలుపు



విజయనగరం, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి

గడచిన ఐదేళ్ళలో రాష్ట్ర ప్రజలను అరాచకాలు, అక్రమ కేసులు, రౌడీయిజం, దౌర్జన్యాలు, విధ్వంసాలతో వేధించిన వైసీపీని ఇంటికి సాగనంపాలని విజయనగరం శాసనసభా నియోజకవర్గ కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె తన తండ్రి అశోక్ గజపతి రాజుతో కలిసి మండల పరిధిలోని చిల్లపేట, సారిక, జొన్నవలస గ్రామాల్లో జరిగిన బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రజలకు విస్పష్టంగా తెలియచేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి అభ్యున్నతి చంద్రబాబుతోటే సాధ్యమన్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేసిన రాక్షస పాలనకు చరమ గీతం పాడాలని ఆమె పిలుపునిచ్చారు. పరిపాలన అంటే సంపద



సృష్టించి అభివృద్ధి, సంక్షేమం చెయ్యాలి గానీ వైసీపీ లాగా అప్పులు చేసి కాదని ఆమె ఆక్షేపించారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో అన్ని నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని చెబుతూ వైసీపీని చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ప్రభుత్వంగా అభివర్ణించారు. ఈ నేపథ్యంలో విజ్ఞతతో ఆలోచించి ఈనెల 13వ తేదీన జరిగే పోలింగ్‌లో కూటమి అభ్యర్థినైన తనను గెలిపించాలని కోరారు. కూటమికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా ఈ ప్రచారంలో ఆమె వెంట పాల్గొన్నారు.

# వైసీపీ పాలనంత అరాచకమే

## ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడు

ఆముదాలవలస, మే 5 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైకాపా పాలనంత అరాచకమేనని శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆదివారం కూటమి అభ్యర్థి కూన రవికుమార్‌తో కలిసి కొత్తరోడ్డు, అక్కివరం, తోటాడ, వంజంగి, కుమ్మరిపేట, సీపానపేట, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పాలనలో సంక్షేమం అంతే లేదని మండిపడ్డారు. ఇప్పుడున్న వైకాపా నాయకులు జిల్లాకు ఏం చేశారు చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో ఇసుక మీద, సారాయి మీద వేల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యం తయారుచేసి పేదల బ్రతుకులు రోడ్డున పడవేశారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ముఖ్య ఉద్దేశం మన భూములను జగన్‌రెడ్డి కో బ్యాంక మన ఆస్తులను దోచుకోవడానికి ఈ చట్టాన్ని తెచ్చారని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. జగన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి మరిచి విధ్వంసానికి పాల్పడుతున్నారని అన్నారు. మన భూముల పాస్ పుస్తకాలలో జగన్ బొమ్మేమిటని ప్రశ్నించారు. ఇక నుంచి మన భూములు అమ్ముకోవాలంటే జగన్ పర్మిషన్ అవసరమని, ఇలాంటి జగన్ పాలనను ఇంటికి పంపించవల్సిన అవసరం ప్రజలపై ఉందని అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కనీసం రేషన్ బియ్యం పేదలకు అందించలేదని అసమర్థ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని అన్నారు. కేంద్రం ఇచ్చిన రేషన్ బియ్యంతో పాటు పలు సంక్షేమ పథకాలు కేంద్రం ఇచ్చిన పథకాలే తప్ప జగన్‌రెడ్డి ఇచ్చిన పథకాలు ఏమీ లేవని అన్నారు. తమ్ముడు కూన రవికుమార్‌ను ఎమ్మెల్యేగా, తనను ఎంపీగా మరొక అవకాశం ఇస్తే ఆముదాలవలసను అందాల నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కూన రవికుమార్ మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కల్పించే వ్యక్తి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని, ఈ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమ సక్రమంగా జరగాలంటే మన రాష్ట్రానికి బాబు రావల్సిన అవసరం ఎంతైనా



ఉందన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉంచి పేదలపై పెనుభారం మోపిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి ఇంటికి పంపించవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక్క అవకాశం అని జగనుకు చివరి అవకాశం అని దమాయిస్తూ సీతారాంకు అవకాశం ప్రజలిస్తే జగన్ రాష్ట్రాన్ని దోచుకున్నారని నియోజకవర్గంలో ఉన్న ఇసుక, భూకబ్జాలు, ల్యాండ్ సెటిల్‌మెంట్‌లు చేసుకున్నారే తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. నాకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే మొత్తం భూములను మీకే అందేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తామని, ఈ గ్రామాలకు 24 గంటలు త్రాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న ప్రజలు ఎంపీగా రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యేగా నాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు కోరారు. అనంతరం వంజంగి గ్రామంలో 30 కుటుంబాలు వైకాపా వీడి టీడీపీలోకి చేరారు. అనంతరం రామ్మోహన్‌నాయుడు, రవికుమార్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే 13 వార్డుకు చెందిన డాక్టర్ ఎంద విశ్వనాథంతో పాటు మరో 20 కుటుంబాలు వైకాపా వీడి తెలుగుదేశంలో చేరాయి. వీళ్లందరూ టీడీపీ అభ్యర్థి కూన రవికుమార్ సతీమణి ప్రమీల పార్టీలోకి ఆహ్వానించి, టీడీపీ కండువా వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని సుజాత, నూకరాజు, నననల ఢిల్లీశ్వరరావు, వండాన ఉదయకుమార్, తమ్మినేని అమర్నాథ్, మాజీ మహిళా అధ్యక్షురాలు ఊగాది సుశీల, స్థానిక నాయకులు బెండి రామ్మోహన్, హనుమంతు బాలకృష్ణ, బుడుమూరు సీతారాం, ఎండ అప్పలనాయుడు, కూన అమ్మాజీ, బత్తుల బుజ్జి, గట్టుమడిపేట సర్పంచ్ పైడి లక్ష్మి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# పాలకొండలో కళావతికి ఎదురుగాలి వైకాపా కార్యకర్తల్లో నిస్తేజం

శ్రీకాకుళం, మే 5 ప్రభాతవార్త



రాజకీయ చైతన్యానికి, రాజకీయ సంచలనాలకు మారుపేరుగా నిలుస్తున్న పాలకొండ నియోజకవర్గంలో రాజకీయ వేడి రోజు రోజుకు మరింత పెరిగి అత్యధిక ఉష్ణోగ్రతగా మారబోతుంది. ఈ తరుణంలో వైకాపా పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి పోటీ చేస్తున్న విశ్వాసరాయి కళావతికి ఈ నియోజకవర్గంలో ఎదురుగాలి వీస్తుండడంతో వైకాపా కార్యకర్తలు నిస్తేజానికి గురవుతున్నారు. ఈమె ముచ్చటగా మూడోసారి కూడా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం అనుకున్న కళావతికి అనుకూల పవనాలు కాన రాకపోవడంతో వైకాపా శ్రేణుల్లో నిరాశ మొదలైంది. ముఖ్యంగా నియోజకవర్గంలో ఉన్న కాపులు ఈమె వైఖరి పట్ల గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. వారిని గౌరవించకపోవడం, వారి పట్ల నిర్లక్ష్య వైఖరి కారణంగా పార్టీలో ఉన్న కొందరు ఆమెకు దూరమవుతూ వస్తున్నారు. సొంత గ్రామం వండువలోనే ఆమె పట్ల వ్యతిరేకత వచ్చిందంటే ఆ స్థాయి ఏ విధంగా ఉందో మనకి ఇట్టే అర్థమవుతుంది. వండువ గ్రామంలో అనేక కటుంబాలు వైకాపాను వీడి జయకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిపోయారు. అదే విధంగా తన సొంత మండలం వీరఘట్టంలో నడుకూరు, చిట్టపూడివలస, సంత నర్సిపురం, యు.వెంకంపేట, వీరఘట్టం, బీటీవాడ, ఆడారు, మెట్ట వెంకటాపురం, కుమ్మరిగుంట నీలానగరం, తదితర గ్రామాల్లో వందలాది కుటుంబాలు వైకాపా వీడి జనసేన పార్టీలోకి చేరారు. ఈమె వ్యవహార శైలిని కొందరికి నచ్చకపోవడం ఒక ఎత్తయితే ప్రభుత్వ వ్యతిరేకతతో కొందరు పార్టీకి దూరమవుతూ వస్తున్నారు. ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌కు



వీరఘట్టం, పాలకొండ మండలాల్లో మంచి పట్టు ఉంది. ఆయన ఆధ్వర్యంలోని ఎక్కువ మంది నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో వైకాపా పార్టీకి ఒక ఊపు నిస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ వ్యతిరేకతతో ఈయన మనుషులు కూడా కొందరు పార్టీని వీడుతుండడం విశేషం. మండల కేంద్రం వీరఘట్టంలోని ప్రధాన రహదారి నిర్మించేందుకు మూడేళ్లుగా నిరీక్షణతో ప్రజలు ఎదురు చూడాల్సిన పరిస్థితి. దీని వల్ల మండలంలోని ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఊగిపోతున్నారు. అసంపూర్తిగా ఉన్న ఈ రహదారి వైకాపా పార్టీకి ఒక మైనస్‌గానే చెప్పుకోవచ్చు. వీరఘట్టం మండలంలో కంబర, చిట్టపూడివలస కొట్టు గుమ్మడి, చిదిమి, తదితర రహదారులు పరమ అధ్వాన్నంగా తయారయ్యాయి. దీని కారణంగా ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన జంపరకోట జలాశయం, తోటపల్లి ఎడమ కాలువ పనులు సకాలంలోపూర్తి కాకపోవడం వైసీపీకి ప్రతికూలంగా మారాయి. ఉమ్మడి కూటమిలో భాగంగా జనసేన పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసు_న్న నిమ్మక జయకృష్ణ నియోజకవర్గంలో దూసుకెళ్తున్నారు. ఈయనకు జనసేన పార్టీతో పాటు తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు కసిగా కలిసికట్టుగా పని చేయడంతో ఈయనకు నూతన ఉత్తేజాన్ని ఇచ్చినట్టయ్యింది. ప్రతి గ్రామంలోనూ జయకృష్ణకు జనాలు నీరాజనాలు పడుతుండడంతో క్యాడర్‌లో మరింత ఉత్సాహాన్ని నింపినట్టయ్యింది. అంతేకాకుండా తన తండ్రి దివంగత ఎమ్మెల్యే నిమ్మక గోపాలరావు మంచి సౌమ్యునిగా ప్రజల మనిషిగా గుర్తింపు పొందడం, అలాగే ఇతని సోదరుడు తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ కూడా ఈయన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించడం ఇందుకు కలిసి వచ్చే అవకాశంగా కనిపిస్తోంది. అంతేకాకుండా ఈయన రెండు పర్యాయాలు అపజయం పొందిన కారణంగా ప్రజల్లో జయకృష్ణ పట్ల మరింత సానుభూతి పెరగడంతో మంచి ఊపుతో, గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. జనసేన పార్టీ తరపున పోటీలో ఉండడంతో యువతీ యువకుల్లో కూడా ఈయన పేరు మారుమోగుతూ ఆయన వెంట నడుస్తున్నారు. వారు కూడా అహర్నిశలు పార్టీ కోసం శ్రమించడం విశేషం. అలాగే ఇటీవల జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పాలకొండలో నిర్వహించిన రోడ్‌షో, బహిరంగ సభకు విశేషంగా జనాలు రావడం, సభ విజయవంతం కావడంతో ఈయనకు కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. దీంతో క్యాడర్ అంతా ఫుల్ జోష్‌గా ఉన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 1,94,220 మంది ఓటర్లు ఉండగా ఇటీవల కొత్తగా సుమారు 12000 వరకు చేరారు. ఇందులో 8000 మంది వరకు యువతీ యువకులే అధికంగా ఉన్నారు. వీరందరూ జనసేన పార్టీ పట్ల విధేయత ఉన్నట్లు సమాచారం. ఇది కూడా జయకృష్ణకు కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. వీరఘట్టం మండలంతో పాటు పాలకొండ, భామిని మండలాల్లో మంచి మెజార్టీ వస్తుందని ఆ పార్టీ వర్గాలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. అయితే పాలకొండ నియోజకవర్గం గెలుపుకు సీతంపేట కీలకమని అటువంటి సీతంపేటలో కూడా పాగా వేసేందుకు గట్టి ప్రయత్నాలే చేస్తున్నట్లు భోగట్టా. మండల కేంద్రం వీరఘట్టంతో పాటు పాలకొండ నగర పంచాయతీల్లో కూడా టీడీపీ పార్టీకి మంచి ఆదరణ ఉంది. నిమ్మక జయకృష్ణకు బలం పెరిగింది అనడానికి ఇటీవల జనసేన పార్టీలోకి చేరికల కోసం క్యూ కట్టడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనం. మరి ఏం జరుగుతుందో మరికొద్ది రోజులు వేచి చూద్దాం.

# టీడీపీలో చేరిన వైసీపీ నేత మడ్డు రాజారావు

కంచిలి, మే 5 ప్రభాతవార్త



సోంపేట మండలం రామయ్య పట్నంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ సమక్షంలో వైసీపీ నేత, మత్స్యకార వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మడ్డు రాజారావు టీడీపీలో చేరారు. అలాగే గ్రామానికి చెందిన సుమారు వంద కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ మద్దిల నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, మాజీ ఎంపీపీ సిహెచ్ శ్రీను, నిట్ట గోపాల్, బడే తమ్మయ్య, బడే సూర్యనారాయణ, హరికృష్ణ, జీకేనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన కంచిలి తెలుగుదేశం పార్టీ ర్యాలీ

కంచిలి, మే 5 ప్రభాతవార్త



కంచిలి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జనసేన కలిసి చేపట్టిన ర్యాలీ జనసంద్రంగా మారింది. ఆదివారం సాయంత్రం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు సతీమణి నీలోత్పల ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీ విజయవంతంగా సాగింది. మఠం కంచిలి నుంచి రైల్వేస్టేషన్ మీదుగా ఎస్ఆర్‌సిపురం కాలనీ, బల్యాపుట్టుగ, కాలనీలో వేలాది మంది మహిళలు ప్రజలతో భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి నీలోత్పల ఇంటింటికి తిరుగుతూ



రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పరిపాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. చంద్రబాబు ప్రకటించిన పథకాలు ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు విసిగి చెందారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. చంద్రబాబుకి తోడుగా పవన్ కళ్యాణ్, బిజెపి పార్టీలు కూడా ఉండడం రాష్ట్ర అభివృద్ధికి తిరుగులేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బంగారు కురయ్య, జగదీష్ పట్నాయక్, మద్దిల కేశవరావు, మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, మాదిన రామారావు, తమరాల శోభన్‌బాబు, రవి, దుబ్బ రామయ్య, తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రవన్నతోనే అభివృద్ధి సాధ్యం : మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత



ఆముదాలవలస, మే 5 ప్రభాతవార్త

ఆముదాలవలస మున్సిపాలిటీ గత టీడీపీ హయాంలో అభివృద్ధి జరిగిందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. ఆదివారం 20వ వార్డు వెంగళరావు కాలనీలో మాజీ కౌన్సిలర్ రెడ్డి గౌరీశ్వరి అధ్యక్షతన ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో మున్సిపాలిటీకి రవికుమార్ నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. మున్సిపాలిటీలో 23 వార్డుల్లో రహదారులు, త్రాగునీరుతో పాటు మౌళిక వసతులు కల్పించిన ఘనత రవికుమార్‌కే సాధ్యమని అన్నారు. గత హయాంలో జరిగిన అభివృద్ధి చూసి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్‌కు, ఎంపీ అభ్యర్థి రామ్మోహన్‌నాయుడుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణంలో ఏ వార్డు నుంచి అయినా వెళ్లడానికి రహదారులు కల్పించిన ఘనత టీడీపీదేనని అన్నారు. టీడీపీ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి బాటలో వారు నడిపిస్తారని ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని విద్యాసాగర్, రెడ్డి రాంబాబు, నాగళ్ల మురళి, జనసైనికులు, గణేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త

# జగనన్న సిద్ధం సభను విజయవంతం చెయ్యండి : పేరాడ తిలక్

శ్రీకాకుళం, మే 5, ప్రభాతవార్త



ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 7న జరగబోయే జగనన్న సిద్ధం భారీ బహిరంగ సభను విజయ వంతం చెయ్యడం కోసం నాయకులు, కార్యకర్తలను దిశనిర్దేశం చేసిన శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి పేరాడ తిలక్ ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు, నరసన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణ దాస్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ సాయిరాజ్, రాష్ట్ర శాసనమండలి సభ్యులు నర్తు రామారావు, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ కాయల



వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరేష్ కుమార్ అగర్వాల్, డిసిసిబి వైస్ చైర్మన్ నర్తు నరేంద్ర యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి ఉన్నారు. మున్సిపాలిటీ, నాలుగు మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు,వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, జెసిఎస్ కన్వీనర్లు, ప్యాక్స్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, వార్డ్ సభ్యులు, బూత్ సభ్యులు, వివిధ హోదాలో గల వైఎస్సార్సీపీ నాయకులు, హాజరయ్యారు.

# నందిగాం మండలంలో దువ్వాడ ఎన్నికల ప్రచారం

టెక్కలి, మే 5, ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం నర్సిపురం దేవలభద్ర, లఖిదాసుపురం, దిమిలాడ, శివరాంపురం, సైలాడ పంచాయితీలో గడప గడపకు ఎన్నికల ప్రచారంను ఎమ్మెల్సీ టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం జిల్లా వైఎస్ఆర్ సిపి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక ప్రజాహిత కార్యక్రమాలు, అఖిలాంధ్ర తెలుగు ప్రధానికం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులు ఎమ్మెల్యే టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ పేర్కొని మీకిచ్చిన రెండు



ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ అనే నన్ను, ఎంపీగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ను గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వనికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తమ గ్రామానికి వచ్చిన తమ ఆత్మీయ నేతకు గ్రామ ప్రజలు జేజేలు పలికారు. తమ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో ఉన్న అపూర్వ ఆదరణ ను చూసి పులకించిపోయారు. ప్రజాహితం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, మతాలకు, కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి సర్కార్ కే దక్కిందని దువ్వాడ వివరించారు. ప్రతి గ్రామంలోనూ మౌళిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించి, గ్రామాల రూపు రేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రామ రాజ్యాన్ని తలపించే అద్భుతమైన పరిపాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సాకారం అయిందన్నారు. సంక్షేమ రాజ్యం ఇదేవిధంగా కొనసాగాలంటే, అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషా లతో వర్ధిల్లాలి అంటే, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి అండదండలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఘన విజయం అందించడం ద్వారా సంక్షేమ పథకాలు కలకాలం కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిపురం సర్పంచ్ లచ్చయ్య, దేవలభద్ర పంచాయతీ సర్లాన బైరాగి, లఖిదాసుపురం పంచాయతీలో మాదిన గోపాలకృష్ణ, దిమిలాడ పంచాయతీలో హనుమంతురావు, మధు, శివరాం పురం పంచాయతీలో చిన్ని. జోగారావు, ప్రసాద్, సైలాడ పంచాయతీలో పిన్నింటి జయరాం, ప్యాక్స్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు తమిరి ఫాల్గుణ రావు, జేసీఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, యర్ర చక్రవర్తి, కింతల ధర్మారావు, తమిరి బలరాం, నందిగాం మండలం లోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, వివిధ హోదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి స్పష్టీకరణ

## గ్రామాల్లో అడుగడుగునా బ్రమ్మారదం పడుతున్న జనం



నెలిమర్ల,మే 5 ప్రభాతవార్త

తనను ఎంఎల్ఎగా గెలిపిస్తే వచ్చే ఐదేళ్లలో ఉద్యోగ కల్పనకు ప్రాధాన ్యం ఇవ్వనున్నట్లు టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి అన్నారు.జన విజయ యాత్రలో భాగంగా ఆదివారం ఆమె డెంకాడ మండలం బంటుపల్లి, అక్కివరం, పినతాడివాడ, పెదతాడివాడ గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తారక రామ తీర్ధ సాగర్ రిజర్వాయర్ ప్రోజెక్టును యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయడమే తన ప్రధమ కర్తవ్యం అని అన్నారు. తద్వారా రైతులకు సాగు నీరు, జనానికి తాగునీరు కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. నియోజక వర్గానికి పరిశ్రమలు తెచ్చి మహిళలకు యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఆమె స్పష్టం చేవరు. రైతులను , చిన్న సన్నకారు రైతులను ఆర్థికంగా నిలదొక్కుకున్నట్లు చేయడమే తన కర్తవ్యంగా భావిస్తున్నట్లు చెప్పారు. అందుకు తగినట్లు అన్ని ప్రణాళికలు రచించి నట్లు చెప్పారు. తనపై భరోసా ఉంచి తనకు అవకా శం ఇచస్తే వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టు బాటు ధర కల్పించడం మార్కెట్ యార్డులను నిర్మించడం, పరిశ్రమలకు వ్యవసా య ఉత్పత్తులను అనుసం ధానించడం చేపడతానని నాగమాధవి అన్నారు. మహిళల కోసం స్వయం సమృద్ధి సాధించటం కోసం ప్రత్యేక వాణిజ్య సముదాయాన్ని నెలకొల్పి వారికి ప్రతి నెల గ్యారంటీగా ఆదాయం వచ్చేలా



ప్రణాళికలు తయారుచేశానని అన్నారు. యువత కోసం పరి శ్రమలు స్థాపించి ప్రత్యేక ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్నారు. ఎన్నికల తర్వాత తాను అమెరికా వెళ్లిపోతానని వైసిపి అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు విమర్శల చేయడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా చౌకబారు ఆరోపణలు, విమర్శలు బడ్డుకొండ మానుకోవాలని అన్నారు.తాను అమెరికా వెళ్లడం కాదని, నెల్లిమర్లను మరో అమెరికా లా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు,మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ,మండల టిడిపి అధ్యక్షుడు పల్లె భాస్కరరావు,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పాణిరాజు,జనసేన నాయకుడు మాజీ జెడ్‌పిటిసి కంది సూర్యనారాయణ,ఉత్తరాంధ్ర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మ లక్ష్మీరాజ్యం, పైలా శంకర్,అట్టాడ ప్రమీల, దిండి రామారావు,తొత్తిడి సూర్యప్రకాష్.పిన్నింటి రాజారావు పాల్గొన్నారు. ఆమె పర్యటించిన గ్రామాల్లో ఆదివారం ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూల వాన కురిపించారు.



# వైసీపీని గెలిపించండి..!

## -బొత్స అప్పల నరసయ్య పిలుపు

గజపతినగరం, బొండపల్లి, మే 5 ప్రభాతవార్త

ఈనెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్‌లో వైసీపీ అభ్యర్థినైన తనకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గజపతినగరం వైసీపీ అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం నియోజకవర్గ పరిధిలోని గంట్యాడ మండలం కొటారుబిల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికీ వెళ్ళి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలు, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. పార్టీ నాయకులు నారాయణమూర్తి, వేమలి ముత్యాలనాయుడు, వేమలి రమణమ్మతో పాటు మండల పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా అప్పల నరసయ్య వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

06-5pg10exHMNWJQEBPRCK.qxd OK:06-5pg10exHMNWJQEBPRCK.qxd 1/1/02 5:54 AM Page 1



# పంజాబ్‌పై చెన్నై ప్రతీకార విజయం



## 28 పరుగుల తేడాతో 6వ గెలుపు

**న్యూఢిల్లీ:** డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్రతీకార విజయం సాధించింది. ఐపిఎల్ 17వ సీజన్‌లో తమపై ఆధిపత్యం చెలాయిస్తున్న పంజాబ్ కింగ్స్‌కు ఎట్టకేలకు చెక్ పెట్టింది. ఐపిఎల్‌లో చెన్నైను రఫ్ఫాడించే ప్రయత్నం చేసిన పంజాబ్ కింగ్స్ ఎట్టకేలకు భంగపడింది. చెన్నై నిర్దేశించిన 167 పరుగుల లక్ష్యాన్ని ఛేదించ లేక పంజాబ్ 9 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసి చతికిలపడింది. దీంతో 28 పరుగుల తేడాతో గెలుపొందిన చెన్నై 6వ విజయంతో 12 పాయింట్లను చెన్నై సూపర్ కింగ్స్ తన ఖాతాలో వేసుకుంది. బౌండరీలతో జోరు మీదున్న ప్రభ్ సిమ్రాన్‌ను జడేజా బోల్తా కొట్టించగా, శశాంక్‌ను శాంట్నరన పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత మరోసారి తన మ్యాజిక్ చూపించిన జడేజా ఒకే ఓవర్లో సామ్ కరణ్ (3), అశుతోష్ శర్మ (7)లను ఔట్ చేసి పంజాబ్‌ను ఓటమి అంచుల్లోకి నెట్టాడు. 78 పరుగలకే టాప్ బ్యాటర్లంతా డగౌట్‌కు చేరిన వేళ టెయిలెండర్లు హర్షల్ పటేల్ (12), రాహుల్ చాహర్ (16), హర్‌ప్రీత్‌బ్రార్ (17)లు కాసేపు ప్రతిఘటించారు. ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆది నుండి వరుస షాక్‌లు తగిలినా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా (43) పోరాటంతో జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. రాహుల్ చాహర్ 3/23), హర్షల్ పటేల్ (3/24)ల విజృంభణతో డిఫెండింగ్ చాంపియన్ పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే ఆపద్బాంధవుడిగా జడేజా మారగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (32), డారిల్ మిచెల్ (30)లు ఫర్వాలేదనిపించారు. పవర్ ప్లేలో ఓపెనర్ అజింక్యా రహానే (9) వికెట్ కోల్పోయిన చెన్నై ఆ తర్వాత మరింత కష్టాల్లో పడింది. స్పిన్నర్ రాహుల్ చాహర్ ఒకే ఓవర్లో కెప్టెన్ రుతురాజ్, డేంజరస్ శివం దూబే (0)ను గోల్డెన్ డక్‌గా వెనక్కి పంపాడు. దాంతో అప్పగి వరకూ పటిష్ట స్థితిలో ఉన్న చెన్నై 69 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది.

డారిల్ మిచెల్, మోయిన్‌అలీ ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యత తీసుకున్నారు. అయితే కాసేపటికే మిచెల్‌ను హర్షల్ పటేల్ ఎల్బీగా ఔట్ చేయడంతో చెన్నై మరింత ఒత్తిడిలో పడింది. ఆ దశలో మొయిన్ అలీ (17), మిచెల్ సాంట్నర్ (11) జతగా జడేజా (43) జట్టు స్కోర్ 100 దాటించారు. శార్దూర్ ఠాకూర్ (11) ఉన్నంత సేపు ధనాధన్ ఆడాడు. జడేజా ఏడో వికెట్‌కు 28 రన్స్ జోడించాడు. ఈ సీజన్‌లో ఆఖరి ఓవర్లలో బౌండరీలతో చెలరేగుతున్న ఎంఎస్ ధోనీ (0)ని హర్‌షల్ లో యార్కర్‌తో బౌల్డ్ చేశాడు. అర్‌షదీప్ సింగ్ వేసిన 20వ ఓవర్లో జడేజా సిక్సర్ బాది తర్వాతి బంతికే ఔట య్యాడు. దాంతో 167 పరుగులు చేసి పంజాబ్ ముందు 167 లక్ష్యాన్ని ఉంచింది.



## ఆసియా బాక్సింగ్‌లో భారత్‌కు
## 43 మెడల్స్ ఖాయం

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్-22, యూత్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఇండియా బాక్సర్లు పంచ్‌ల మీద పంచ్‌లతో అదరుగొడుతున్నారు. ఇప్పటి వరకూ 43 మెడల్స్ ఖాయం చేసుకున్నారు. మెన్స్ 60 కిలోల సెమీస్‌లో సీనియర్ నేషనల్ చాంపియన్ ఆకాశ్ గోర్ఖా 5-0తో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఇలసోవ్ సూయత్‌పై గెలిచి ఫైనల్స్‌లోకి అడుగుపెట్టాడు. యూత్ వరల్డ్ చాంపియన్ విశ్వనాథ్ సురేశ్ 48 కిలోల విభాగంలో ఊడా 5-2తో ఫిలిప్పీన్స్ బాక్సర్ బరికుట్రో బ్రయాన్‌ను ఓడించి టైటిల్ ఫైట్‌కు అర్హత సాధించాడు. ఇక నిఖిల్ 57 కిలోల విభాగంలోను, ప్రీత్ మాలిక్ 67 కిలో విభాగంలోను 5-2 తేడాతో వరుసగా మంగోలియాకు చెందిన డొరియాంబు గన బోల్డ్‌పై, అలాగే కిర్గిస్తాన్‌కు చెందిన అల్మాజ్ ఒర్జాబెకోవ్‌పై నెగ్గి గోల్డ్ ఫైట్‌లోకి ప్రవేశించారు.

## జూన్ 9న భారత్, పాక్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్

### న్యూయార్క్ వేదికగా తలపడనున్న జట్లు




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగే ఈ మ్యాచ్‌పైనే యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ ఏడాది జూన్ 9న రెండు దేశాల క్రికెట్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇందుకు న్యూయార్క్ వేదికగా తలపడనున్నాయి. దీనికి తగినట్లుగా ఈ గ్రౌండ్‌కు మరింత ప్రత్యేకత సంతరించుకుంది. క్రికెట్ గ్రౌండ్ యొక్క ప్రామాణిక పరిమాణం మార నుంది. అయితే ఇదుకు కొన్ని సాధారణ మార్గదర్శకాలు విధిగా అమలు చేయాల్సి ఉంటుంది. భారత్, పాకిస్థాన్ జట్లు ఢీ అంటే ఢీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో న్యూయార్క్‌లోని నసావు క్రికెట్ స్టేడియంలో సాధారణం కంటే తక్కువ దూరంలో బౌండరీలు ఉండనున్నాయి. ఇందుకు అనుగుణంగా నసావు క్రికెట్ మైదానంలో ప్రస్తుతం పిచ్ పనులు జరుగుతున్నాయి. అయితే సాధారణ స్టేడియంల కంటే ఈ నసావు గ్రౌండ్‌లో బౌండరీ లైన్ చాలా దగ్గరా ఉండేలా ఏర్పాటు చేయడం విశేషం. పిచ్ నుండి నలువైపులా 65-70 మీటర్లకు కొంచెం అటు ఇటుగా బౌండరీ లైన్ ఉండేలా పగడ్బందీగా పిచ్‌ను రూపొందిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా పిచ్, దాని చుట్టు పక్కల మైదానాంతో సహా ఆట స్థలం యొక్క పరిమాణం 450 అడుగులు (137 మీటర్లు) వ్యాసం కలిగి ఉంటుంది. క్రికెట్ మైదానం పరిమాణం, కొలతలు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్దేశించిన నియమాలు, నిబంధనలు ప్రకారం ఇక్కడ పిచ్‌ను ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రధానంగా ఇక్కడ డ్రాప్ ఇన్ వికెట్ పిచ్‌లు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ రకమైన పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలిస్తాయి. దాదాపు 10 పిచ్‌లను తాజాగా ఫ్లొరిడా నుండి న్యూయార్‌కు 20 ట్రక్కుల ద్వారా తీసుకొచ్చారు. ఈ స్టేడియం మధ్యలో నాలుగు పిచ్‌లు ఉండేలా చూస్తు న్నారు. ఈ పిచ్‌ల పైనే భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరగనుంది. మిగిలిన 6 పిచ్‌లను స్టేడియంలోనే ప్రాక్టీస్ కోసం ఉపయో గించుకునేలా అక్కడక్కడా ఉంచనున్నారు. హాగ్, పిచ్‌లన్నీ మంచి కండి షన్‌లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

స్టేడియం నిర్మాణంలో ఈ కీలక ఘట్టం పనులన్నీ ఆడిలైడ్ ఓవర్ పిచ్ క్యురేటర్ డామైన్ హాగ్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. 34 వేల సీటింగ్ కెపాసిటీతో, అంతర్జాతీయ మ్యాచ్‌లకు అనుగుణంగా ఈ స్టేడియం నిర్మాణం జరుగుతోంది. ఈ లెక్కన చూస్తే భారత్‌లోని బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం కంటే ఇది మరింత తక్కువ దూరం. దీంతో ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌లో భారీ స్కోర్లు ఖాయమనే ప్రచారం క్రికెట్ వర్గాల్లో వ్యక్త మవుతోంది.




## అక్టోబరు 6న భారత్-పాక్
## మహిళా క్రికెట్ మ్యాచ్

### మహిళల టీ 20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల చేసిన బంగ్లా ప్రధాని హాసీనా

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక మహిళల టీ 20 వరల్డ్ కప్-2024 షెడ్యూల్ విడుదలైంది. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హాసీనా చీఫ్ గెస్ట్‌గా హాజరై ఈ టీ 20 మహిళా టోర్నీ లాంఛ్ ఈవెంట్ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ఆదివారం విడుదల చేశారు. అక్టోబరు 3 నుండి 20వ తేదీ వరకూ మహిళల టీ 20 ప్రంచ కప్  టోర్నీ జరగనుంది. 17, 18 తేదీల్లో సెమీస్, 20న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇక సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉన్నట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. ఈ టోర్నీలో 10 జట్లు పాల్గొనున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్లు నేరుగా టోర్నీకి అర్హత సాధించగా, మరో రెండు స్థానాల కోసం క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా ఈ 10 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కోజట్టు తమ గ్రూపులోని మిగిలిన నాలుగు టీమ్స్‌తో ఒక్కో మ్యాచ్‌ను ఆడతాయి. అక్టోబరు 3న ఇంగ్లాండ్-దక్షిణాఫ్రికా మధ్య మ్యాచ్‌తో ఈ టోర్నీ ప్రారంభమవుతుంది. అక్టోబరు 6న భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు సిల్‌హెట్ వేదిక కానుంది.. ఇక 19 రోజుల పాటు సాగే ఈ టోర్నీలో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. లీగ్ స్టేజ్ మ్యాచ్‌ల అనంతరం రెండు గ్రూపుల్లో టాప్-2లో ఉన్న జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. ఈ ఈవెంట్‌లో ప్రధానితో పాటు, బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ టీమ్ కెప్టెన్ నిగర్ సుల్తానా, టీమిండియా మహిళా క్రికెట్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఢాకా, సిల్‌హెట్ స్టేడియంలలో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి.

## టి- 20 వరల్డ్ కప్ టోర్నీకి 26 మంది అఫీషియల్స్



**న్యూఢిల్లీ:** ఐసిసి టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీ కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ 26 మంది మ్యాచ్ అఫీషియల్స్‌ను ప్రకటించింది. అమెరికా, వెస్టిండీస్‌లో కలిపి 9 వేదికల్లో జరిగే 55 మ్యాచ్ లకు 20 మంది అంపైర్లను ఎంపిక చేసింది. ఇందులో నలుగురు భారత్‌కు చెందిన వారు ఉన్నారు. ఇండియా నుండి రిఫరీ జవగళ్ శ్రీనాథ్‌తో పాటు, అంపైర్లు నితిన్ మేనన్, జయ రామన్ మదన్‌గోపాల్ ఈ 26 మంది అఫీషియల్స్‌లో ఉన్నారు. అలాగే ఇందులో ధర్మసేన, ఇల్లింగ్‌వర్త్, కెటిల్ బరో, మదన్ గోపాల్, నితిన్ తదితరులు అంపైర్లుగా పని చేయనున్నారు. ఇక శ్రీనాథ్, డేవిడ్ బూన్, మధుగలే తదితరులు రిఫరీలుగా వ్యవహరించనున్నారు. జూన్ 1 నుండి ప్రారంభమయ్యే ఈ వరల్డ్‌కప్ మెగాటోర్నీలో వీళ్లు ఫస్ట్‌రౌండ్స్ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేయనున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.